

14లో

క్రమశిక్షణ ఉన్న పార్టీ టీడీపీ

శిక్షణ శిబిరంలో మంత్రి అయ్యన్న పాత్రుడు

www.andhrajyothy.com vizianagaram

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

విజయనగరం

మంగళవారం 22 ఆగస్టు 2017

దోమలకు తెర





- మరో వారం రోజుల్లో 3.80 లక్షలు జిల్లాకు రాక
- గిరిజన ప్రాంతాల్లో పంపిణీకి రంగం సిద్ధం
- అందరికీ అందేలా ప్రణాళిక

దోమతెరలు వచ్చేస్తున్నాయ్. గిరిజనులను తరచూ జ్వరం భారిన పడేస్తూ..నిద్ర లేని రాత్రులు గడిపేలా చేస్తున్న దోమల నుంచి త్వరలో రక్షణ లభించనుంది. తెరలను త్వరగా రప్పించేందుకు ఐటీడీఏ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. 3.80 లక్షల దోమ తెరలు మరో వారం రోజుల్లో చేరనున్నాయి. వీటిని ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన కుటుంబాలకు, మైదాన ప్రాంతాల్లో మలేరియా ప్రభావం ఉన్న గిరిజన గ్రామాల్లో పంపిణీ చేసేందుకు అధికారులు నిర్ణయించారు.

(పార్వతీపురం)

ఏజెన్సీలో మలేరియా నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఇంకా కేసులు నమోదవుతూనే ఉన్నాయి. వ్యాధుల సీజన్‌లో ఏటా మృత్యు ఘోష వినిపిస్తూనే ఉంది. ఈ వ్యాధి విద్యార్థులను కూడా బలి తీసుకుంటోంది. మలేరియా నివారణకు అధికారులు ఓ వైపు గిరిజనుల్లో చైతన్యం తీసుకొస్తూ.. మరోవైపు ఫాగింగ్ తదితర చర్యలు చేపడుతున్నారు. ఐటీడీఏ పరిధిలోని సబ్‌ప్లాన్ మండలాలతో పాటు జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో గత ఏడాది దోమ తెరల పంపిణీ కార్యక్రమాన్ని - మిగతా 14లో



పర్వతారోహకులకు ఘన స్వాగతం

విజయనగరం రైల్వేస్టేషన్‌లో స్వాగతం పలికిన నేతలు, క్రీడాభిమానులు

(మెంటాడ)

ఆఫ్రికా ఖండం టాంజానియా దేశంలో ఉన్న కిలిమంజారో పర్వత శిఖరాన్ని అధిరోహించిన జిల్లాకు చెందిన ఇద్దనవలస గ్రామస్థుడు జి.రమణ, శ్రీకాకుళం జిల్లాకు చెందిన జి.చిన్నమ్మలకు జిల్లా వాసులు సోమవారం సాధరంగా ఆహ్వానించారు. కిలిమంజారో పర్వతాన్ని ఈనెల 15న వారు అధిరోహించిన విషయం తెలిసిందే. 19,341 కిలోమీటర్లు ప్రయాణించాక 600 చదరపు అడుగుల జాతీయ పతాకాన్ని వారు ఎగురవేశారు. యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని జిల్లాకు సోమవారం - మిగతా 14లో



16లో

పైడితల్లి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- సెప్టెంబరు 19న ఉత్సవాలు ప్రారంభం
- అక్టోబరు 3న సిరిమానోత్సవం
- కలెక్టర్ వివేక్ యాదవ్

చేనేతను ఆదరిద్దాం





- ప్రతి సోమవారం ప్రభుత్వ ఉద్యోగి చేనేత దుస్తులు ధరించాలి
- ఆదేశాలు జారీ చేసిన కలెక్టరు వివేక్ యాదవ్

14లో

రైతు నుంచి పత్తిని సేకరించి.. వడికి.. సహజ రంగులు అద్ది.. స్వయంకృషితో నేతన్న తయారుచేసే వస్త్రాలకు దేశంలోనే కాదు విదేశాల్లోనూ ఎంతో పేరుప్రఖ్యాతలు ఉన్నాయి. అటువంటి చేనేత వస్త్రాలకు జిల్లాలో విశేష ఆదరణ తీసుకురావాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ కంకణం కట్టుకున్నారు. భారతీయ సంప్రదాయాల్లో అంతర్లీనంగా ఉన్న చేనేత వస్త్రాన్ని ఉద్యోగులంతా ప్రతి సోమవారం ధరించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. - కలెక్టరేట్



మండపం భళా.. షరతులు ఇలా..

● విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి ● బలవంతపు చందాల వసూళ్లు వద్దు
● పండగ రోజున శబ్ధం పెరిగినా చర్యలు ● అశ్లీల ప్రదర్శనలు నిషేధం

(విజయనగరం)

వినాయక చవితి పండగ సమీపిస్తోంది. వాడ వాడలా ఏకదంతుడి విగ్రహాల ఏర్పాటుకు చిన్నల నుంచి పెద్దల వరకు పోటీపడుతున్నారు. ఖర్చులకు వెనుకాడక విగ్రహాలు ప్రతిష్ఠించాలని ఎవరికి వారు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. సొంత ఖర్చులతో కొందరు ముందుకు వస్తే.. అందరి భాగస్వామ్యంతో మరికొందరు ఉత్సవాల నిర్వహణకు పోటీపడుతున్నారు. ఇక వీధుల్లో పండగ వాతావరణం తెచ్చేందుకు యువకులు ఉర్రూత లూగుతున్నారు. అయితే ఈ హడావుడిలో కొంతమేర ఇతరులకు ఇబ్బంది తెచ్చిపెట్టే పరిస్థితి ఉండడంతో ఒకింత ఆటంకం ఎదురవనుంది. విగ్రహం ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరు కనీస నియమ నిబంధనలు పాటించాలని పోలీసు శాఖ హెచ్చరిస్తోంది. ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు జరగడమే కాకుండా ఎవరూ ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు చేపడుతోంది. విగ్రహాన్ని ప్రతిష్ఠించే మండపం వద్ద భక్తిభావం, కనీస జాగ్రత్తలు, పోలీసుల నియమ నిబంధనలు విధిగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది.

● భక్తి భావం ప్రధానం ..

ఉత్సవాల పేరుతో చాలా మండపాల వద్ద అభ్యంతరకరమైన కార్యక్రమాలు, అసభ్యకరమైన నృత్యాలు చేయిస్తుంటారు. చాలా మంది దీనిని వ్యతిరేకిస్తుండడంతో ఉత్సవాలు జరిగినన్ని రోజులు అధ్యాత్మికత ఉట్టిపడేలా మండపాల్లో కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.

● మండపాల ఏర్పాటు..

మండపాలను ఎక్కువ శాతం వీధుల్లో ఏర్పాటు చేస్తుంటారు. దేవుడికి సంబంధించిన విషయం కావటంతో వాహనదారులు, పోలీసులు, కాలనీ వాసులు మండపాలను దారి మధ్యలో ఏర్పాటు చేసినా అభ్యంతరం చెప్పరు. పెద్ద వాహనాలకు కాకపోయినా, ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకైనా తగిన స్థలం విడిచిపెట్టి మండపం ఏర్పాట్లు చేయాలి. ట్రాఫిక్ సమస్యలు లేకుండా నిర్వాహకులు వాహనదారులకు సహకరించాలి. మండపాల వద్ద అవసరమైన వెలుతురు ఉండేలా చూడాలి. దర్శనానికి వచ్చే భక్తుల కోసం క్యూ పద్ధతి ఏర్పాటు చేయాలి.

ఉత్సవాలకు సిద్ధమవుతున్న మండపం



అగ్ని ప్రమాదాల నివారణకు..

వినాయక ప్రతిమల ముందు ఉంచే దీపా లపై నిరంతరం నిఘా ఉంచాలి. మండ పాల సమీపంలో బాణసంచా కాల్చకూడదు. పెట్రోలు, కిరోసిన్, డీజిల్, గ్యాస్ సిలిండర్లులాంటి పేలుడు పదార్థాలను ఉంచకూడదు. వేదికల వద్ద 24 గంటలు ఒక వలంటీరు ఉండేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా రాత్రి వేళ ఎవరో ఒకర మేల్కొని ఉండాలి. చిన్న పిల్లలను మండపాల వద్ద ఉంచకూడదు. సరిపడా ఇసుక, నీరు, అగ్ని నిరోధక పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలి. అగ్నిమాపక, విద్యుత్, పోలీసు, వైద్య అధికారుల ఫోన్ నెంబర్లు ప్రదర్శించాలి.

● అప్రమత్తతే శ్రీరామరక్ష..

చిన్నపాటి మాటలకే ఉత్సవాల వద్ద అలజడులు జరుగుతుంటాయి. సాయంత్రం స్వామివారిని దర్శిం చుకునేందుకు భక్తులు వందల సంఖ్యలో బారులు తీరుతుంటారు. ఎంతో ఆనందంగా.. ఆధ్యాత్మికంగా జరిగే చోట కొందరు అవకాశం కోసం చూస్తూ అనవసరపు అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తుం టారు. ఇలాంటి వారిపై నిర్వాహకులు ఓ కన్నేసి ఉంచాలి. ఎవరిపైనన్నా అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలి. ఉత్సవాలు ముగిసే వరకు నిఘా ఉంచాలి.

● విద్యుత్‌తో జాగ్రత్త

మండపాల ఏర్పాటు వద్ద చాలా వరకు అనుమతులు లేకుండానే విద్యుత్ కనెక్షన్లు తీస్తూ ఉంటారు. ప్రైవేటు లైన్‌మెన్లు ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా విద్యుత్ స్తంభాలు ఎక్కి ప్రమాదాల బారిన పడుతుంటారు. ఇలాంటివి జరగకుండా చూడాలి. విద్యుత్ తీగల కింద మండపాలను ఏర్పాటు చేయకూడదు. అలాగే విద్యుత్ దీపాల అంకరణ వద్దకు పిల్లలు వెళ్లకుండా చూడాలి.

● బలవంతం వద్దు..

వినాయక విగ్రహాల ఏర్పాటుకు బలవంతపు వసూళ్లకు పాల్పడకూడదు. భక్తిభావంతో స్వయంగా చందా చెల్లిస్తే తీసుకోవటం మంచిది. డబ్బులు ఇవ్వని వారిని చులకనగా మాట్లాడటం, భయపెట్టడం, వేధించడం చేయరాదు. నిర్వాహకులు మండ పాల వద్ద ఏర్పాట్లకు వృథా వ్యయాన్ని నియం త్రించి ఉత్సవాలను చక్కగా నిర్వహించుకోవాలి.

● అధిక ధ్వనులు మంచిది కాదు

వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే మండ పాల వద్ద అధ్యాత్మిక భావం కలిగించేలా ఉండాలి. భక్తిగీతాలు వినిపించాలి. చాలా మండపాల వద్ద సినీ గీతాలతో అభ్యంతరకరంగా ఉండకుండా నిర్వాహకులు కనీస జాగ్రత్తలు తీసుకోవాలి. పోలీసులు డిజేలకు అనుమతి ఇవ్వ లేదు. నిర్వాహకులు ఇతర మండపాలతో పోటీ పడే దృష్టితో డిజేలతో హంగామా చేస్తుంటారు. హోరెత్తించే శబ్దాలతో చుట్టుపక్కల వారిని ఇబ్బందికి గురిచేస్తుంటారు. దీన్ని నియంత్రించేందుకు రాత్రి 10 గంటల వరకే స్పీకర్లకు అనుమతిచ్చింది. కచ్చితంగా పాటిస్తే చిన్నారులకు, వృద్ధులకు నిద్రకు భంగం కలగదు.

ఉత్సవ సమితులకు సూచనలు

ఉత్సవ సమితులకు సూచనలు గణేష్ ఉత్సవ కేంద్ర సమితి సూచ నలు ప్రతి స్థానిక సమితి కచ్చితంగా పాటిం చాలి. గణనాథుడుని భగవంతుని ప్రతి రూపంగా నే భావించి ఆ రూపం చెడకుండా విగ్రహాలు ఏర్పాటు చేయాలి. సినిమాల్లోని పాత్రలు, రూపాలు వచ్చేలా విభిన్న రకాల ప్రతిమలు ఏర్పాటు చేయకూడదు. పోటీపడి భారీ విగ్రహాలు కాకుండా పదడుగుల లోపు ఏర్పాటు చేయడం శ్రేయస్కరం. రోజు ఉదయం 8 గంటలకు రాత్రి 8 గంట లకు మహా మంగళ హారతి ఇవ్వాలి. రోజూ రాత్రి సామూ హిక పూజలు, అధ్యాత్మిక ప్రసంగాలు ఏర్పాటు చేయాలి. పిల్లలకు, మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలి. అన్ని శాఖల అధికారు లతో సమన్వయం చేసుకోవాలి. ముఖ్యం గా పోలీసులతో కలసి మెలసి ఉండాలి.



సర్కారు కారుణ్యం

● కారుణ్య నియామకాలపై నిబంధనలు సడలిస్తూ జీవో నెం.112 విడుదల
● ఐదేళ్లలో కనీస విద్యార్హత డిగ్రీని పూర్తి చేసే వెసులుబాటు ● ఉద్యోగ సంఘాల హర్షం

(కొత్తవలస)

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో కారుణ్య నియా మకాలపై ప్రభుత్వం కరుణ చూపింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబరు 112ను విడుదల చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో పని చేస్తున్న పది లక్షల ఉద్యోగ, ఉపా ధ్యాయ, పోలీసుశాఖలో పని చేస్తున్న ఒక లక్షా పది వేల మందికి ప్రయోజనం చేకూరే అవకాశాలున్నాయి. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా చనిపోతే కారుణ్య నియామకం కింద కుటుంబ సభ్యుడుకు కార్యాలయ సబార్డినేట్‌గా గాని, జూనియర్ అసిస్టెంట్ కం టైపిస్టు, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ స్టెనోగ్రాఫర్, జూనియర్ స్టెనోగ్రాఫర్, ఎల్‌డీ టైపిస్టు, యూడీ టైపిస్టు పోస్టులకు కనీస విద్యార్హతను డిగ్రీగా ప్రభుత్వం నిర్ణయిం చింది. గతంలో ఈ కనీస విద్యార్హత ఇంట ర్మీడియట్ ఉండగా 2014లో దీన్ని డిగ్రీకి పెంచింది. 2014కు ముందు జూనియర్ సహాయకుడు నియామకం జరగాలంటే కనీసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత చెంది ఉండాలి. ఒక వేళ ఈ విద్యార్హత లేకపోతే మూడే ళ్లలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి అర్హత సంపాదించాలి. ప్రస్తుతం విద్యార్హత డిగ్రీగా నిర్ణయిం చడం వల్ల కుటుంబ సభ్యుల్లో డిగ్రీ వరకు చదువుకునే వారు లేకపోతే ఆ ఇంటిలో ఎవరికి ఉద్యోగం లేనట్టే! దీని వల్ల వేలాది కుటుంబాలు వీధినపడే ప్రమాదం ఉందని ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఆందోళన చేశాయి. అందు కు సంబంధించి రెవెన్యూ సర్వీసు అసోసియేషన్‌తో పాటు పలు సంఘా లు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తమ గోడు వినిపించుకున్నా యి. దీనిపై స్పందించిన ప్రభుత్వం కారుణ్య నియామకా లకు సంబంధించి ఉన్న నిబంధనలను కొన్ని షరతులు పెట్టి కాస్త సడలించింది. కారుణ్య నియామకం కింద ఉద్యోగంలోకి తీసుకున్న అభ్యరి కనీస అర్హత లేకుంటే ఐదేళ్లలో ఆ ఉద్యోగి డిగ్రీ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. అలా హామీ ఇచ్చిన వారికి మాత్రమే నియామకం చేసు కునే వీలు కల్పించింది. అలాగే రెండేళ్లలో నియామకం చేసిన వ్యక్తి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకో వాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో చేరే ప్రతి ఒక్కరికి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలనే నిబంధనను విధించింది. ప్రభుత్వం ఈ జీవోను ఈ నెల 18న విడుదల చేయగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు వాటి కాపీలను పంపించింది.

కారుణ్య నియామకం కుటుంబానికి భరోసా

కారుణ్య నియామకం అనేది కుటుం బానికి భరోసా. ప్రభుత్వ ఉద్యోగం చేసే ఇంటి పెద్ద దిక్కు కోల్పోతే ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోయే అవకాశం ఉంది. ప్రభుత్వం కరుణ చూపి నిబంధనలు సడలించడం అభినందనీయం. కారుణ్య నియామ కాల కింద నియా మకం చేసిన వారిని ఐదేళ్లలో డిగ్రీ పూర్తి చేయాలని సడలించడాన్ని స్వాగతిస్తున్నాం.

కె. ఆనందరావు , రెవెన్యూ సర్వీసు అసోసియేషన్ సభ్యుడు

శివారు భూములకు నీరందించండి

● వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

బొబ్బిలి: జిల్లాలోని ప్రాజెక్టుల కింద ఉన్న శివారు భూములకు కూడా సాగునీరు అందేలా చర్యలు తీసుకుని, రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఉన్నందున ప్రతి నీటి బొట్టును సక్రమంగా వినియోగించాలని, ప్రాజెక్టులు నిండితే క్రమపద్ధతిలో నీరు వృథా కాకుండా సాగు నీరు అందించాలని సూచించారు. పిల్ల కాలువల్లో పూడికలు తీయడమే కాకుండా మరమ్మతు పనులు ఉంటే, వెంటనే చేపట్టాలని కోరారు. వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు ఆధునికీకరణకు అవసరమైన ప్రతిపాదనలపై ఆరా తీశారు. అనంతరం ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ, వీఆర్ఎస్ ఆధునికీకరణ పనులకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపామని, జపాన్ నిధుల కోసం ఎదురు చూస్తున్నామని బదులిచ్చారు.

ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు ఉన్న నీటి నిల్వలు, సామర్థ్యం, ఆయకట్టు వివరాలు, పెండింగ్ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన అధికారులు

ఇదిలా ఉండగా, వీడియో కాన్ఫరెన్స్‌కు ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ పాల్గొనకపోవడం గమనార్హం.

లబ్ధిదారుల పేదరికాన్ని అర్థం చేసుకోండి

పార్వతీపురం: ట్రైకార్ లబ్ధిదారుల పేదరికాన్ని అధికారులు అర్థం చేసుకోవాలని ఐటీడీఏ పీవో డాక్టర్ జి.లక్ష్మీశ కోరారు. సోమవారం గిరిమిత్ర సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఉపాధి హామీ, వైద్య ఆరోగ్యశాఖ, వెలుగు, ఉద్యానవనశాఖ క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైకార్ లబ్ధిదారుల ఎంపిక వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక లక్ష్యాలను సాధించకుండా ఎంపీడీవోలు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ఎంపిక కమిటీకి సమయాం నిర్దేశించాలని, కమిటీలు ముందుకు రాకపోతే ఎంపీడీవోలే ఎంపిక చేయాలని ఆదేశించారు. 2017-18 లబ్ధిదారుల ఎంపిక వేగవంతంగా పూర్తి చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అలాగే 2016-17 యూనిట్లు గ్రౌండింగ్ ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున వ్యా. దులు వ్యాప్తి చెందకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. దోమల నివారణ కోసం మందు పిచికారీ పనులపై వైద్య సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకున్నారు. పీహెచ్‌సీల్లో మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో రోగాల పరిస్థితులకు సంబంధించి ఏఎన్ఎంలు పూర్తి సర్వేనిర్వహించాలన్నారు. ఉపాధి వేతనదారులకు వేతనాలు పెరిగే క్షేత్రస్థాయి సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వెలుగు ఏపీడీ సావిత్రి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ కిరణ్‌కుమార్, డీడీ నారాయణుడు, పార్వతీపురం ఎంపీడీవో కె.కృష్ణారావు, ఏటీడబ్ల్యూవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న పీవో లక్ష్మీశ

పార్వతీపురం ఏఎస్పీగా అమిత్ భర్గర్

(విజయనగరం - ఆంధ్రజ్యోతి)

జిల్లాలోని పార్వతీపురం డివిజన్ ఏఎస్పీగా అమిత్ బర్గర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇక్కడ పనిచేసిన సిద్దార్థ కౌశిల్‌ను నర్సీపట్నం ఓఎస్‌డీగా బదిలీపై పంపింది. ఈ పోస్టు ప్రస్తుతం ఖాళీగా ఉంది. ప్రస్తుతం ఇన్‌ఛార్జిగా ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ త్రినాథ్ ఈ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పూర్తిస్థాయి ఏఎస్పీగా అమిత్ బర్గర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 1839ని ప్రభుత్వం సోమవారం విడుదచేసింది. ఈయన త్వరలో బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. బర్గర్ గ్రేహౌండ్స్ అసిసెంట్ కమెండెంట్‌గా పనిచేస్తూ బదిలీపై వస్తున్నారు.

ఆర్డీవో సంతకాలు పోర్జరీ చేసిన

ఉద్యోగిపై చర్యలు

కలెక్టరేట్: గతంలో పార్వతీపురం ఆర్డీవో సంతకాలను పోర్జరీ చేసిన కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఎస్.కోటేశ్వరరావుపై చర్యలు చేపడుతూ కలెక్టరు వివేక్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది పార్వతీపురం ఆర్డీవో సంతకాలు పోర్జరీ చేసి 8 పట్టాదారును పాస్‌పుస్తకాలు, టైటిల్‌డీడ్ ఇచ్చారు. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేసి గత ఏడాది మే 27న ఆయనను సస్పెండ్ చేశారు. విచారణ అధికారిణిగా కెఆర్ఆర్‌సీ సబ్ కలెక్టరు శ్రీలతను నియమించారు. విచారణ అనంతరం నివేదికలను కలెక్టరుకు సమర్పించారు. చేసిన తప్పు నిర్ధారణ కావడంతో కోటేశ్వరరావును సీనియర్ అసిస్టెంట్ నుంచి జూనియర్ ఆసిస్టెంట్‌గారివర్షన్ ఇస్తూ కలెక్టరు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

18 మంది కోడి పందెం రాయుళ్ల అరెస్టు

వేపాడ: కోడి పందాలు ఆడుతున్న 18 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. దొగ్గపేట సమీప జీడితోటలో కోడి పందాలు నిర్వహిస్తున్నట్టు సమాచారం అందడంతో వల్లంపూడి ఎస్ఐ కృష్ణమూర్తి ఆదివారం సాయింత్రం సిబ్బందితో దాడిచేశారు. దాడిలో 18 మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకోగా, 4 పందెం కోళ్లు, రూ..10,133 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసినట్టు తెలిపారు. దాడికి ఎల్.కోట ఎస్ఐ శ్రీనివాసరావు,సిబ్బంది సహకరించారన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో 8 మందికి జరిమానా

పార్వతీపురం: మద్యం సేవించి వాహనాలను నడుపతున్న వారికి పార్వతీపురం కోర్టు జరిమానా విధించింది. సోమవారం విడుదలైన ఈ తీర్పుల్లో 8 మంది నిందితులకు రూ.3వేలు చొప్పున రూ.24వేలు చెల్లించాలని ఆదేశించిందని రూరల్ ఎస్సై ఫ్రకృద్దీన్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడపటం వల్ల ప్రమాదాలు జరగుతాయని ఎస్ఐ హెచ్చరించారు. అంతే కాకుండా కేసులు నమోదు కావటంతో ద్వారా సమాజంలో చెడ్డపేరు, కోర్టులో జరిమానా విధింపు వంటి పరిస్థితులను గుర్తించి మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు.

గుట్కాతో దొరికితే ఇరవై రోజుల జైలు

గుర్ల: గుట్కా అమ్మిన వారిని ఇరవై రోజులు పాటు రిమాండ్‌లో ఉంచుతామని ఏఎస్ఐ నగేష్ తెలిపారు. పెనుబర్తిలో గుట్కా అమ్ముతున్న పాండు రంగకు పదహారు రోజులు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. బెల్టుషాపులు, దొంగతనాలు, అల్లర్లు సృష్టించే వ్యక్తులపై రాత్రిపూట గ్రామాల్లో పహారా ఉంటుందన్నారు. గుర్ల పీహెచ్‌సీలో సతీష్, కృష్ణమూర్తి, బ్రహ్మాస్, తదితరులు గస్తీ తిరుగుతున్నారన్నారు. మద్యం తాగి డ్రైవింగ్ చేసిన , లైసెన్సులు లేకుండా వాహనం నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో బెల్టుషాపులు, గుట్కా అమ్మితే సమాచారం ఇవ్వాలన్నారు.

ఖైనీ, గుట్కాలు స్వాధీనం

పార్వతీపురం/టౌన్: అక్రమంగా రవాణా చేస్తున్న ఖైనీ, గుట్కాలను రూరల్ పోలీసులు పట్టుకున్నారు. సోమవారం రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద నిందితులను విలేఖరుల ముందు ఇన్‌చార్జి డీఎస్పీ ఎ.త్రినాథ్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒడిశాలోని అలమండ నుంచి సాలూరుకు వ్యాపారి కొయ్యాన సుమన్, కాగితాల శ్రీనివాసరావు, మానాపురం ఈశ్వరరావు ఆటోలో తరలిస్తుండగా వెంకంపేట గోళీల వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఖైనీ, గుట్కాల విలువ సుమారు రూ. 50 వేలు నుంచి రూ. 60 వేలు ఉంటుందన్నారు. పార్వతీపురంలో మూడు షాపుల్లో దాడులు నిర్వహించి రూ. 3,700 విలువ గల ఖైనీ, గుట్కాలను పట్టణ ఎస్ఐ ఎం. రాజేష్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్పీ పాలరాజు ఆదేశాల ప్రకారం ఇక నుంచి విస్తృతంగా దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు. సీఐ రాంబాబు, ఎస్ఐలు ఫకృద్ధీన్, వెంకటరమణ పాల్గొన్నారు.



నిందితులను ప్రవేశపెట్టిన పోలీసులు

120 లీటర్ల నాటుసారా స్వాధీనం

పార్వతీపురం/టౌన్: అక్రమంగా తరలిస్తున్న 120 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ ఏఎస్ దొర తెలిపారు. సోమవారం పార్వతీపురం మండలం ఆర్‌కే బట్టివలస వద్ద చినబొండపల్లి గ్రామానికి చెందిన బెవర శ్రీను టీవీఎస్ మోపెడ్‌పై 120 లీటర్ల నాటుసారా కలిగిన ఆరు క్యాన్లతో పాటు 190 సారా ప్యాకెట్లను తీసుకువెళుతుండగా పట్టుకున్నట్లు చెప్పారు. పట్టణంలోని పాలకొండ కార్తీక్‌కు అందజేయడానికి తీసుకువెళుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్.ప్రసాద్ ఆదేశాల ప్రకారం దాడులు నిర్వహించినట్లు చెప్పారు. ఎం.రమేష్, జి.రమేష్, జి.భూషణరావు, అప్పారావు, చైతన్య పాల్గొన్నట్లు తెలిపారు.



నిందితుడు శ్రీనుతో ఎక్సైజ్ సిబ్బంది

నూతన ఆలోచనలకు ఆహ్వానం

'స్వచ్ఛతాన్'పై ప్రత్యేక పోటీలు

పాల్గొనేందుకు 31 వరకు గడువు : కలెక్టర్



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టరేట్: కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛతాన్ 1.0 కార్యక్రమా న్ని ఏర్పాటు చేసిందని కలెక్టర్ వివేక్‌యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా స్వచ్ఛ భారత్ మిషన్ అమల్లో గల ఇబ్బందుల పరిష్కారం, అమలు విషయంలో నూతన పద్ధతులు, ఆ లోచనలు అందించేందుకు పోటీలు నిర్వహించనున్నటు తె లిపారు. పాఠశాల, కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, నిపుణులు, నూతనంగా ఏర్పడుతున్న సంస్థలను గ్రూపులుగా ఏర్పాటుచేసి పోటీలు నిర్వహిస్తామన్నారు. నూ తన ఆలోచనలు అందించే వారికి బహుమతులు ఉంటాయ ని, ఈ పోటీల్లో అన్ని వయస్సుల వారు పాల్గొనవచ్చన్నారు. మూడు రౌండ్లు నిర్వహిస్తామని, పూర్తి వివరాలకు హెచ్‌టిటిపిఎ్ ఃస/ఐఎన్ఎన్ఓబిఎటిఈ.మైజివోవి. ఇన్ వెబ్‌సైట్‌చూడాలని, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ పర్యవేక్షక ఇంజినీ ర్లు , జడ్పీ సీఈవో, విజయనగరం నుంచి వివరాలు పొందవచ్చన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు ఈ నెల 31 చివరి తేదీ అని, ఆసక్తిగల వారు 91001 20701, 91001 20704 సెల్‌నెంబర్లుకు సంప్రదించవచ్చన్నారు.

అభ్యంతరాలుంటే తెలియజేయండి

పార్వతీపురం: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గిరిజన సంక్షేమ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల్లో 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒప్పంద పద్ధతిపై ఉపాధ్యాయుల నియామకాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల తాత్కాలిక మెరిట్ జాబితాను ఐటీడీఏ కార్యాలయ నోటీసు బోర్డులో ఉంచినట్టు గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ వి.నారాయణుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ జాబితాలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా 24వ తేదీ సాయంత్రంలోగా లిఖిత పూర్వకంగా ఆధారాలతో తెలియజేయాలని కోరారు.

కుక్కల నియంత్రణ ఏదీ?

(పార్వతీపురం టౌన్)

పట్టణంలో కుక్కల నివారణకు మున్సిపల్ ప్రజారోగ్యశాఖ తీసుకున్న చర్యలేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కుక్కలకు కు.ని. శస్త్రచికిత్సలు చేసినంత మాత్రన వాటిని నివారించామనే అని అధికారులు అనుకోవడం హాస్యాస్పదని ప్రజాసంఘాల నాయకులు విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. కుక్కల నివారణకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తే కాని ప్రజలు భయభ్రాంతుల నుంచి బయటపడరని ఆయా వార్డుల జన్మభూమి కమిటీ సభ్యులు వ్యాఖ్యానిస్తున్నారు.

గుంపులుగా సంచారం

పట్టణంలోని 1, 30వ వార్డుల్లోని జగన్నాథపురం, రామాపురం కాలనీలో, 3వ వార్డు వివేకానందకాలనీ, 5,6,7వ వార్డుల్లోని కొత్తవలస, విజయరామరాజు, నందమూరి కాలనీ, నవిరికాలనీలో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరించడంతో నివాసితులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మూడు రోజుల క్రితం పట్టణంలోని బెలగాం రైతు బజార్ సమీపంలోని నెల్లి చెరువుగట్టు మీద నివాసముంటున్న సుమన్, రాజులపై కుక్కలు దాడులకు దిగి తీవ్రంగా గాయపరిచాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు పట్టణంలో ఏదో ఒక చోట కుక్క దాడిలో గాయాలపాలైన

చర్యలు అంతంత మాత్రమేనా..?

మున్సిపల్ ప్రజారో గ్యశాఖాధికారులు కుక్కల నివార ణను యుద్ధప్రాతిపదికన చేపట్టి అంతే త్వరగా నివారణ లక్ష్యాన్ని గాలికి వదిలేశారు. పట్టణంలో సుమారు 500 కుక్కల వరకు కు.ని. శస్త్రచికిత్సలు చేసి వదిలేశారు. కుక్కలకు కు.ని. శస్త్రచికిత్సలు చేసే కంటే సుదూర ప్రాంతాలకు తీసుకువెళ్లి వదిలేయడం ఉత్తమని ప్రజాసం ఘాల నాయకులు అంటున్నారు. నివారణ చర్యలను అంతంత మాత్రంగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన చేపట్టకపోతే ప్ర యో జనం లేదని ప్రజలు అంటున్నారు.


వీధుల్లో సంచరిస్తున్న కుక్కలు

వారు ఒక్కరైనా స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గత మూడు నెలల కాలంలో కుక్కల దాడిలో సుమారు 20 నుంచి 30 మందికి పైగా క్షతగాత్రులు ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్సను పొందినట్టు రికార్డులు చెబుతున్నాయి. రోజు రోజుకు వీధుల్లో కుక్కల స్వైరవిహారంతరో నివాసితులతో పాటు చిన్నపిల్లలు బీతిల్లుతున్నారు. నిత్యం సందడిగా ఉండే బంగారమ్మ, వైకేఎం కాలనీల్లో సాయంత్రం నుంచే నివాసితులు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారంటే కుక్కల దాడులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థమవుతుంది.

కులం పేరుతో దూషిస్తున్నారని ఫిర్యాదు

పార్వతీపురం: కులం పేరుతో దూషిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన దళితులు ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ, ఆర్డీవో బి.సుదర్శనదొరను కోరారు. సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా కొంతమంది దళితులు ఈ మేరకు వినతపత్రాలు అందజేశారు. దళిత కాలనీ సమీపంలో కోళ్ల ఫారాలు పెట్టుకొని, మాంసం దుకాణాలు నిర్వహిస్తూ వ్యర్థాలను నివాస ప్రాంతాల సమీపంలో వేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కోళ్ల ఫారాలను జూన్ 23న అధికారులు తొలగించారు. దీనితో కక్షపెట్టుకొని కులం పేరుతో దూషిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల మళ్లీ మాంసం దుకాణాలు, కోళ్ల ఫారాలు యథావిధిగా కాలనీ సమీపంలో నడుపుతున్నారని, వర్షాలు పడ్డంతో దుర్వాసన భరించలేకపోతున్నామని వారు తెలిపారు. వ్యాధులు సోకే అవకాశం ఉందని, వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని పీవో, ఆర్డీవోలను కోరారు.


ఆర్డీవోకు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఎస్సీ కాలనీవాసులు

ఆర్డీవో గ్రీవెన్స్‌కు వినతులు

పార్వతీపురం: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆర్డీవో బి.సుదర్శనదొర నిర్వహించిన గ్రీవెన్స్‌కు వివిధ మండలాల నుంచి వినతులు వచ్చాయి. సాలూరుకు చెందిన జి.రామలక్ష్మి భూ సమస్యను పరిష్కరించాలని విన్నవించుకున్నారు. బలిజిపేట మండలం గలావల్లికి చెందిన బి.సత్తెమ్మ ప్రభుత్వ స్థలానికి పట్టా మంజూరు చేయాలని విన్నవించుకున్నారు. పార్వతీపురం మండలం తేలునాయుడువలస, కొమరాడకు చెందిన నందివాడ జోగిదొర, సవరపు దిలీప్ భూమి ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. పాచిపెంట మండలం కునబందువలసకి చెందిన దండి తవిటినాయుడు భూమి ఇప్పించాలని, జియ్యమ్మవలస మండలం గడబవలసకి చెందిన ఆర్.దాలమ్మ పాస్ పుస్తకాలు ఇప్పించాలని ఆర్డీవోకు విన్నవించుకున్నారు. తెర్లాం మండలం నందబలగకి చెందిన డి.సింహాచలనాయుడు, పార్వతీపురం మండలం మార్కొండపుట్టికి చెందిన జి.సత్యనారాయణలు భూ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. సాలూరు మండలం పుల్లేరుగుడ్డివలసకు చెందిన పి.పరమేష్ భూమిని మంజూరు చేయాలని, పార్వతీపురానికి చెందిన జి.మల్లయ్య ఇంటి పట్టాలు ఇప్పించాలని విన్నవించుకున్నారు.

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో శనివారం వరకు బుక్ చేసుకున్న కొమరాడ మండలం, పార్వతీపురం మండలం, పట్టణ వినియోగదారులకు సోమవారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయదలచిన వారు 9666023456 నెంబ‌ర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాల కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్‌లైన్ 08963- 221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్ -------- ఫిదా
పద్మశ్రీ -------- జయ జానకీ నాయక
సౌందర్య ------ నేనే రాజు నేనే మంత్రి

డాక్ సేవకుల పోరాటం ఆగదు

- డివిజన్ మాజీ కార్యదర్శి దేవదాసు

పార్వతీపురంటౌన్: ప్రభుత్వం కమలేష్‌చంద్ర కమిటీ ప్రతిపాదనలు అమలు చేసే వరకు గ్రామీణ డాక్ సేవకుల పోరాటం ఆగదని పీ3 డివిజన్ మాజీ కార్యదర్శి ఎ.దేవ దాసు అన్నారు. సోమవారం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం నుంచి సూపరింటెండెంట్ కార్యాలయం వరకు ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో పాటు కమలేష్‌చంద్ర కమిటీ ప్రతిపాదనలను అమలు చేయడానికి ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తుందో తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు నిరవధిక సమ్మెను విజయవంతంగా సాగిస్తున్న అందరికీ అభినందనలు అన్నారు. ర్యాలీ అనంతరం తపాలా కార్యాలయ సూపరింటెండెంట్ కార్యాలయ అధికారి జి.ప్రసాద్‌బాబుకు సమస్యలతో కూడిన వినతపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐజీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.పాణిగ్రాహి, కె.అప్పారావు, కోశాధికారి ఎం.అప్పారావు పాల్గొన్నారు.


జీడీఎస్‌లను ఉద్దేశించి మాట్లాడుతున్న దేవదాసు

సహస్ర లింగార్చన

పార్వతీపురం టౌన్: పట్టణంలోని శ్రీసర్వమంగళాదేవి పీఠంలో లోక కల్యాణార్థం చేపడుతున్న హోమ సహస్ర చండీయాగంలో భాగంగా సోమవారం పీఠాధిపతి మురపాక కాళిదాసుశర్మ వేదమంత్రాల మధ్య యజ్ఞకర్త మలిచేటి రాజీవ్‌రెడ్డి, కుటుం బసభ్యులు సహస్ర లింగార్చన నిర్వహించారు. ఉదయం అమ్మవారి యజ్ఞశాలలో విఘ్నేశ్వర పూజ, కుండ మండప విహరణ, అంకురోహన నిర్వహించారు. సుదర్శ పారాయణంతో పాటు శ్రీచక్రనవావరణార్చన, చండీ హోమాలు చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి మన్యు సూక్తం తో పాటు రుద్ర, సుదర్శన హోమాలు, మంత్ర పుష్ప స్వస్తి వాచనాలు కాళిదాసు శర్మ చేయించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ వచ్చే నెల 1వ తేదీన పూర్ణాహుతి కార్యక్రమాన్ని మనం గా నిర్వ హించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.


సహస్ర లింగార్చన కార్యక్రమంలో పాల్గొన్న రుత్వికులు

ఆసుపత్రికి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

పార్వతీపురం టౌన్: ప్రాంతీయ ఆసుపత్రికి పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా కల్పించినట్టు సూపరింటెండెంట్ డాక్టర్ జి.నాగభూషణరావు తెలిపారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన ఆసుపత్రిలో అంధకారం కథనానికి ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణలో కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు జనరేటర్ మరమ్మతులు చేయడం వల్ల విద్యుత్ సరఫరాలో కొంత అంతరాయం ఏర్పడిందన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలతో పాటు సాధారణ వార్డులకు, ప్రత్యేక వార్డులకు విద్యుత్ సరఫరాను అందించినట్టు ఆయన చెప్పారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఎల్‌హెచ్ఎంఎస్‌ను వినియోగించుకోండి

పార్వతీపురం టౌన్: నివాసితులు తీర్థయాత్రలకు, విహార యాత్రలకు వెళ్లే ముందు పోలీస్‌శాఖ అందిస్తున్న లాక్ట్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్ఎంఎస్)ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి డీఎస్పీ ఎ.త్రినాథ సూచించారు. సోమవారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎల్‌హెచ్ఎంఎస్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌హెచ్ఎంఎస్ పద్ధతి ద్వారా ఎవరైనా ఇంటికి తాళం వేసి వెళుతున్నప్పుడు సమాచారం అందిస్తే వారు వచ్చినంతవరకు సీసీ కెమెరా టెక్నాలజీ ద్వారా ఇంటి మీద నిఘా ఉంచుతామన్నారు. పూర్తి వివరాలకు ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌లోకి వెళ్లి తెలుసుకుని దరఖాస్తును భర్తీ చేసి ఆమోదిస్తే రిజిస్ట్రేషన్ యూనిక్ ఐడీ ఇస్తారన్నారు. ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకుని పోలీస్ సేవలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాంబాబు, ఎస్ఐలు ఫక్రుద్దీన్, వెంకటరమణ పాల్గొన్నారు.


ఎల్‌హెచ్ఎంఎస్ గోడ పత్రిక విడుదల చేస్తున్న డీఎస్పీ త్రినాథ

రికార్డులను సక్రమంగా నిర్వహించండి

పార్వతీపురం: సర్వే అండ్ ల్యాండ్ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆర్డీవో బి.సుదర్శనదొర స్పష్టం చేశారు. సోమవారం పార్వతీపురం డివిజన్ పరిధిలో తహసీల్దార్లు, సర్వేయర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండ లాల వారీగా ప్రజలు అందించిన విన తప త్రాల పెండింగ్‌లపై సమీక్షించారు. ప్రతి మండలంలో భూసర్వేకు సంబం ధించి వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి క్షేత్ర స్థాయిలో పరిష్కరించాలని సూచిం చారు. ప్రతి మండలంలో తహసీల్దార్ల అనుమతితోనే భూ సర్వేలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం డివిజన్ పరిధిలో తహసీల్దార్లు, డీటీలు, సర్వేయర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో సుదర్శనదొర

జీతాలు లేక ఇబ్బందులు

పార్వతీపురం: అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచే స్తున్న కృషి, లింక్ కార్మికులకు 18 నెలలుగా జీతాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గ్రీవెన్స్‌లో వారు ఐటీడీఏ పీవో లక్ష్మీశకు వినతపత్రం సమర్పించారు. దీనిపై పీవో స్పందించి సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పీవో హామీతో వారు వెనుదిరిగారు. వినతిపత్రంలో సమస్యలు పేర్కొన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

రావాడ (జియ్యమ్మవలస): తాళ్లదుమ్మ పంచాయతీ రావాడలో ఆదివారం రాత్రి చినమేరంగి ఎస్ఐ వి.పాపారావు పేకాట శిబిరంపై దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు జూదరులను అరెస్టు చేసి రూ. 9,569 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో చినమేరంగి పోలీసులు పాల్గొన్నారు.



ఘనంగా రుద్రాభిషేకాలు

పార్వతీపురం టౌన్: పట్టణంలోని ఉమామార్కేండేయ స్వామి ఆలయంలో బ్రహ్మశ్రీ మావుడూరు సూర్యనారాయణశర్మ వేదమంత్రాల మధ్య సోమవారం అమవాస్య, సంపూర్ణ సూర్య గ్రహణం సందర్భంగా రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం నుంచి శివ లింగానికి సహస్ర లింగార్చన, దేవతార్చనలు, సహస్ర నామార్చనలు చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణశర్మ మాట్లాడుతూ అమవాస్య నాడు శివుని పూజిస్తే సర్వదోషాలు తొలగుతాయన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 9 మందిపై కేసు

బలిజిపేట: మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 9 మందిపై కేసు నమోదు చేస్తున్నట్టు ఎస్ఐ వై.సింహాచలం తెలిపారు. మద్యంసేవించి వాహనాలు నడుపుతున్న అరసాడకు చెందిన గుల్ల అప్పలనాయుడు, వానపల్లి హేమసుందరరావు, బర్లికి చెందిన పెదిరెడ్డి సురేష్, మిర్తివలసకు చెందిన పాలూరు జగదీశ్వరరావు, వెంగాపురం బేతపోలినాయుడు, చిలకలపల్లికి చెందిన గంట జగదీష్, రంగుముద్రి కాలేజీ విద్యార్థి దిలీప్, మిర్తివలస గుణుపూరు గణపతి, తుమరాడ శంబంగి సింహాచలంపై కేసు నమోదు చేశామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలుంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.



పట్టుబడిన మోటారు వాహనాలు

బిల్లు కట్టకపోతే కరెంట్ 'కట్'కట

● వైద్యాధికారితో లైన్ ఇన్‌స్పెక్టర్ కృపారావు

చినమేరంగి (జియ్యమ్మవలస): విద్యుత్ చార్జీల బకాయిలు కట్టకపోతే ఒత్తిడి పెరిగిపోతోందని విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని లైన్ ఇన్‌స్పెక్టర్ పెంకి కృపారావు అన్నారు. సోమవారం ఉదయం చినమేరంగి సీహెచ్‌సీలో వైద్యాధికారి టి.శ్రీకాంత్‌కు విషయాన్ని తెలియజేశారు. సీహెచ్‌సీలో ప్రస్తుతం కట్టాల్సిన విద్యుత్ చార్జీలు రూ. 27,643, పాత బకాయిలు రూ. 63,171 ఉందని తెలిపారు. దీనిని వెంటనే చెల్లించాలని కోరారు. మరో రెండు రోజుల్లో బకాయిలు క్లియర్ చేస్తామని డాక్టర్ శ్రీకాంత్ తెలపడంతో వారు వెళ్లిపోయారు. ఇదిలాఉండగా చినమేరంగి ఎస్సీ వసతిగృహం సంక్షేమాధికారి కూడా రూ. 12,709 బిల్లు చెల్లించాల్సి ఉందని లైన్ ఇన్‌స్పెక్టర్ కృపారావు తెలిపారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

మరిపివలస (సీతానగరం): మరిపివలసలో సత్యసాయి మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 65 మందిని శస్త్ర చికిత్సకు తరలించినట్టు శిబిరం నిర్వాహకులు, మాజీ ఎంపీపీ బి.వరలక్ష్మి తెలిపారు. సోమవారం సత్యసాయి మందిరంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి వైద్యాధికారి వెంకటకృష్ణ 205 మంది రోగులకు తనిఖీలు చేశారు. వీరిలో 65 మందిని శస్త్ర చికిత్సకు తరలించామన్నారు. పార్వతీపురం, సీతానగరం మండలాలకు చెందిన వివిధ గ్రామాల నుంచి శిబిరంలో తనిఖీలు చేయించుకున్నారు. శిబిరంలో పాల్గొన్న రోగులకు నిర్వాహకులు పులిహోర పొట్లాలు, వాటర్ ప్యాకెట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో బొంగు చిట్టిరాజు, కొఆర్డినేటర్ వెంకటరమణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



రోగులకు తనిఖీలు చేస్తున్న వైద్యాధికారి వెంకటకృష్ణ

పెద్దాస్పత్రిపై ప్రభుత్వం శీతకన్ను

'వైద్యోనారాయణ' అని పెద్దలు చెప్పారు. కానీ స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ నారాయణల కొరతను ప్రభుత్వం గాలికొదిలేసింది. వంద పడకల ఆస్పత్రికి రోగుల తాకిడి విపరీతంగా ఉంది. ఏజెన్సీ ముఖద్వారమైన పార్వతీపురంలో దీని అవసరాన్ని గుర్తించి గత ప్రభుత్వం ఆస్పత్రి స్థాయిని పెంచితే ప్రస్తుతం దానిని నడిపించవలసిన పాలకులు హామీలకే పరిమితమైయారు తప్ప చేతల్లో చూపించలేదని రోగులు గగ్గోలు పెడుతున్నారు. పది మంది వైద్యులు అత్యవసరంగా కావసి ఉండగా కేవలం ఒక్కర్ని మాత్రం ఇచ్చి చేతులు దులుపుకోవడం ఏజెన్సీ రోగులపై ప్రభుత్వానికి ఉన్న ప్రేమ అర్థమవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

(పార్వతీపురం టౌన్)

● పది మందిని కోరితే ఒక్కరిని నియమించారు

పార్వతీపురం ప్రాంతీయ ఆసుపత్రి పేరుకే వంద పడకల ఆసుపత్రి రోగులకు సేవలు అందించే వైద్యులు లేక పలు విమర్శలకు తావిస్తుంది. మూడేళ్లలో అనేక మంది అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు సందర్శించి ఆస్పత్రిలో సిబ్బంది కొరత లేకుండా చేస్తామని హామీలిచ్చి చేతులెత్తేశారని రోగులు విమర్శిస్తున్నారు. మళ్లీ ఎన్నికలొస్తే తప్ప ఆస్పత్రి సమస్యలు స్థానిక నాయకులకు కనపడవేమోనని వాఖ్యానిస్తున్నారు. పదేళ్ల క్రితం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి వంద పడకల ఆసుపత్రిగా అప్పటి ప్రభుత్వంతో పాటు వైద్య విధాన పరిషత్ అధికారులు రోగులకు అందుబాటులోకి తెచ్చారు.

అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆసు పత్రికి రోగుల తాకిడైయితే రోజు రోజుకు పెరుగు తుందే కాని వైద్యుల సంఖ్యమాత్రం పెరగడం లేదనే ది వాస్తం. డయాలసిస్ కేంద్రం ప్రారంభించినప్పుడు రెండు సార్లు ఆసుపత్రిని సందర్శించిన వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, స్థానిక నాయకులు సిబ్బంది కొరత లేకుండా చూస్తామని హామీలు ఇచ్చారు. కానీ నేటికీ ఒక్క వైద్యుడు రాలేదు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగభూషణరావు, ఐసీయూ, గైనిక్, ఎనస్తీసియా, పిల్లలు, ఆర్థోపెడిక్ జనరల్ మెడిసిన్ చేసిన పీజీ వైద్యులను నియమించాలని మంత్రి కామినేనితో పాటు కలెక్టర్ వివేక్‌యాదవ్, ఐటీడీఏ పీవోకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కనీసం పదిమంది వైద్యులకు తగ్గకుండా నియమించాలని ప్రభుత్వానికి సూపరింటెండెంట్ లిఖిత పూర్వకంగా తెలియజేశారు. చివరకు నాలుగు రోజుల క్రితం ఆర్.స్వామినాయుడు అనే పీజీ చేసిన ఒకే ఒక్క డాక్టర్‌ను వైద్య విధానశాఖ ఉన్నతాధికారులు నియమించారు. వంద పడకల ఆసుపత్రిలో ఒకే ఒక్క వైద్యుని నియమించడంపై ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద ఆస్పత్రి పరిస్థితితే ఇలా ఉంటే ఇక పీహెచ్‌సీల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో వేరే చెప్పనక్కరలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.



వైద్య సేవలు అందిస్తున్న పీజీ డాక్టర్ స్వామినాయుడు

నిధుల రికవరీకి ఆదేశాలు

పార్వతీపురం/కొమరాడ: కొమరాడ మండలంలో భూ అభివృద్ధి పథకంలో భాగంగా పొదలు తొలగింపులో రూ. 6,54,549 దుర్వినియోగంపై రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ కొరడా ఝుళిపించారు. భూ అభివృద్ధి పథకంలో అవకతవకలకు పాల్పడిన అప్పట్లో పనిచేసిన ఎంపీడీవో జి.బాబూరావు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ టి.వెంకటరాజేష్‌ల నుంచి రూ. 6,54,549 రికవరీ చేయాలని రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. భూ అభివృద్ధి పనుల్లో అవకతవకలు చోటుచేసుకున్నట్టు అప్పటి ఎమ్మెల్యే వీటీ జనార్దన్‌థాట్రాజ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఏడుగురు సభ్యులతో దర్యాప్తు నిర్వహించగా రూ. 6,54,549 దుర్వినియోగమైనట్టు తేలింది. ఈ నిధులు సంబంధిత ఎంపీడీవో, ఇంజినీరింగ్ కన్సల్టెంట్‌ల నుంచి రికవరీ చేయాలని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు.

గాలిలో ఎంపీడీవో

నిధులు దుర్వినియోగం చేసిన అధికారుల్లో ఒకరైన ఎంపీడీవో జి.బాబూరావు ప్రస్తుతం గాలిలో ఉన్నారు. ప్రస్తుతం అతనికి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకపోవడంతో ఖాళీగా ఉన్నారు. మెంటాడ ఎంపీడీవోగా పనిచేసిన అనంతరం బాబూరావుకు ఎక్కడా పోస్టింట్ ఇవ్వలేదు.

గుజ్జువాయి రిజర్వాయర్‌కు భారీగా వరద నీరు

కురుపాం రూరల్: మూడు రోజులగా ఏజెన్సీలో కురుస్తున్న వర్షాలకు గుజ్జువాయి రిజర్వాయరుకు భారీగా వరదనీరు వచ్చి చేరింది. దీంతో రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండింది. అయితే వరద నీరుకు రిజర్వాయరు గట్టు, ప్రధాన మదుముకు ఇరువైపులా కోతకు గురైంది. రిజర్వాయర్‌కు గండి పడితే భారీ స్థాయిలో ప్రమాదానికి అవకాశం ఉందని కింద ఉన్న బట్టగూడ, డ్యాంగూడ, మంటికొండ, గుజ్జువాయి. నడిమి కొత్తగూడ గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తక్షణం ఇరిగేషన్ అధికారులు రిజర్వాయర్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షించాలని ఆయకట్టు రైతులు, రిజర్వాయర్‌కు కిందనున్న గిరిజనులు కోరుతున్నారు. భయంతో గిరిజనులు అధికారులను వేడుకుంటున్నారు.

శిథిల భవనం తొలగింపునకు చర్యలు

బలిజిపేట: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శిథిలమైన భవనాన్ని తొలగించడానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ బీవీ లక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె పాఠశాలను పరిశీలించారు. రేకులషెడ్ పూర్తిగా శిథిలం కావడంతో ఏ సమయంలో అయినా కూలిపోయే ప్రమాదం ఉందని తహసీల్దార్ దృష్టికి హెచ్‌ఎం తీసుకువచ్చారు. దీనిపై తహసీల్దార్ స్పందిస్తూ పరిస్థితిఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. శిథిలమైన భవనాన్ని తొలగించే వరకు విద్యార్థులు పరిసర ప్రాంతాలకు వెళ్లకుండా చూడాలని కోరారు. అనంతరం పాఠశాల మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. తాగునీరు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

స్వచ్ఛ యువసేన ఆధ్వర్యంలో శ్రమదానం

బలిజిపేట: స్వచ్ఛ భారత్‌లో భాగంగా చిలకలపల్లి బాపూజీ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం పరిసరాలను పరిశుభ్రపరిచారు. స్థానిక గాంధీ విగ్రహం సమీపంలో పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలన్నీ పరిశుభ్ర పరిచారు. ఈ సందర్భంగా జిల్లా తాగునీటి పారిశుధ్య కమిటీ హెచ్‌ఆర్‌డీ కన్సల్టెంట్ సుధాకర్, బాపూజీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ప్రసాదరావు మాట్లాడుతూ స్ఫూర్తితో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వాసుదేవరావు, సత్యనారాయణ, సురేష్, రణదీప్, యశ్వంత్ పాల్గొన్నారు.



శ్రమదానం చేస్తున్న సంఘ సభ్యులు

నేడు ఆర్‌వోబీపై ప్రత్యేక సమావేశం

పార్వతీపురం: పట్టణంలోని కొత్తవలస వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్‌వోబీని పూర్తి చేసేందుకు చేపట్టవలసిన చర్యలు, ట్రాఫిక్ మళ్లింపుపై నిర్ణయాలు తీసుకొనేందుకు ఆర్డీవో బి.సుదర్శనదొర ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్టు ఆర్‌అండ్‌బీ డీఈఈ పి.బాలసుందరబాబు సోమవారం చెప్పారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు వర్తక సంఘం సభ్యులు, తోపుడు బళ్ల వర్తకులు హాజరవుతారని చెప్పారు.

ఒడిశా

మిస్ సౌత్ కెనడాగా ఒడిశా యువతి



పర్లాకిమిడి: మిస్ సౌత్ కెనడాగా ఒడిశా రాష్ట్రానికి చెందిన యువతి నిఖితాగంతాయత్ విజేతగా నిలిచింది. ఈనెల ఐదో తేదీన రాస్‌బీటబ్రీమింగ్‌టన్‌లో జరిగిన ఓ షోలో భారత్,బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్,భూటాన్, మాల్దీవులకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఆమె తాత బ్రజమోహన్‌గంతాయత్ పర్లాకిమిడి ప్రాంతానికి చెందిన వారు. బ్రజ్ మోహన్ కుమారుడు సురేందుగంతాయత్ కెనడాలో నివాసం ఉంటున్నారు. నిఖితా చిన్నప్పుడే కెనడాలో స్థిరపడ్డారు. బ్రజ్ మోహన్ తమ్ముడు సబినానంద గంతాయత్ పర్లాకిమిడి రాజవీధిలో నివాసమ ఒటున్నారు. ఆమె మనువరాలు విజేతగా నిలిచినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

మిస్ సౌత్ కెనడాగా నిలిచిన నిఖితా గంతాయత్

కేబినెట్‌లో ధర్మేంద్ర ప్రదాన్?

పర్లాకిమిడి: కేంద్ర మంత్రిమండలి పునర్ వ్యవస్థీకరిస్తారన్న ఊహాగానాల నేపథ్యంలో కేంద్రపెట్రోలియంశాఖ మంత్రి ధర్మేంద్రప్రదాన్‌కు నరేంద్రమోడి కేబినెట్‌లో కీలక స్థానం కల్పిస్తారని రాష్ట్రంలో ప్రధాన చర్చగామారింది. రాష్ట్రంలో బీజేపీ బలోపే తానికి చేపట్టిన చర్యల వల్ల ప్రధాని నరేంద్రమోడి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాను ఆకర్షించడంలో సఫలీకృతులయ్యారు. ఇటీవల జరిగిన పం చాయతీ ఎన్నికల్లో బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించడంలో ధర్మేంద్రప్రదాన్ ప్రత్యేక పాత్ర పోషించారని పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఆయనకు కేబినెట్ హోదా కల్పిస్తారన్న ఊహాగానాలతో బీజేపీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తంచేస్తున్నాయి.

ఒడియా సాహిత్యంలో రాజగురు రచనలకు ఆదరణ

రాష్ట్ర మాజీ ముఖ్యకార్యదర్శి అజిత్ త్రిపాఠి

పర్లాకిమిడి: ఒడియా సాహిత్యంలో రాజగురు రచనలు ఆదరణ పొందాయని రాష్ట్ర మాజీ ముఖ్యకార్యదర్శి అజిత్‌త్రిపాఠి తెలిపారు. పర్లాకిమిడి ఉత్కళవికాసిని సమాజ్ పద్మశ్రీ డాక్టర్ సత్యనారాయణరాజ గురు 115వ జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అజిత్‌త్రిపాఠిని సన్మానించారు. అనంతరం రాజగురు జీవితచరిత్రను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.సూర్యారావు, జిల్లా శిశుసంరక్షణ సమితి కన్వీనర్ వినోద్‌చంద్రజెన్నా, బలరామ్, ప్రముఖులు కార్యక్రమానికి హాజరయ్యారు.



మాజీ ముఖ్యకార్యదర్శికి సన్మానిస్తున్న దృశ్యం

పిడుగులపై అవగాహన

ప్రచార రథం ప్రారంభం

పర్లాకిమిడి: పిడుగులు సమయంలో ఏ విధంగా అప్రత్తంగా ఉండాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఫ్రీడమ్‌స్వచ్ఛంద సంస్థ ప్రచార రథాన్ని రూపొందించింది. ఈ మేరకు ఆర్.ఉదయగిరి సమితి ఉపాధ్యక్షుడు నవీన్‌రైతో సోమవారం ప్రారంభించారు. సంస్థ అధ్యక్షుడు త్రినాథ్‌బిసాయి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిడుగులుపడే సమయంలో ప్రజలు అప్రమత్తం కావాలని సూచించారు.

పర్లాకిమిడిలో సాక్షరభారత్ పరీక్షలు

పర్లాకిమిడి: పర్లాకిమిడిలోని పెద్దవీధిలో సాక్షరభారత్ పరీక్ష సోమవారం జరిగింది. 30మంది సీనియర్ సిటిజన్లకు పరీక్షలు రాశారు. జిల్లాలోని తొమ్మిది పంచాయతీల్లో గల పాఠశాలల్లో వయోజనులు ఈ పరీక్షలను రాశారు. కార్యక్రమంలో ఏడీఈవో ఖగేశ్వరరావు, జిల్లా కోఆర్డినేటర్ ఎస్.నాథ్ పాల్గొన్నారు.



పరీక్షలు రాస్తున్న వయోజనులు

ప్రతిఒక్కరూ మొక్కలు నాటండి



మొక్క నాటుతున్న బీజేడీ నాయకులు

పర్లాకిమిడి: ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని బీజేడీ నాయకులు కోరారు.సోమవారంపర్లాకిమిడి శ్మశానం ఆవరణలో బీజేడీ నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేడీ నాయకులు చిట్టిబాబు, రాములమ్మ, ప్రభాకర్‌దాస్ పాల్గొన్నారు.

తప్పుతున్న లైన్

- వంకరలు తిరుగుతున్న తాగునీటి పైపులైన్‌ల పనులు
- నిర్వహణలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం!
- మట్టిని ఎగుడుదిగుడుగా వదిలేయడంతో స్థానికులకు అవస్థలు

శృంగవరపుకోట : వంద కోట్ల రూపాయల ప్రాజెక్టు లో భాగంగా శృంగవరపుకోట పంచాయతీ పరిధిలో జరుగుతున్న తాగునీటి పైపులైను పనులు వంకరలు పోతుంది. కొంత మంది వాణిజ్య సముదాయ యజమానులకు అనుగుణంగా పైపులైన్ నిర్మాణంలో చిన్న చిన్న మార్పులు చేర్పులు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా అయితే తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రెండు కిలో మీటర్లు లోపు పొడవున్న పంచాయతీ పరిధిలో ఆరు నెలల దాటుతున్నా పైపు లైను నిర్మాణం పూర్తికావడం లేదు. దీనికితోడు తాగునీటి సరఫరాకు పైపు లైన్లు వేసేందుకు గుంతలు తవ్వేసీ కప్పేయడం వరకే తన పని అన్నట్లు కాంట్రాక్టరు వ్యవహరిస్తున్నారు. గుంతల్లో పైపులు అమర్చిన తరువాత పూడ్చగా మిగిలిన మట్టిని ఎగుడు దిగుడుగా వదిలేస్తున్నారు. దీంతో వర్షం పడిన సమ యంలో బురదగా తయారై అధ్వానంగా మారుతుంది. ఫలితంగా అరకు-విశాఖ రోడ్డుకు అనుకుని వున్న కుటుంబాలు, వ్యాపారులు పడుతున్న ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు. కాగా పైపు లైను ఏర్పాటు సమయంలో కొంత భాగం తవ్వి పైపులు అమర్చిన తరువాత రెండు మూడు రోజుల వరకు పనులను నిలుపుదల చేస్తున్నారు. ఈ సమయంలో వాణిజ్య దుకాణాలకు అడ్డంగా జేసీబీ యంత్రాన్ని వదిలేసి వెళ్తున్నారు. ఇది వ్యాపారులకు ఇబ్బందిగా మారింది. చివరకు కుళ్లికోనేరు నుంచి పొలాలకు సాగునీరు అందించేందుకు విశాఖ-అరకు రోడ్డు కింద నుంచి వున్న మదుమును ధ్వంసం చేయడంతో సాగు నీరు రాకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. శృంగవరపుకోట నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో వున్న 302 ఆవాసాలకు తాగునీటి సరఫరా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.వంద కోట్లను కేటాయించింది. మొదటి విడతగా శృంగవరపుకోట మండలంలోని 30 ఆవాసాలకు తాగు నీటి సరఫరా చేసేందుకు రూ.30 కోట్లతో ఈ పనులను 2014 మార్చిలో ప్రారంభించారు. తాటిపూడి రిజర్వాయర్ వద్ద భారీ నీటి శుద్ధి ప్రాజెక్టు నుంచి ఈ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలకు తాగు నీటి సరఫరా చేసేందుకు పైపు లైను నిర్మాణం జరుగుతుంది. అయితే రెండో విడతగా మరో రూ.45కోట్లతో 78 ఆవాసాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు నిధులు రావడంతో వేపాడ, లక్కవరపుకోట మండల పరిధిలోని గ్రామాలకు తాగునీరు అందించేందుకు పైపులైను నిర్మాణం చేస్తున్నారు. రోడ్లు,భవనాల శాఖ ఇచ్చిన మార్కింగ్ ప్రకారం అరకు-విశాఖ రోడ్డుకు అనుకుని పైపు లైను నిర్మాణం జరుగుతుంది. దాదాపుగా చాలా భవనాలు ముందుభాగం కోల్పోయాయి. కొన్ని చోట్ల లైను కొంచెం జరిపితే వీరి వ్యాపార, వాణిజ్య భవనానికి ముంపు తప్పుతుంది. ఇలాంటి వారంతా కాంట్రాక్టర్, ప్రాజెక్టు అధికారులను మచ్చిక చేసుకుంటున్నారు. దీంతో పైపు లైన్ వంకర టింకరలు పోతుంది. దీంతో తాగు నీటి సరఫరా సమయంలో కొంత కాలానికే పైపులైన్లు దెబ్బ తినే అవకాశం వుందని తాగు నీటి సరఫరా విభాగంలో అనుభవం వున్న కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



పైప్‌లైన్ల కోసం అడ్డదిడ్డంగా చేస్తున్న తవ్వకాలు



తవ్వివదిలేసిన మట్టి



గాంధీనగర్ 6వ లైన్‌కు వెళ్లే రహదారి దుస్థితి

● ఇబ్బందులకు గురిచేస్తున్నారు

తాగునీటి పైప్‌లైన్ పనులు ఆరునెలలు చేయడం దారుణం. ఈపనులను వేగవంతంగా చేయాల్సిన కాంట్రాక్టర్ పనులు నిర్వహణలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో తెలియదు. ఈపైప్‌లైన్లు వేసే సమయంలో మావార్డుల్లోకి వెళ్లే రోడ్డు, తాగునీటి కొళాయిలను ధ్వంసం చేసేస్తున్నారు. తిరిగి వీటిని సరిచేయకుండా వెళ్లిపోతున్నారు. దీంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు, ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు లేకుండా చూడాలి.

- జి.సత్యసాయి,
9వవార్డు సభ్యుడు, శృంగవరపుకోట

● ఒత్తిళ్లతో పనులు ఆలస్యం

తాగు నీటి సరఫరా పైపు లైన్ల నిర్మాణంలో గృహాలు, వాణిజ్య సముదాయాలకు దెబ్బ తగులుతుంది. దీంతో వీరి నుంచి ఒత్తిడిలు వస్తున్నాయి. దీంతో పనుల్లో జాప్యం జరుగుతుంది. నిబందనలు ప్రకారం పైపు లైను పనులు జరుగుతున్నాయి. పైపు లైనుకు తవ్విన గుంతల్లో పూడ్చగా మిగిలిన మట్టి అవసరం వుంటుంది. పూడ్చిన ప్రదేశం గట్టి పడిన తరువాత లోతుగా తయారు అవుతుంది. అప్పుడు ఈ మట్టిని మళ్లీ అందులో వేసేందుకు అలా వుంచేస్తున్నాం.

- గోవిందరావు(డీఈ),
ఎస్ఆర్‌డీడబ్ల్యూపీ పైలెట్ ప్రాజెక్ట్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

దివ్యాంగులకు పునరావాస చర్యలు చేపట్టండి

● కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం కలెక్టరేట్ : జిల్లాలోని దివ్యాంగులు వివరాలపై సర్వేచేసి వారికి కల్పించవలసిన పునరావాస కార్యక్రమాలపై చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లా వికలాంగ పునరావాస కేంద్రం ద్వారా దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమానికి చేపట్టవలసిన అంశాలపై జిల్లా మేనేజ్‌మెంట్ టీమ్ చైర్మన్ హోదాలో కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులు, వివిధశాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు విద్య , స్వయం ఉపాధి , శిక్షణా కార్యక్రమాలు నిర్వహించ డానికి కార్యచరణ ప్రణాళిక చేపట్టాలన్నారు. దివ్యాంగులుకు పునరావాస కార్యక్రమాలు నిర్వహించేందుకు మంజూరైన పోస్టులలో ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జేసీ-2 కె. నాగేశ్వరారవు, జడ్పీ సీఈవో అనిత, విభిన్న ప్రతిభావంతుల ఏడి సత్యానారాయణ, డీసీహెచ్ఎస్ డాక్టర్ ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల బిల్లులేవీ?



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్, జేసీ, డీఆర్వో

● గ్రీవెన్స్‌లో విన్నవించిన అర్జీదారులు

● స్వీకరించిన కలెక్టర్, జేసీ, జేసీ-2, డీఆర్వో

● పరిష్కరించాలని ఆదేశం

కలెక్టరేట్ : తాము మరుగుదొడ్లు నిర్మించి ఐదు నెలలు కావస్తున్నా ఇప్పటివరకూ ఒక్క పైసా కూడా విడుదల కాలేదని గజపతినగరం మండలం కాలంరాజుపేటకు చెందిన గేదెల పద్మ, అచ్చియ్యమ్మ, మరికొంతమంది గ్రీవెన్స్‌లో సోమవారం కలెక్టర్ వివేక్‌యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. తమకు బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు.

● గ్రీవెన్స్‌కు వచ్చిన వినతులను కలెక్టర్ వివేక్‌యాదవ్, జేసీ లఠ్కర్, జేసీ-2 నాగేశ్వరరావు, డీఆర్వో ఆర్ఎస్ రాజకుమార్ స్వీకరించారు. వీటిని పరిశీలించి ఆయా శాఖ అధికారులకు అందజేశారు. ప్రధానంగా ఉపాధి హామీ సమస్యలపై అధికంగా వినతులు అందించారు. మొత్తం 200 వినతులు వచ్చాయి.

300 రోజులు పని కల్పించాలి

ఉపాధిహామీ వేతనదారులకు ఏడాదికి 300 రోజుల పాటు పని కల్పించాలి. జన్మభూమి కమిటీలు రద్దు చేయాలి. వేతనదారులకు 15 రోజుల్లో బిల్లులు చెల్లించాలి. పేదలకు భూమి పట్టాలు మంజూరు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు గ్రీవెన్స్‌లో మొర పెట్టుకున్నారు.

ట్రాక్టరు ఇసుకకు రూ.4వేలా..

విజయనగరంలో ట్రాక్టరు ఇసుకకు రూ.4 వేలు తీసుకుంటున్నారు. ఎందుకు అంత ఇవ్వాలని ప్రశ్నిస్తే.. ఇది తమకు మామూళ్లంటూ డిమాండ్ చేస్తున్నారని గాజులురేగకు చెందిన గడి వెంకట సత్యనారాయణ అధికారులకు ఫిర్యాదు చేశారు. తన ట్రాక్టరును ఇసుక రీచ్‌కు వద్దకు తీసుకెళ్తే, వారు ఇసుక లోడింగ్ చేయకుండా ఆడ్డుపడుతున్నారని వాపోయారు. తక్షణమే దీనిపై విచారణ జరపాలని ఆయన కోరారు.

బురద నీరే ఆధారం

కాలనీలో ఉన్న ఒకేఒక్క బోరు నుంచి బురదనీరు వస్తోంది. ఈ నీరు తాగడంతో రోగాల బారిన పడుతున్నాం. రహదారి సదుపాయం కూడా లేదు. ఈ సమస్యలను ఎవరికి చెప్పినా పట్టించుకోలేదు. ఇకనైనా అధికారులు స్పందించి పరిష్కరించాలని చీపురుపల్లి మండలం నెమ్మలపేట పంచాయతీ గుడిదాం గ్రామానికి చెందిన చాకలిపేట వాసులు మంగిశెట్టి మహాలక్ష్మి, సతివాడ రామారావు విన్నవించారు.

సాగుభూమి కేటాయించాలి

తాము నిరుపేద గిరిజనులం. సాగుకు భూమి లేదు. వెంగళరాయసాగర్ ప్రాజెక్టు పరిధి మలుపులో భూమి ఉంది. ఆ భూమిని తమకు ఇస్తే సాగు చేసుకుని జీవిస్తాం. అధికారులు స్పందించి కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలని సాలూరు మండలం బొర్రవణుకువలస గ్రామానికి చెందిన చిక్కుడు బింగు తదితరులు కోరారు .

ఉపాధి వేతనాలు ఇవ్వలేదు

ఉపాధి హామీ పనులకు ప్రతిరోజూ వెళ్తున్నా. కానీ ఆరు నెలల నుంచి బిల్లులు ఇవ్వలేదు. దీంతో చాలా ఇబ్బంది పడుతున్నాం. ఉపాధి హామీ అధికారులను డబ్బులు అడిగితే తమకు తెలియదని, కార్పొరేషన్ బ్యాంకు వెళ్లాలని చెబుతున్నారని, అక్కడకు వెళ్లి అడిగితే తమకు రాలేదని తిప్పుతున్నారని బొండపల్లి మండలం దేవుపల్లి గ్రామానికి చెందిన బడిగంటి సత్యవతి మొరపెట్టుకుంది.

అర్హుడినైనా పింఛన్ మంజూరు చేయలేదు..

తమకు పింఛన్ మంజూరు చేస్తున్నట్టు ఆన్‌లైన్‌లో పెట్టారు. ఆ తర్వాత రాజకీయ కారణాలతో తొలగించారు. ఇది చాలా అన్యాయం. ఇప్పటికి గ్రీవెన్స్‌లో ఐదుసార్లు దరఖాస్తు చేసుకున్నాం. ఇకనైనా తమకు పింఛన్ వచ్చేలా చూడాలని గంట్యాడ మండలం దండుపాటి సన్యాసప్పడు, కానూరి సత్యవతి ఫిర్యాదు చేశారు.

టీసీలు ఇప్పించండి..

తమ పిల్లలను జోగంపేట సాంఘిక సంక్షేమ వసతిగృహంలో చేర్పించాం. అక్కడ చదవడానికి వారు ఇష్టపడడం లేదు. ఎప్పటికప్పుడు ఇంటికి వచ్చేస్తున్నారు. దీంతో తమ గ్రామంలోని జడ్పీ పాఠశాలలో చేర్పించాలని నిర్ణయం తీసుకున్నాం. అయితే సంక్షేమ వసతిగృహ సిబ్బంది టీసీలు ఇవ్వడం లేదు. అధికారులు స్పందించి టీసీలు ఇప్పించాలని గుమ్మలక్ష్మీపురానికి చెందిన కె.కామాక్షి కోరింది.

గిరిజన గ్రామాల్లో రహదారులు నిర్మించండి

● ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశను కోరిన ఎమ్మెల్యే చిరంజీవులు



రహదారులు నిర్మించాలని పీవోకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే చిరంజీవులు

పార్వతీపురం : పార్వతీపురం నియోజకవర్గంలో రహదారులు లేని గ్రామాలకు రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు.. ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశను కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం గిరిమిత్ర సమావేశ మందిరంలో జరిగిన గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. పార్వతీపురం మండలం కొత్తవూరు నుంచి సికింద్రవలస, పెదమరికి నుంచి చందలంగి గ్రామాలకు రహదారులు నిర్మించాలని కోరారు. అనంతరం ఐటీడీఏ పీవో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

● జియ్యమ్మవలస మండలం కన్నపుదొరవలసకు చెందిన సంగమేష్, తిరుపతి, తవిటినాయుడు, పోలినాయుడు, అప్పలనాయుడు తదితర రైతులు సోలార్ బోర్లు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు.

● కురుపాం మండలం తోలుంగూడ గ్రామానికి చెందిన ఎన్.చిన్నారావు, బి.భాస్కరరావు ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలని కోరారు.

● కురుపాం మండలం రాయిమానుగూడలో తాగునీటి ట్యాంకును నిర్మించకపోవడంతో తాగునీరు వృథాగా పోతోందని ఆ గ్రామానికి చెందిన నిమ్మక ప్రసాదరావు విన్నవించారు.

● కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న లింకువర్కర్లు, క్రిషీ వర్కర్లకు 2016 నుంచి వేతనాలు అందడం లేదని ఆ సంఘ నాయకురాళ్లు ఎం.సుమలత, ఎం.లక్ష్మి, కె.విలాసవతి వినతిపత్రం అందజేశారు.

● తనకు వ్యవసాయ భూమి ఇప్పించాలని పార్వతీపురం మండలం కొసరవానివలసకు గోల లక్ష్మి కోరారు.

● కురుపాం మండలం రస్తాకుంటుబాయికి తాగునీటి సదుపాయం కల్పించాలని ఆ గ్రామానికి చెందిన మహిళలు బిడ్డిక సరస్వతి, ఆరిక శ్రీదేవి, మరికొంతమంది మహిళలు పీవోకు వినతిపత్రం అందజేశారు.

కార్యక్రమంలో డీడీ వి.నారాయణుడు, ఈఈ కుమార్, వెలుగు ఏపీడీ సావిత్రి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ కిరణ్‌కుమార్, డీఎంవో డాక్టర్ రవికుమార్‌రెడ్డి, ఐటీడీఏ మేనేజర్ హేమలత, ట్రాన్స్‌కో డీఈ మసిలామణి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బకాయి విడుదల

● మంత్రి లోకేష్ చొరవ

● జిల్లాకు రూ 46 కోట్లు వచ్చే అవకాశం

విజయనగరం(ఆంధ్రజ్యోతి): ఉపాధి కూలీలకు శుభవార్త. ఉపాధి హామీ కింద జిల్లాకు రావాల్సిన మొత్తం అందనుంది. మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రానికి రావాల్సిన ఉపాధి హామీ వేజ్, మెటీరియల్ బకాయిలు రూ.154.23 కోట్లు విడుదల చేస్తూ కేంద్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే కేంద్రం నుంచి రూ 257.05 కోట్లు రావాల్సి ఉన్నప్పటికీ, తొలి విడతగా రూ. 154.23 కోట్లను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాకు రావాల్సిన మొత్తం అందే అవకాశం ఉంది.

2017 మే 23 నుంచి జిల్లాకు రావాల్సిన ఉపాధి హామీ పథకం బకాయిల కోసం ఆశగా ఎదురుచూస్తున్న సమయంలో.. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంపై జిల్లాలోని ఉపాధి కూలీల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. జిల్లాకు రావాల్సిన రూ.46.40 కోట్లు సమకూరే అవకాశం ఉంది. కేంద్రం నిధులు విడుదల చేయడంతో ఈ నిధులు జిల్లాకు రానున్నాయి. ఈ నిధుల్లో మెటీరియల్ కాంపొనెంట్ కింద సీఆర్‌డీ రూ.28.40లక్షలు, కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సింది రూ.68 లక్షలు ఉంది. మొత్తంగా రూ.97.22 లక్షలు జిల్లాకు రానుంది.. అయితే ప్రస్తుతం జరుగుతున్న పనులకు సంబంధించి రూ.46.40 కోట్లు విడుదలైతే, తొలి ఆరు నెలల కాలానికి నిధులు విడుదలయ్యేందుకు అవకాశం కలుగుతుంది.

ఈ నిధులు విడుదల వెనుక రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి ఎంతో ఉంది. కొద్ది రోజుల క్రితం ఆయన ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి తోమర్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. దీంతో ఆ శాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేశారు.

ఎస్పీ గ్రీవెన్స్‌కు 25 ఫిర్యాదులు

విజయనగరం క్రైం : జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ జి.పాలరాజు గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. 25 ఫిర్యాదులు స్వీకరించారు.

● తనకు భూమిని అమ్మేందుకు విశాఖకు చెందిన సీతా కృష్ణకుమారి 2007లో పురాణీ రాశారని, ఆ సమయంలో కొంత మొత్తం తీసుకున్నారని, అనంతరం సదరు వ్యక్తికి తాను కనిపించలేదని, ఈ విషయమై 2009లో తనకు లాయర్ నోటీసు ఇవ్వగా.. సమాధానం చెప్పానని, కానీ మళ్లీ తనను బెదిరిస్తున్నారని జామికి చెందిన అప్పారావు ఫిర్యాదు చేశారు.

● ఇనుపగ్రిల్స్ తయారీకి నారాయణరావుకు కొన్ని నెలల క్రితం అడ్వాన్స్ ఇచ్చానని , కానీ ఆ వ్యక్తి పని చేయకుండా తిప్పుతున్నట్టు విజయనగరానికి చెందిన ధర్మారావు వాపోయారు.

● తన భర్త వ్యసనాలకు బానిసై, తనను శారీరకంగా, మానసికంగా కట్నం కోసం వేధిస్తున్నట్టు ఎస్.కోటకు చెందిన మాలతి వాపోయింది.

● తన భూములను కుమారులు సాగు చేస్తూ, ఫల సాయాన్ని అనుభవిస్తున్నారని, తనకు ఎటువంటి వాటా ఇవ్వడం లేదని ఎస్.కోట మండల ధర్మవరానికి చెందిన కేశవ్ విన్నవించారు.

● తన కుమారుడు, కోడలికి గొడవలు ఉన్నాయని, ఇటీవల కోడలు ఇంటికి వచ్చి వెండి, బంగారు ఆభరణాలు తీసుకెళ్లిపోయిందని, ఇప్పుడు ఇంటికి వచ్చి ఆస్తిలో వాటా ఇవ్వమని కోరుతున్నట్టుగా విజయనగరానికి చెందిన అప్పలరాజు ఫిర్యాదు చేశారు.

● కుమిలిలో తనకు సొంత ఇల్లు ఉందని, ఆ ఇంటిని అమ్మాల్సిందిగా అదే గ్రామానికి చెందినవారు ఒత్తిడి చేస్తున్నారని, అమ్మడానికి నిరాకరించగా భౌతిక దాడులకు పాల్పడుతున్నారని పూసపాటిరేగకు చెందిన వెంకన్న ఫిర్యాదు చేశారు.

● తనకు ఉన్న 35 సెంట్ల భూమిలో సగభాగాన్ని జోగి అప్పలస్వామికి.. రెండేళ్లు కౌలుకు ఇచ్చానని, అయితే అగ్రిమెంట్ ప్రకారం పరిహారం ఇవ్వడం లేదని వేపాడ మండలం సీహెచ్ అగ్రహారానికి చెందిన సూర్యనారాయణ విన్నవించారు.

● శ్రీవెంకటేశ్వర కనస్ట్రక్షన్స్, డెవలపర్స్‌లో తనకు భాగస్వామ్యం ఉందని, అయితే తనకు తెలియకుండా తాను నివాసం ఉంటున్న ఫ్లాట్‌ను, మిగిలిన ఫ్లాట్‌ను వేరే వ్యక్తికి అమ్మేశారని, దీనిపై కోర్టును ఆశ్రయించానని, కానీ తనను ఫ్లాట్ ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారని విజయనగరానికి చెందిన అప్పారావు ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదిదారులను స్వయంగా విచారించిన ఎస్పీ.. వీటిని తక్షణమే పరిష్కరించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు చేపట్టిన చర్యలను తనకు నివేదించాలని సూచించారు. ఫిర్యాదిదారుల్లో వృద్ధులైన వారి సమస్యలను అక్కడికక్కడే ఎస్పీ పరిష్కరించారు.

కార్యక్రమంలోఎస్పీ పీఆర్వో పీవీఎస్ఎస్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.



వృద్ధుని వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్పీ పాలరాజు

● ప్రత్యేకావసరాల పిల్లలకు ఆసరాగా నిలుస్తున్న భవిత కేంద్రాలు
● ఆట వస్తువులు, పరికరాలతో అభ్యసన
● దివ్యాంగ పిల్లల్లో పెరుగుతున్న పఠనాశక్తి

భవితకు భరోసా!


సిట్టింగ్ ఫ్రేమ్‌లో వైద్యసేవలు

శారీరక, మానసిక సమస్యలతో సతమతమవుతున్న పిల్లలు తమ పని తాము స్వతహాగా చేసుకోలేరు. వీరికి ఎవరో ఒకరు సాయం అందించాల్సిందే. ఇలాంటి చిన్నారులకు అన్ని విధాలుగా శిక్షణ ఇచ్చి స్వతహాగా తమ పని తాము చేసుకొనేలా తీర్చిదిద్దేందుకు మేమున్నామంటూ సాధారంగా ఆహ్వానిసున్నాయి... భవిత కేంద్రాలు. సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలు పని చేస్తున్నాయి. ఈ కేంద్రాలకు రాలేని పిల్లలను గుర్తిస్తూ నేరుగా వారి ఇళ్లకు వెళ్లి శిక్షణ ఇవ్వడంతోపాటు అందుకు అవసరమైన పరికరా లను కూడా అందిస్తున్నారు...


ప్యార్‌లాల్ బార్‌పై దివ్యాంగురాలను నడిపిస్తున్న దృశ్యం

(రామభద్రపురం)

ఏళ్లు గడుస్తున్నా ఇంకావారు పసిమొగ్గలే. సంతోషం వచ్చిన బాధకలిగిన పైకి చెప్పుకోలేని పరిస్థితి వారిది. ఆకలేస్తే అన్నం పెట్టమని కూడా చెప్పలేని దయనీయమైన స్థితిలో జీవిస్తున్నారు. ఇటువంటి బుద్ధిమాంధ్యం, అంధత్వం, వినికిడి లోపం, మానసిక పరిపక్వత లేని పిల్లలను ఆదుకునేందుకు ప్రభుత్వం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఆట వస్తువులు, పరికరాలతో పిల్లలకు అక్షరాలు, అంకెలు నేర్పించి వారిలో పఠనాశక్తిని పెంపొందించడానికి ఈ కేంద్రాలు దోహదపడుతున్నాయి. మంచంపైనే బేళచూపులు చూస్తూ లేవలేని వారు నిస్పృహకు గురై మంచి, చెడుల విచక్షణ తెలియని అమాయక నవ్వులు నవ్వుతూ జీవనం సాగించలేని దివ్యాంగ బాలలను ప్రభుత్వం ఈ కేంద్రాల ద్వారా ప్రోత్సాహం కల్పిస్తుంది. జిల్లాలో మొత్తం 12 కేంద్రాలు, నాన్ భవిత కేంద్రాలు 22 ఉన్నాయి.


దివ్యాంగులకు డిజిటల్ తరగతులు

వీటిద్వారా దివ్యాంగ బాలలకు విద్యా బుద్ధులతోపాటు పౌష్టికాహారం అందించే కేంద్రాలుగా ఇవి పనిచేస్తున్నాయి. దివ్యాంగుల జీవన ప్రమాణాలు పెంచడానికి శారీరక ఎదుగుదలకు మానసిక స్థైర్యాన్ని పెంచడానికి ఈ కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయి.

అందించే సేవలు

- **బ్యాలెన్సింగ్ బార్ :** రెండు కాళ్ల మధ్య సమన్వయం లేని దివ్యాంగులకు బ్యాలెన్సింగ్ నేర్పి నిటారుగా నడవడానికి తర్ఫీదు ఇస్తున్నారు.
- **స్టాండింగ్ ఫ్రేమ్స్ :** నరాలు వంపు నుంచి నిటారుగా నిల్చొలేని వారికి ఈ పరికరం ద్వారా నిరంతరం సాధన చేసినట్లయితే నరాల్లో పెరుగుదల కలిగి నిటారుగా నడవడానికి అవకాశం ఉంటుంది.
- **ప్లగ్‌బోర్డు :** దివ్యాంగబాలల్లో కాళ్లు, చేతులు, వేళ్లలో పటుత్వం లేని వారికి ఈ ప్లగ్ బోర్డులో ప్లగ్‌లు పట్టుకుని వేళ్ల మధ్య కదలికలు తెచ్చి పటుత్వం పెంచి వస్తువులు పట్టుకునేటట్టు తర్ఫీదు ఇస్తున్నారు.
- **కార్నర్ ఫ్రేమ్ :** మెడ, నడుము నిలవని వారికి ఈ పరికరం ద్వారా వ్యాయామం చేయిస్తే నరాల్లో కదలిక, ఎముకల్లో పటుత్వం పెరిగి మెడ, నడుము నిలబడుతుంది.
- **స్పిల్ బాల్ :** కండరాలు బిగుసుకుపోయిన పిల్లలను దీనిపై పడుకోబెట్టి అటు, ఇటూ కదలించడం ద్వారా నరాలు వ్యాకోచించి కండరాల్లో కదలికలు ఏర్పడి శారీరక పెరుగుదలకు ఉపయోగపడుతుంది.
- **విద్య బోధన :** బుద్ధిమాంధ్యం పిల్లలకు వివిధ వస్తువులు ఆకృతులతో వారికి తెలుగు, ఇంగ్లీషు అక్షరాలు, అంకెలు, పదాలు నేర్పిస్తారు.
- **ఉపకరణాలు :** దివ్యాంగ విద్యార్థులకు వివిధ ఉపకరణాలు కింద ఆర్థిక సాయం అందుతుంది. ఒకటి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు రూ.700, ఆరు నుంచి ఎనిమిదో తరగతి వారికి రూ.వెయ్యి, 9, 10 తరగతులకు రూ.1800 చొప్పున ఏటా ఉపకరణాలు ప్రభుత్వం అందిస్తుంది.

శస్త్రచికిత్సలు సైతం...

స్మైల్ ట్రైన్ పథకం కింద గ్రహణ చీలిక, పాదాల వంకర్లు, గ్రహణం మొర్రి తదితర వాటికి శస్త్ర చికిత్సలను ఉచితంగా చేయిస్తారు. వైకల్య అవసరాలకు అనుగుణంగా ఉపకరణాలు ఇవ్వడం. భవిత కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం అమలుతోపాటు రెండు జతలు ఏకరూప దుస్తులు, పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తారు. ఈ కేంద్రాల్లో దివ్యాంగులకు అనుగుణంగా మరుగుదొడ్లను అందుబాటులో ఉంచారు. ఇదిలావుండగా ఈ పిల్లలకు తమంతట తాము జీవనం సాగించేందుకు సమాజంలో అందరితో పాటు సమానంగా గడిపేందుకు ఈ భవిత కేంద్రాల్లో వృత్తి విద్యా కేంద్రాల్లో తీర్చిదిద్దుతున్నారు. ప్రస్తుతం గ్రీటింగ్స్ కార్డుల తయారీ, పెయింటింగ్, కాగితపు సంచుల తయారీలో శిక్షణ ఇస్తున్నారు.

ఇలా గుర్తిస్తారు...

- వినికిడి లోపం, బుద్ధి మాంధ్యం, పాక్షిక, పూర్తి అంధత్వం, సరిగ్గా మాట్లాడలేకపోవడం, ఆటిజం, నాడీచలన సంబంధ వ్యాధులు, అభ్యాసక సమస్యలతోబాధపడే చిన్నారులను ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులుగా పరిగణిస్తారు.
- ఏటా వీరిని గుర్తించేందుకు సర్వ శిక్షా అభియాన్ మే నుంచి జూన్ రెండో వారం వరకు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వ చ్ఛంద సంస్థల సహకారం తీసుకుని సర్వే చేస్తారు.
- గుర్తించిన పిల్లల్లో వైకల్యాల వారీగా వివరాలు సేకరిస్తారు. వీరిని విద్యా హక్కు చట్టం ప్రకారం ముందు సాధారణ పాఠశాలల్లో చేర్పిస్తారు. వీరిలో అతి తక్కువ లోపం (మైల్డ్), తక్కువ లోపం (మోడరేట్)తో కూడిన అంధ, చెవిటి, బుద్ధి మాంధ్యం ఉన్న చిన్నారుల ప్రత్యేక శిక్షణకు సంబంధిత పాఠశాల ప్రాధానోపాధ్యాయుల చొరవతో భవిత కేంద్రాలకు పంపిస్తారు.
- అలాకాకుండా తీవ్ర, అతి తీవ్ర (సివియర్, ప్రొఫౌండ్) వైకల్యాలతో బాధపడే బుద్ధి మాంధ్యం కలిగిన చిన్నారులకు ఇంటి వద్దనే తర్ఫీదు ఇస్తారు. వీరికి వారంతంలో ఎలా చేసుకోవాలి, వారికి ఏ విధంగా మెప్పిస్తే బాగుంటుంది అనేవి వారి తల్లిదండ్రులకు కూడా నేర్పించి చేయమంటారు.


నరాల బలహీనత చిన్నారులకు ఇలా శిక్షణ

జిల్లాలో ఇదీ పరిస్థితి

జిల్లాలో మొత్తం 34 మండలాలు ఉంటే, అందులో 12 చోట్ల భవిత కేంద్రాలు ఉన్నాయి. కురుపాం, పార్వతీపురం, బొబ్బిలి, సాలూ రు, రామభద్రపురం, గజపతినగరం, బొండపల్లి, ఎస్.కోట, కొత్తవలస, గరివిడి, నెలిమర్ల, డెంకాడ మండల కేంద్రాల్లో ఉన్నాయి. ఇవన్నీ పూర్తిస్థాయిలో పక్కా భవనాలున్న కేంద్రాలు. మిగిలిన 22 చోట్ల నాన్ భవిత కేంద్రాలుగా ప్రభుత్వం గుర్తించింది. అంటే ఇవి ఆయా మండల కేంద్రాల్లో ఉన్న ఎమ్మార్సీ భవనాల్లోనో, మరే ఇతర ప్రభుత్వ భవనాల్లోనో కొనసాగుతున్నాయి. 2016-17 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 604 మందిని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలుగా గుర్తించారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 594 మంది ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించారు. పిల్లల సమస్యను బట్టి చికిత్స అందించే ఆయా కేంద్రాల్లో వారికి శిక్షణ అందిస్తున్నారు.


దివ్యాంగులకు ఫిజియోథెరపీ నిర్వహిస్తున్న దృశ్యం

శిక్షణ ఇలా..

ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఎప్పుడు ఏఏ శిక్షణలు ఇస్తారు... వారికి ప్రభుత్వం కల్పించే సదుపా యాలు ఏమిటి.. అనే విషయాలు పరిశీలిస్తే..

- ప్రతీ వారంలో ఒక రోజు చలన వైకల్య సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఫిజియోథెరపి ద్వారా శిక్షణ ఇస్తారు.
- వినికిడి లోపం, అంధత్వం, అతి తక్కువ లోపం, తక్కువ లోపం, తదితర లోపాలు ఉన్న చిన్నారులకు సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతి రోజూ సేవలందిస్తారు.
- భవిత కేంద్రాలకు వచ్చిన పిల్లలకు రవాణా భత్యం కింద నెలకు రూ.300 ప్రభుత్వం ఇస్తుంది. అలాకాకుండా తమంతట తాము రాలేని పరిస్థితుల్లో ఉన్న చిన్నారులను తీసుకువచ్చిన వారికి ఎస్కార్ట్ అలవెన్స్ కింద రూ.250 ప్రభుత్వమే అందిస్తోంది.
- భవిత కేంద్రాలకు వచ్చిన చిన్నారులు తమంతట తామే దినచర్య కార్యక్రమాలు చేసుకొనేలా ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యా యులచే శిక్షణ ఇప్పిస్తారు.

పరిశీలన శక్తి పెరిగేలా...



ప్రత్యేకావసరాల గల పిల్లల్లో పరిశీలన శక్తి మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం అందిస్తున్నకిట్లతో రకరకాల ఆకారాలు, చిన్న చిన్న వస్తువులు రూపొందించి విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెంపొందిస్తున్నాం. ఆంగ్లం, తెలుగులో చిన్నచిన్న పదాలు వచ్చేలా పజిల్స్ చేయడం, అంకెలు, చిన్నచిన్న లెక్కలు చేసుకునేలా యాక్టివిటీ కార్డుల ద్వారా చైతన్యం కల్పిస్తున్నాం. శరీర భాగాల ప్లాస్టిక్ బొమ్మలను చూపించి సులభంగా గుర్తించేలా చేస్తున్నాం. ప్రత్యేకావసరాల గల పిల్లల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తున్నాం.

- కొల్లి ఈశ్వరరావు, భవిత కేంద్ర నిర్వాహకుడు, రామభద్రపురం

● కాలం చెల్లిన బస్సులు నడుపుతున్న కొన్ని విద్యా సంస్థలు
● అధ్వానంగా రహదారులు...
● నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

భద్రమెంత?


భోగాపురం సమీపంలో ప్రమాదానికి గురైన స్కూల్ బస్సు (ఫైల్)

విజయనగరం-(ఆంధ్రజ్యోతి)

జిల్లాలో తరచూ స్కూల్ బస్సు ప్రమాదాలు జరుగుతున్నాయి. వివిధ శాఖల అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల ప్రైవేటు పాఠశాలల, కళాశాలల బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయి. కొన్ని విద్యా సంస్థల యాజమానులు కాలం చెల్లిన బస్సులను నడుపుతుండడం ఒక కారణమైతే, రహదారుల అభివృద్ధి సమయంలో రోడ్డు ఎత్తుకు అనుగుణంగా ఇరువైపులా బెర్మలు వేయకపోవడంతో చాలా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నారు. ఇలాంటి ఘటనే ఈ మధ్యకాలంలో భోగాపురం సమీపంలో జరిగింది. ఇందులో సుమారు 20మంది విద్యార్థులకు గాయాలు అయిన సంగతి విదితమే. ముఖ్యంగా వర్షాకాలంలో ఇటువంటి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. గ్రామాలకు వెళ్లే రహదారులు చిన్నవి కావడం, వర్షాలతో రోడ్లు బురదమయంగా మారడం వల్ల స్కూల్, కళాశాల బస్సులు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా మట్టి/కంకర వేయాలి. బస్సు ఎడ్జ్‌లో వెళ్లేటప్పుడు ప్రమాదానికి గురికాకుండా ఇవి కొంత వరకూ ఉపయోగపడతాయి. రోడ్ల నిర్మాణ సమయంలో కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. వీటితోపాటు కొన్ని విద్యా సంస్థలు కాలం చెల్లిన బస్సులను ఇప్పటికీ వినియోగిస్తున్నాయి. దీనివల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్టు నిపుణులు చెబుతున్నారు. ఆర్టీఏ అధికారులు ఇటువంటి బస్సులపై తరచూ పర్యవేక్షణ చేస్తున్నా ఫిట్‌నెస్ లేనివాటిపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఫిట్‌నెస్ లేని బస్సులు తిరగనీయకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

నిబంధనలు పాటించకుంటే కేసులు

నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే కేసులు నమోదు చేస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థలకు సంబంధించి 711 బస్సులు ఉన్నాయి.. నిబంధనలు పాటించని 23 బస్సులపై కేసులు నమోదు చేశాం. ఫిట్‌నెస్‌కు సంబంధించి ప్రతి ఏటా పరీక్ష నిర్వహిస్తున్నాం. ఈ ఏడాది 39 బస్సులకు ఇంకా ఫిట్‌నెస్ ప్రక్రియ పూర్తికాలేదు.. అత్యవసర ద్వారం తప్పకు బస్సులో ఉండాలి. దీని గురించి విద్యార్థులకు వివరించాలి. అద్దాల గురించి అవగాహన కల్పించాలి. ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉంచాలి. వర్షాకాలంలో వీలైతే కొత్త టైర్లు, గ్రిప్ ఉన్న టైర్లు ఉపయోగించాలి. ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నాం. నిబంధనలు పాటించని వాహనాలపై చర్యలు తీసుకుంటున్నాం.

- భువనగిరి కృష్ణవేణి, ఉప రవాణా కమిషనర్, విజయనగరం


స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న రవాణాశాఖ అధికారులు (ఫైల్)


ఎడ్జి కొట్టుకుపోవటంతో ప్రమాదకరంగా మారిన రోడ్డు

తీసుకోవలసిన జాగ్రత్తలు..

- రోడ్లను తరచూ సంబంధిత (ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్) అధికారులు పర్యవేక్షణ చేయాలి. పట్టణ ప్రాంతాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ పర్యటిస్తూ ఉండాలి.
- కొత్తగా ఏర్పాటు చేసే రోడ్డు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే పక్కన ఉన్న మట్టి కిందికి దిగిపోవడం వల్ల బస్సు ఆయా అంచుల్లో దిగి ఒరిగిపోయి ప్రమాదం ఉంది.
- రోడ్డు సమపాళ్లల్లో నిర్మించాలి.
- ట్రాఫిక్‌ను బట్టి రోడ్డు విస్తరణ చేపట్టాలి.
- ఒక్కోసారి విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ బస్సుల్లో ప్రయాణిస్తే లోపాలు గుర్తించవచ్చు. తద్వారా పేరెంట్స్ సమావేశంలో బస్సుల కండిషన్ గురించి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాలి.
- ఇలా ప్రయాణించడం వల్ల భద్రతా పరంగా కాకుండా డ్రైవర్లు, ఇతర సిబ్బంది పరిస్థితి గమనించే అవకాశం ఉంటుంది
- డ్రైవర్‌కు కనీసం ఐదేళ్ల అనుభవం ఉండాలి. మద్యం సేవించని డ్రైవర్లను ఆయా కళాశాల, స్కూల్ యాజమాన్యాలు నియమించాలి. కంటి పరీక్షలు కూడా తరచూ చేయించాలి.
- బస్సు రివర్స్ చేసే సందర్భంలో పిల్లలను వెనుక ఉంచకుండా సహాయక సిబ్బంది పర్యవేక్షణ చేయాలి.
- స్కూల్ విడిచిపెట్టిన తర్వాత బస్సు ఎక్కించడం, సంబంధిత స్థలం వచ్చేటప్పుడు విద్యార్థిని దించడం సిబ్బంది చేపట్టాలి.
- 60 ఏళ్లు పై బడిన డ్రైవర్లను కొనసాగించడానికి వీలు లేదన్న నిబంధనను పాటించాలి.
- ట్రాఫిక్ పోలీసులు కూడా నిత్యం ఈ బస్సులపై పర్యవేక్షణ చేయాలి.

పాలు+పసుపు = ఆరోగ్యం

(శృంగవరపుకోట రూరల్)

ఇదేంటి రోజూ తాగే పాలల్లో పసుపు వేసుకోమంటున్నారు. మనం చేసుకునే వంటల్లో కదా పసుపు వేసుకుంటాం. ఎవరైన తాగే పాలలో కూడా పసుపు వేసుకుంటారా అని అనిపిస్తుందా... మీరు విన్నది నిజమే. చాలామంది రాత్రులు పడుకునే ముందు ఏంచెక్కా వేడిపాలు ఒక గ్లాసు తాగి హాయిగా నిద్రపోతారు. దీనివల్ల ఎంతో ఉపయోగం. తాగే పాలల్లో ఒక టీస్పూన్ పసుపు వేసుకుంటే మీకు మరిన్ని ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉన్నాయి. ● గోరు వెచ్చనిపాలలో ఒక టీ స్పూన్ నాణ్యమైన పసుపు వేసుకొని తాగితే మనలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వీటిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు అధికంగా ఉన్నాయి. దీనివల్ల మనకు రోగాల నుంచి రక్షణ పొందవచ్చు. ● జ్వరం, జలుబు, దగ్గు తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ల బెడద తగ్గుతుంది. ● ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారికి ఇది చక్కటి ఉపశమనం కల్గిస్తుంది. ఆస్త మా ఉన్నవారికి మరీ మంచిది. ● మీకు కఫం అధికంగా ఉందా పసుపు కలుపుకున్న పాలుసేవిస్తే కఫంతోపాటు జలుబు తగ్గుతుంది. ● నిద్రలేమి సమస్యతో బాధపడేవారికి ఇది ఔషధంలా పని చేస్తుంది. పసుపు కలిపిన పాలు తాగితే చక్కటి నిద్ర మీ సొంతం. ● మహిళలకు రుతుసమయంలో వచ్చే కడుపునొప్పి, అధిక రక్తశ్రావం, సమస్యల నుంచి దీని ద్వారా ఉపశమనం లభిస్తుంది. ● మనం తిన్న ఆహారం తేలిగ్గా జీర్ణం కావడంతోపాటు గ్యాస్, అసిడిటి, పేగుల్లో ఉండే వ్యర్థక్రీములు చనిపోతాయి.



వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది



మనం తాగే పాలలో కొంచెం పసుపు కలుపుకొని తాగడం వల్ల చాలవరకు వ్యాధులను నియంత్రించుకోవచ్చు. ముఖ్యంగా జీవక్రియ మెరుగుపడుతుంది. చర్మసంబంధిత వ్యాధులు తగ్గుతాయి. మరి ముఖ్యంగా సీజనల్ వ్యాధులు దరిచేరవు.

- మోపాడ జగదీష్, వైద్యాధికారి, కొట్టాం పీహెచ్‌సీ

19 మందికి... ఐదుగురే!

● విజయనగరం మార్కెట్ యార్డులో సిబ్బంది కొరత ● పెరిగిన పనిభారం
● లక్ష్యసాధనలో వెనుకంజ



విజయనగరం రూరల్: జిల్లా కేంద్రంలోని వ్యవసాయశాఖ మార్కెట్ కమిటీకి పుష్కలంగా ఆదాయ వనరులు ఉన్నా సిబ్బంది కొరతతో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలు వసూలు కావడం లేదు. 19మందికి గాను ఐదుగురే విధులు నిర్వహిస్తున్నారు. 14 పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల ఉన్న సిబ్బంది పనిభారంతో సతమతమవుతున్నారు. దీనివల్ల రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందించలేకపోతున్నారు. ఈవిషయం సంబంధిత అధికారులకు తెలిసినా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.

ఆదాయం భేష్...

జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో 1990లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేశారు. యార్డుకు సొంత భవనం ఉంది. దీని పరిధిలో ఏడు గోదాములు ఉన్నాయి. మార్కెట్‌యార్డులోనే నాలుగు గోదాములు, చిల్లపేటలో రెండు మామిడి మార్కెట్ గోదాములు, నెల్లిమర్ల-మిమ్స్ ఆసుపత్రిని ఆనుకుని ఒక గోదాము ఉంది. వీటినిల్వ సామర్థ్యం 18మెట్రిక్ టన్నులు. వీటి ద్వారా ప్రతి ఏడాది యార్డుకు రూ.7.39 లక్షలు అద్దె రూపంలో ఆదాయం వస్తోంది.

సిబ్బంది కొరత...

మార్కెట్‌యార్డు కార్యాలయంలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. 19 పోస్టులకు గాను కేవలం ఐదుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. టైపిస్టు ఒకరు, జేఎంఎస్ ఇద్దరు, అటెండర్లు ఇద్దరు, వాచ్‌మెన్లు ముగ్గురు, గ్రౌండ్ సిబ్బంది ముగ్గురు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చెక్‌పోస్టు వద్ద పూర్తిస్థాయిలో విధులు నిర్వహణ కష్టంగా మారింది. ఉన్న సిబ్బందినే చెక్‌పోస్టు వద్ద ఉంచడంతో పాటు కార్యాలయ పనులు కూడా చేయిస్తున్నారు. దీంతో పనిభారంతో వారు సతమతమవుతున్నారు.


మార్కెట్ యార్డులో నిర్మాణంలో ఉన్న గోదాము

శతశాతం వసూలు కాని లక్ష్యాలు

వ్యవసాయ మార్కెట్‌కమిటీలో సిబ్బంది కొరత వల్ల శతశాతం పన్నులు వసూలు కావడం లేదు. 2012-13 సంవత్సరానికి రూ.1.44 కోట్లు లక్ష్యం కాగా, రూ.1.26కోట్లు మాత్రమే వసూలయ్యాయి. అలాగే 2013-14 సంవత్సరానికి రూ.1.30లక్షలు కాగా, రూ.1.21కోట్లు, 2014-15 సంవత్సరానికి రూ.1.45 కోట్లు కాగా, రూ.1.56కోట్లు, 2015-16 సంవత్సరానికి రూ.1.45 కోట్లకు రూ.1.33కోట్లు, 2016-17 సంవత్సరానికి రూ.1.89కోట్లు కాగా, రూ.1.67 కోట్లు వసూలైంది. 2014-15 సంవత్సరంలో మాత్రం లక్ష్యాన్ని సాధించారు.

సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నాం



మార్కెట్ యార్డు కార్యాలయంలో సిబ్బంది కొరత ఉంది. ఉన్న సిబ్బందిపై పనిభారం ఎక్కువ. ప్రభుత్వం ఇస్తున్న లక్ష్య సాధనకు కృషి చేస్తున్నాం. పాలకవర్గం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది. సిబ్బంది కొరత విషయమై ప్రభుత్వం దృష్టికి తసుకువెళ్లాం.

- శకుంతల, మార్కెట్ కమిటీ కార్యదర్శి, విజయనగరం

రైతుబజారు ఆధునికీకరణపై దృష్టి

● మార్కెటింగ్ శాఖ ఏడీ శ్రీనివాస్

విజయనగరం రూరల్: జిల్లాలోని ఆరు రైతుబజార్లు ఆధునికీకరణపై ప్రత్యేకదృష్టి సారించామని మార్కెటింగ్ శాఖ ఏడీ శ్రీనివాస్ తెలిపారు. పూర్తిస్థాయి ఆధునీకరణకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలోని విజయనగరంలో మూడు, పార్వతీపురం, ఎస్.కోట, చీపురుపల్లిల్లో ఒక్కొక్కటి చొప్పున రైతుబజార్లు ఉన్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలోని దాసన్నపేట రైతు బజారులో 40మంది రైతులు, ఆర్అండ్‌బీలో 88మంది, ఎంఆర్‌హెచ్ఎస్‌లో 50 మంది, ఎస్.కోటలో 24మంది, పార్వతీపురంలో 40మంది, చీపురుపల్లిలో 48మంది రైతులకు కార్డులు, స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. స్టాల్స్ పొందిన ప్రతి రైతు తన సొంత పొలంలో కూరగాయలు పండించి బజారులో విక్రయించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. బినామీ రైతులు లేకుండా చూసుకుంటున్నామని తెలిపారు. రైతుబజారుల్లో ఇటీవల పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు డిజిటల్ స్క్రీన్స్, సీసీ కెమెరాలు, రైతులకు మరుగుదొడ్లు, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించడానికి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని చెప్పారు. రైతుబజార్లలో ఏమైనా ఇబ్బందులు ఉంటే 73631154727 నెంబరుకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

31న స్వచ్ఛతాన్ కార్యక్రమంపై పోటీలు

కలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా ఈనెల 31న స్వచ్ఛతాన్ కార్యక్రమంపై పోటీలు నిర్వహించనున్నామని కలెక్టర్ వివేక్‌యాదవ్ తెలిపారు. ఈకార్యక్రమం ద్వారా స్వచ్ఛ భారత్ మిషన్ అమల్లో ఇబ్బందులు, పరిష్కారం చూపడం, నూతన పద్ధతులు, ఆలోచనలు అందించేందుకు ఈ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. పాఠశాల, కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, నిపుణులను గ్రూపులుగా ఏర్పాటుచేసి పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. నూతన ఆలోచనలు అందించేవారికి ప్రత్యేక బహుమతులు ఉంటాయన్నారు. ఈ పోటీలలో అన్ని వయస్సుల వారు హాజరుకావచ్చని తెలిపారు. వివరాలకు హెచ్‌టిటి పిఎస్:/ఐఎన్ఎన్ఓబిఎటి ఈ.వై జివోవి.ఇ వెబ్‌సైట్‌ను చూడాలన్నారు. ఆగస్టు 31లోగా దరఖాస్తులు అందించాలని, మరిన్ని వివరాలకు 9100120701, 9100120704 నంబర్లను సంప్రదించాలని కోరారు.

డిజిటల్ తరగతులతో మెరుగైన విద్య

● డిప్యూటీ డీఈవో లింగేశ్వరరెడ్డి

నెల్లిమర్ల: విద్యార్థులకు డిజిటల్ తరగతులతో మెరుగైన విద్యను అందించాలని డిప్యూటీ డీఈవో లింగేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్థానిక బాలికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు డిజిటల్ తరగతుల ద్వారా మెరుగైన విద్యను అందించాలన్నారు. సాంకేతిక రంగంలో మార్పుల కనుగుణంగా ప్రాధాన్యంతో కూడిన డిజిటల్ తరగతులు నిర్వహించాలని సూచించారు. సాంకేతిక పరంగా విద్యార్థులు రాణించడానికి ప్రభుత్వం డిజిటల్ విద్యను ప్రవేశ పెట్టిందని తెలిపారు. ఉపాధ్యాయులు సబ్జెక్టులను డిజిటల్ పద్ధతిలో బోధిస్తే విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని చెప్పారు. ప్రసార సాధనాలను ఉపయోగించి ప్రాథమిక స్థాయి నుంచి సాంకేతిక విద్య అభ్యసించినపుడే విద్యార్థులు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధిస్తారని అన్నారు. సాంకేతిక రంగంలో విద్యార్థులు ప్రావీణ్యం పొందడానికి డిజిటల్ తరగతులు సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి అంబళ్ల కృష్ణారావు, ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ నారాయణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో

సమాచారం

ఫైరింగ్ రేంజ్ శిక్షణ కేంద్రానికి నేడు శంకుస్థాపన

విజయనగరం క్రైం: జిల్లాలోని నెల్లిమర్ల మండలం డీటీసీ సమీపంలో ఫైరింగ్ రేంజ్ శిక్షణ కేంద్రానికి మంగళవారం ఉదయం 7.30గంటలకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజశిఖామణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి కలెక్టర్ వివేక్‌యాదవ్‌తో పాటు విశాఖ రేంజ్ డిఐజీ సీహెచ్ శ్రీకాంత్, ఎస్పీ జి.పాలరాజు, బదిలీపై వెళ్లిన ఎస్పీ ఎల్‌కేవీ రంగారావులు హాజరవుతారన్నారు. కార్యక్రమానికి పోలీసు అధికారులు, శిక్షణ కళాశాల అధికారులు, సిబ్బంది హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లిమర్ల: ఉపాక వేతనాలు, పింఛన్లకు బ్రాహ్మణ విద్యార్థులు, వృద్ధులు దరఖాస్తులు చేసుకోవాలని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయకర్త కాళ్లకూరి వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఆయన నెల్లిమర్లలో విలేఖరులతో మాట్లాడారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా కాశ్యప పథకం కింద పింఛన్లు అందజేయనున్నామన్నారు. 60 సంవత్సరాలు నిండిన వృద్ధ బ్రాహ్మణులు పింఛను మంజూరుకు అక్టోబరు నెలాఖరు నాటికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే భారతీ విద్యా పథకం కింద బ్రాహ్మణ విద్యార్థులు ఉపకార వేతనాలకు సెప్టెంబరు నెలాఖరు లోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. వివరాలకు 9603987449 నంబరును సంప్రదించాలని వేణుగోపాల్ కోరారు.

బాడీ బిల్డర్స్ సంఘ జిల్లా కార్యవర్గం ఏర్పాటు

దాసన్నపేట: జిల్లా కేంద్రంలో క్రీడా అకాడమీ ఏర్పాటు చేయాలని బాడీబిల్డర్స్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి శంకరరావు, కోరాడ శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జిల్లా బాడీబిల్డర్స్ సంఘం జనరల్ బాడీ సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్ష, కార్యదర్శులుగా రెడ్డి శంకరరావు, కోరాడ శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో క్రీడా అకాడమీ ఏర్పాటు చేయడంతో పాటు కోడిరామ్మూర్తి జయంతి సందర్భంగా క్రీడోత్సవాలు నిర్వహించాలని కోరారు. జిల్లాలో బాడీబిల్డింగ్ క్రీడాకారులు ఉన్నారన్నారు. వారికి సరైన ప్రోత్సాహం ఇస్తే జిల్లాకీర్తిని రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకువెళతారని తెలిపారు. ప్రభుత్వం ఆదిశగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపికైన వారిని సంఘ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

రోడ్డు పనుల్లో.. నాణ్యతకు తూట్లు!

● కొరవడిన ఆర్‌అండ్‌బీ అధికారుల పర్యవేక్షణ ● కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన టీడీపీ నాయకులు


నాసిరకంగా రోడ్డు నిర్మాణం

బొబ్బిలి: పట్టణంలోని ప్రధాన రహదారి నుంచి కేజీబీవీ పాఠశాలకు వేస్తున్న సిమెంట్ రహదారుల పనులు నిబంధనలు పాటించడం లేదు. రూ.46లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న పనుల్లో నాణ్యత కొరవడింది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదారులు ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నారు. మట్టితో కూడిన ఇసుకను వినియోగిస్తున్నారు. ఈపనులకు ఇసుక మిశ్రమాన్ని కలిపే యంత్రాలు వినియోగించడం లేదు. 250మీటర్ల పొడవున 7అంగుళాల మందంతో రోడ్డు ఏర్పాటు చేయాల్సి ఉంది. గుర్తింపు పొందిన క్వారీ నుంచి ఇసుక, రాయి తేవాల్సి ఉన్నప్పటికీ స్థానికంగా ఉన్న క్వారీల నుంచి తెచ్చి వినియోగిస్తున్నారు. పనుల్లో నాణ్యత లోపాలు కనిపిస్తున్నా ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఓ మంత్రికి సమీప బంధువు ఈ పనులు చేపడుతుండడంతో అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. దీనిపై స్థానిక టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తూముల భాస్కరరావు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి చేస్తున్న పనుల్లో నాణ్యత లోపాల వల్ల కొద్ది రోజులకే బీటలు వారే అవకాశం ఉంది. ఇకనైనా ఉన్నతాధికారులు సీసీ రోడ్డు నిర్మాణంపై దృష్టిసారించి ప్రజాధనం వృథా కాకుండా చూడాల్సివుంది.

India's largest trade partner?

Current Affairs & GK

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh

A. Ravi Prakash Reddy
Senior Faculty



5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017

FOR ALL COMPETITIVE EXAMS

3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation on Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

			16) 5	22) 1	28) 3
			17) 1	23) 3	29) 1
1) 2	6) 1	11) 1	18) 1	24) 1	30) 2
2) 1	7) 3	12) 4	19) 1	25) 4	31) 2
3) 5	8) 5	13) 3	20) 2	26) 5	32) 5
4) 3	9) 2	14) 1	21) 2	27) 2	33) 4
5) 1	10) 1	15) 1			

ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

● కంటెంట్ ఆడిటర్
ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

● సీనియర్ మానిటర్
ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

● మానిటర్
ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బీఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?


విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు
2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω
3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3
4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω
5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఏసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు
6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు
7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్
8. 1 KWH విలువ =
ఎ) 36 x 10^5 J బి) 36 x 10^5 ev
సి) 36 x 10^6 J డి) 36 x 10^3 J
9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω. అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8
10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C
11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్
12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన
13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ
14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు
15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం తక్కువ
16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం
17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^4 T బి) 10^3 T సి) 10^2 T డి) 10T
18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు
19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది
20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టీమీటరు డి) ఓం మీటరు
21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$
22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.
23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2
24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.
26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం
27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు
28. 100 w, 200V బల్బు నిరోధం -------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω
29. మానవుని నిరోధం సుమారు --------
ఎ) 10^2 Ω బి) 10^4 Ω సి) 10^5 Ω డి) 10^6 Ω
30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు
31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω
32. శక్మాంతరాన్ని -------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్
33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్
34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం
35. టెలిగ్రాఫ్‌లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి
36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్
37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు
38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం
39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో
40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం
41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ
42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$
43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ
44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v
45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను
46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$
47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్
48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది
49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన -------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు
50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబీబీఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమి) + పీహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబీబీఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పీహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబీబీఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పీహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పీహెచ్‌డీ ప్రోగ్రామ్**‌నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బీఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జీఆర్ఇ/ సీఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

430 ఎకరాల్లో జీడి తోటల పెంపకం

గుమ్మలక్ష్మీపురం: మండలంలో ఈ ఏడాది 430 ఎకరాల్లో జీడి తోటల పెంపకానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆసక్తి గల రైతులను తోటల పెంపకానికి ఎంపిక చేశారు. పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లక్ష్మీశ ఆదేశాల మేరకు జీడి తోటల పెంపకానికి ప్రాధాన్యత కల్పిస్తున్నారు. ఈ తోటల పెంపక పర్యవేక్షణను ఉపాధి హామీ పథకం, వెలుగు సిబ్బందికి అప్పగించారు. మండలంలోని 11 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో కాయగూరల పెంపకాన్ని చేపడుతున్నారు. వెలుగు, ఐటీడీఏ హార్టీకల్చర్ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఇదిలాఉండగా మండలంలోని 21 పంచాయతీ కేంద్రాల్లో శ్మశానాల్లో షెడ్లు, ప్రహరీలు, ఇతర వసతులు మంజూరయ్యాయి. ఈ పనులు చేపట్టవలసి ఉంది.

మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయండి

చినమేరంగి (జియ్యమ్మవలస): సెప్టెంబర్ 1న విజయవాడలో ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అమరాపు సూర్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం దీనికి సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ సంఘం కార్యదర్శి పూడి అశోక్‌కుమార్, సహాయ కార్యదర్శి జి.మురళీకృష్ణ, మహిళా ఉపాధ్యక్షురాలు టి.వసంతకుమారి, సీపీఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గోడపత్రిక విడుదల చేస్తున్న అధ్యక్షుడు సూర్యనారాయణ,

వెనుకబడిన వారిని ప్రోత్సాహించండి

గరుగుబిల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో వెనుకబడిన వారికి ప్రోత్సాహం కల్పించాలని రాష్ట్ర డైరెక్టర్ ఎంవీ రాజ్యలక్ష్మి సూచించారు. సోమవారం ఎమ్మార్సీ భవనంలో మండల విద్యాశాఖాధికారి, ప్రాథమిక స్థాయి ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమికస్థాయి నుంచే భాషా అభ్యాసనపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. 3,5 తరగతులకు సంబంధించి తెలుగు, లెక్కలు, పరిసరాల విజ్ఞానంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో, ఉపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన ఎంఈవో, ఉపాధ్యాయులు

కౌలు రైతులకు రుణాలు ఇవ్వండి

సీతానగరం: మండలంలోని కౌలు రైతులకు పంట రుణాల కింద రూ. 6 కోట్లు అందజేయాలని వ్యవసాయాధికారి ఎం.ఉమామహేశ్వరనాయుడు బ్యాంకు అధికారులను కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అప్పారావు అధ్యక్షతన బ్యాంకు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలో 900 మంది కౌలు రైతులను గుర్తించినట్టు చెప్పారు. ఆ రైతులకు మండల పరిధిలోని బ్యాంకులు విధిగా పంట రుణాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు, పీఏసీఎస్ కార్యదర్శులు, ఎంపీఈవోలు, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏవో ఉమామహేశ్వరనాయుడు

ఎమ్మార్ టీకాపై అవగాహన పెంచుకోండి

గరుగుబిల్లి: చిన్నారులు వ్యాధులబారిన పడకుండా వేస్తున్న టీకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎంపీహెచ్ఈవో బొతస శ్రీరాములునాయుడు అన్నారు. సోమవారం రావుపల్లి, కొత్తపల్లి, ఉల్లిభద్ర, మరుపెంట గ్రామాల్లో టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో 20 అంగన్‌వాడీ కేంద్రాల్లో వేయాల్సి ఉందన్నారు. మొత్తంపై 5,365 మందికి గాను 4,776 మందికి ఇప్పటివరకు టీకాలు వేసినట్టు చెప్పారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

తోటపల్లి (గరుగుబిల్లి): సేంద్రియ విధానాలతో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నామని తోటపల్లి జట్టు స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ డొల్లు పారినాయుడు అన్నారు. సోమవారం తోటపల్లి జట్టు ప్రకృతి ఆదిదేవో భవన సముదాయంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక దిగుబడులు సాధించే శ్రీవరి సాగును ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. గ్రామాల్లో రైతుల నుంచి భూములను లీజుకు తీసుకుని పంటలు వేయించేలా ప్రణాళికలు రూపొందంచామన్నారు. మెట్ట పొలాల్లో బహుళ పంటలను గిరిజన ప్రాంతాల్లో అమలుకు దృష్టి సారిస్తున్నామన్నారు. ఆర్థికంగా ఎదిగేందుకు 8 నుంచి 10 రకాల పంటలను వేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంకేఎస్‌పీ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ మార్కొండ నూకంనాయుడు, సీఈవో మర్రాపు శ్రీనివాసరావు, క్లస్టర్ ప్రతినిధి జి.అన్నపూర్ణమ్మ, మురళీమోహన్, గౌరీశంకరరావు, ప్రభోద్, రైతులు పాల్గొన్నారు.



వరుసల్లో ఉడుస్తున్న దృశ్యం



డ్రమ్ సీడర్ ద్వారా నాట్లు వేయిస్తున్న దృశ్యం

ఏదైనా ఉంటే కలెక్టర్‌కు చెప్పుకోండి

- ఎంపీడీవో సమాధానం
- ప్రజాప్రతినిధుల ఆగ్రహం

జియ్యమ్మవలస: ఇన్‌చార్జి ఎంపీడీవో శ్యామ్ సుందర్ తీరు నిరుద్యోగులకు ఆగ్రహం తెప్పించింది. సోమవారం లోన్ లబ్ధిదారుల ఎంపికకు చివరి రోజు కావడంతో ఉదయాన్నే ఎంపీపీ దత్తి కామేశ్వరి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నిరుద్యోగ లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. మధ్యాహ్నం 12.30 గంటలైనా ఇన్‌చార్జి ఎంపీడీవో శ్యామ్‌సుందర్ రాకపోవడంతో ప్రజాప్రతినిధులు ఫోన్ చేసి రమ్మన్నారు. ఐటీడీఏలో పీవో డాక్టర్ లక్ష్మీశతో సమావేశం ఉందని, అది అయిన తరువాత వస్తానని చెప్పారు. మళ్లీ ఫోన్ చేసి రమ్మని ఎంపీపీ కామేశ్వరి నిలదీస్తే మధ్యాహ్నం 2.30 గంటలకు వచ్చిన ఇన్‌చార్జి కాసేపు మాట్లాడి అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయంలో ఐటీడీఏ పీవో వీడియో కాన్ఫరెన్స్‌కు వెళ్లిపోయారు. ఈ రోజే చివరి రోజైతే పట్టించుకోవడం లేదని ఎంపీడీవోను లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు నిలదీశారు. ఈ మండలం ఒక్కటే కాదని, రెండు మండలాలకు పనిచేయాలని, ఐటీడీఏ పీవోతో వీడియో కాన్ఫరెన్స్ అయ్యాక వస్తాను, అంతవరకు ఆగండి లేదంటే కలెక్టర్‌కు చెప్పుకోండని సమాధానం చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. సాయంత్రం 6 గంటలైనా వీడియో కాన్ఫరెన్స్ నుంచి రాకపోవడంతో లబ్ధిదారులు వీడియో కాన్ఫరెన్స్ గది బయట ఉండి ఎంపీడీవోను పిలిచి నిలదీశారు. ఆన్‌లైన్ చేశాకే వెళ్తాను అని చెప్పి, సమయం ఉంది కదా అని వెళ్లిపోయారు. ఎప్పుడూ కంప్యూటర్ వర్క్ చేస్తున్న ఆఫీసు సబార్డినేట్ ఎల్.రవికాంత్ భోజనానికి వెళ్లిపోయి సెల్ స్విచ్ఛాఫ్ చేసి రాలేదు. దీంతో రాత్రి వరకు ఆఫీసులోనే ఉండి ఎంపీపీ దత్తి కామేశ్వరి, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.



ఎంపీడీవోను నిలదీస్తున్న బాధితులు, ప్రజాప్రతినిధులు

పేదలకు అన్న దానం

పార్వతీపురం టౌన్: పట్టణంలోని శ్రీసీతా రామస్వామి ఆలయంలో సోమవారం గుడ్ల సాంబ మూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా పార్వతీపురం క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యుడు బోటు రామకృష్ణ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు.



అన్నదానం చేస్తున్న దృశ్యం

పేదలకు వరం బీమా

కొమరాడ: ఇంటి పెద్ద దిక్కు చనిపోతే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీ ఎస్.పావని అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ బీమా చెల్లింపుల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు కె.మల్లిబాబు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం

కురుపాం: గర్భిణిలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యకరమైన బిడ్డలను కనాలని జడ్పీటీసీ సభ్యురాలు శెట్టి పద్మావతి సూచించారు. సోమవారం కురుపాం అంగన్‌వాడీ కేంద్రం-3లో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణిలకు జడ్పీటీసీ శెట్టి పద్మావతి, సర్పంచ్ పువ్వల పద్మావతి గర్భిణిలను ఆశీర్వదించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది సూచనలు పాటించాలన్నారు.

సీఆర్ఐఎస్ సర్వే వేగవంతం చేయండి

కొమరాడ: గ్రామాల్లో సీఆర్ఐఎస్ సర్వేను వేగవంతం చేయాలని ఎంపీడీవో కోట విజయలక్ష్మి సూచించారు. సోమవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని గృహాలన్నింటినీ పీఆర్ఐఎస్ సర్వే ద్వారా వివరాలను నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో నిర్మాణం పూర్తయిన కాలువలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరుణంలో జ్వరాలు, డయేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో ఈవోపీఆర్‌డీ కేకేకే వర్మ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయలక్ష్మి

గిరిజన యువతకు శిక్షణ ఇవ్వండి

గుమ్మలక్ష్మీపురం: ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన యువతకు ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, తదితర సైన్యంలో చేరడానికి ప్రభుత్వం ఉచిత శిక్షణ ఇవ్వాలని ఆదివాసీ చైతన్య సేవాసంస్థ అధ్యక్షుడు ఆరిక సూర్యనారాయణ ఐటీడీఏ పీవోను కోరారు. ఇటీవల గిరిజన యువత సైన్యం, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐఎస్ఎఫ్‌లో చేరడానికి ఆక్తి చూపుతున్నారన్నారు. వీరికి తగిన శిక్షణ ఇస్తే ఈ ఉద్యోగాలకు అర్హత సా .దించగలరని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గిరిజన యువకుల్లో నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో ఎంపికయ్యే వారి సంఖ్య అతి స్వల్పంగా ఉందని, ఇందుకు వారికి తగిన శిక్షణ లేక పోవడమే కారణమన్నారు. కావున కలెక్టర్, పీవోలు స్పందించి గిరిజన యువతకు ఉచిత శిక్షణ ఇవ్వాలన్నారు.

అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయి

- ఎంపీడీవో విజయలక్ష్మి

కొమరాడ: ఉద్యోగులకు అవార్డులు వచ్చాయంటే మరింత బాధ్యత పెరిగినట్టేనని ఎంపీడీవో కోట విజయలక్ష్మి అన్నారు. ఇటీవల ఉత్తమ అధికారులుగా అవార్డులు పొందిన ఈవోపీఆర్‌డీ కేకేకే వర్మ, గృహ నిర్మాణశాఖ ఏఈ జె.సింహాచలంను మండల పరిషత్ సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ఉత్తమ అధికారులుగా వీరిని ఎంపిక చేయడం హర్షనీయమన్నారు. అంకిత భావంతో పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉం టుందని ఆమె అన్నారు. అవార్డులు మరింత బాధ్య తలు పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఈవోపీఆర్‌డీ వర్మను సన్మానిస్తున్న దృశ్యం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అను కూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అను కూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికవరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికే షన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలు వైన పత్రాలు చేతికి అందుతాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబ డులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారా లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్ధత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజ కీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుం టారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్న నలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహ రించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పద వులు అందుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దు బాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసు కుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుం టారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తు వులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగ స్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధి స్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసం బంధాలు విస్తరిస్తాయి. స్నేహసంబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటి పేజీ తరువాయి

'దోమ'లకు 'తెర'

చేపట్టింది. అప్పట్లో పంపిణీ చేసిన దోమ తెరలు కొన్ని కుటుంబాలకే పరిమితమయ్యాయి. అలా కాకుండా గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికీ దోమ తెరలు అందాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగానే జిల్లాకు 3.80 లక్షలు దోమ తెరలు మంజూరుచేసింది. అవి మరో వారం రోజుల్లో చేరనున్నాయి. వీటిని ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన కుటుంబాలకు, మైదాన ప్రాంతాల్లో మలేరియా ప్రభావం ఉన్న గిరిజన గ్రామాల్లో పంపిణీ చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. మలేరియాను పూర్తిస్థాయిలో నివారించలేకపోయినప్పటికీ దోమ తెరలు పంపిణీ పూర్తిస్థాయిలో చేపడితే దోమల నుంచి గిరిజన ప్రజలను రక్షించగలమనే లక్ష్యంతో అధికా రులు కూడా అడుగులు వేస్తున్నారు. అయితే దోమతెరల పంపిణీతో అధికార యంత్రాంగం చేతులు దులుపుకోకుండా వీటిని వినియోగించడంపై గిరిజను లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవస రం ఉంది. ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాల్లో దోమ తెరల వినియోగం సక్రమంగా జరగడం లేదు. అవగాహన లేక మూలన పడివేస్తున్న సంఘటనలు ఉన్నాయి. కొంతమంది చేపలు పట్టేందుకు వినియో గిస్తున్నారన్న విషయం ఇటీవల ప్రజాప్రతినిధులు, అధికారుల పర్యటనలో బహిర్గతమైంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పూర్తిస్థాయిలో దోమతెరల వినియోగంపై గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించవల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అధికారుల ఆదేశాల మేరకు పంపిణీ

మరో వారం రోజుల్లో దోమతెరలు జిల్లాకు రావడం వాస్తవమే. వాటి పంపిణీని అధికారుల ఆదేశాల మేరకు చేపడతాం. గ్రామాల్లో దోమ తెరల వినియోగంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపడతాం. కలెక్టర్ వివేక్‌యాదవ్, ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ ఆదేశాల మేరకు పంపిణీకి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటాం.

- జి.రవికుమార్‌రెడ్డి, జిల్లా మలేరియా అధికారి

పర్వతారోహకులకు ఘన స్వాగతం

విచ్చేశారు. విజయనగరం రైల్వేస్టేషన్‌లో గిరిజన, మైదాన ప్రాంత నేతలు, క్రీడాభి మానులు వారికి ఆహ్వానం పలికారు. జిల్లా ఖ్యాతిని ఖండాంతరాల్లో చాటారని అభినం దించారు. భవిష్యత్తులో ఎవరెస్టు శిఖరం కూడా అధిరోహించి ప్రపంచ రికార్డు నెలకొల్పాలని ప్రోత్సహించారు. విద్యార్థి ఫెడరేషన్ నాయకుడు పి.భగవాన్, మైదాన ప్రాంత గిరిజన సంఘం విద్యార్థి కన్వీనర్ ఆర్.శశిభూషన్, జిల్లా కార్యదర్శి గేదెల లక్ష్మణ, జిల్లా అధ్యక్షుడు పేకేటి చంద్రరావు, గిరిజన సమాఖ్య టి.అప్పల రాజుదొర, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.సింహాచలం, నేతలు దాసరి సత్యం, పి.రఘు తదితరులు వారిని అభినందించారు.

చేనేతను ఆ'ధరిద్దాం'

ప్రతి సోమవారం ప్రభుత్వ ఉద్యోగి చేనేత దుస్తులు ధరించాలి

ఆదేశాలు జారీ చేసిన కలెక్టరు వివేక్

(కలెక్టరేట్)

నేతన్న పనితనానికి మచ్చుతునకగా.. మన్నికకు మారు పేరుగా ఉన్న చేనేత వస్త్రాన్ని ప్రతి ఒక్కరూ ధరించాలని దేశ ప్రధాని మోదీ సైతం పిలుపుని చ్చారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ వివేక్‌యాదవ్ కూడా చేనేతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రభుత్వ ఉద్యోగులం తా ప్రతి సోమవారం చేనేత వస్త్రాలను ధరించాలని సూచించారు. దీనివల్ల చేనేత కార్మికులకు జీవన భృతి కల్పించడంతో పాటు చేనేత పరిశ్రమ అభివృద్ధి చెందు తుందని భావిస్తున్నారు. చేనేత వస్త్రాలు ధరించడం వల్ల ఒకగూరే ప్రయోజనాలను వివరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామీణ ఉపాధిని పెంచి దేశ ఆర్థిక వ్య వస్థను పటిష్ట పరచవచ్చునని, వస్త్రాలకు కావాల్సిన దారం తయారు చేయాలంటే పత్తి సాగు అవసరమని తద్వారా రైతులను కూడా ప్రోత్సహించినట్లవుతుందని కలెక్టర్ ఆలోచనగా ఉంది. చేనేత వస్త్రాలను ధరిం చడం ద్వారా భారతీయ సాంస్కృతి, సంప్రదాయలను భావి తరాలకు అందజేయవచ్చు. ప్రకృతి సంబంధం కలిగిన ముడి సరుకుతో ప్రాసెసింగ్ చేయడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు. అంతేకాకుండా చేనేత వస్త్రాలు ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. ఈ వస్త్రాల ను వాడటం ద్వారా 32 రకాల ప్రాణంతక రసాయ నాల నుంచి తప్పించుకోవచ్చు. వాతావరణానికి అనుగుణంగా సహజ సిద్ధంగా శరీరం పరిణామలకు ఈ దుస్తులు అనుకూలంగా ఉంటాయి. నైలాన్, పోలి స్టర్, అక్రిలిక్, లైక్ వంటి వస్త్రాలు భూమిలో తొంద రగా కలవవని నిపుణులు చెబుతున్నారు. వాటిని విని యోగించడం ద్వారా పర్యావరణానికి హాని అని తెలి యజేస్తున్నారు. అంతేకాకుండా అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు కూడా చేనేత వస్త్రాలు రక్షణ కవ చంగా నిలుస్తాయట. ఈ అంశాలన్నింటినీ పరిగణన లోకి తీసుకున్న కలెక్టర్ వివేక్ చేనేత వస్త్రాలను ప్రోత్స హించాలని భావించారు. జిల్లాలో సుమారు 30 వేలు మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. వీరంతా కలెక్టరు ఆదేశాల మేరకు చేనేత వస్త్రాలు ధరిస్తే క్షీణిస్తున్న చేనేత రంగం కాస్త బలపడనున్నది.

అందరూ చేనేత వస్త్రాలు ధరించాలి

జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యో గులంతా చేనేత వస్త్రాలు ప్రతి సోమవారం ధరిం చాలి. ఆ వస్త్రాలతో విధులకు హాజరు కావాలి. ఇలా చేయడం వల్ల మిగిలిన వారికి ఆదర్శంగా నిలుస్తారు. చేనేత కార్మికులకు జీవనోపాధి ఉంటుంది. పర్యావ రణాన్నీ పరిరక్షించవచ్చు.

- వివేక్‌యాదవ్, కలెక్టరు

క్రమశిక్షణ ఉన్న పార్టీ టీడీపీ

శిక్షణ శిబిరంలో మంత్రి అయ్యన్న పాత్రుడు

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని క్రమశిక్షణతో కూడిన క్రియాశీల కార్యకర్తలు ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉన్నారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. విజయనగరంలో జరుగుతున్న పార్టీ కార్యకర్తల శిక్షణ శిబిరానికి ఆయన సోమవారం వచ్చారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ 55 లక్షల మంది క్రియాశీల కార్యకర్తలున్న ఏకైక పార్టీ మనదని చెప్పారు. కార్యకర్తలకు పూర్తి స్థాయిలో రాజకీయాల గురించి అవగాహన కల్పిం చేందుకే టీడీపీ ఆవిర్భావం నుంచి శిక్షణ సదస్సులను నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. తాను 25ఏళ్లకే రాజకీయాల్లోకి వచ్చానని, ఎమ్మెల్యే అయ్యేనాటికి కూడా రాజకీయాలపై అవగాహన పెద్దగా లేదన్నారు. ఎన్‌టీఆర్ పిలుపుతో తాను పార్టీలోకి వచ్చినట్లు చెప్పా రు. అలా ఎటువంటి రాజకీయాలు తెలియని 190 మంది ఎమ్మెల్యేలుగా గెలిపించిన చరిత్ర అన్న ఎన్‌టీఆర్‌దని చెప్పారు. ఈ దశలోనే కార్యకర్తలతో పాటు నాయకులకు, ప్రజా ప్రతినిధులకు క్రమశిక్షణ, రాజకీయాలపై మరింత అవగాహన పెంచేందుకు గండిపేటలో తొలిసారిగా శిక్షణ తరగతులను ప్రారంభించిన వ్యక్తి అన్న ఎన్‌టీఆర్ అని చెప్పారు. ఈ ఒరవడిని చంద్రబాబు కొనసాగిస్తూ ఏటా వేలాది మందికి రాజకీయాలపై అవగాహన కల్పిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి, ఎమ్మెల్యే గీత, జిల్లా పార్టీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, శిక్షణా శిబిర ఇన్‌చార్జి కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు మాట్లాడారు. టీడీపీలో కార్యకర్తలుగా చేరటం గౌరవంగా భావిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 55 లక్షల మంది క్రియా శీల కార్యకర్తలున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో 38వేల మందికి నాలుగు శిబిరాల ద్వారా శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు. నంద్యాల ఉప ఎన్నికలపై మాట్లాడుతూ టీడీపీ గెలుపు ఖాయమని మంత్రి అయ్యన్న జోస్యంచె ప్పారు. జగన్, రోజాలు మాటలు పారేసుకోవటమే టీడీపీ గెలుపునకు దారులని చెప్పారు. కార్యక్రమంలో అనేక మంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన కార్యకర్తలు, నాయకులు

భవనాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు

వుడా వీసీ బసంత్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ (వుడా) కూడా భవన నిర్మాణాలకు ఆన్‌లైన్‌లో అనుమతులు ఇవ్వనున్నదని వైస్ ఛైర్మన్ బసంత్‌కుమార్ తెలిపారు. ఆయన సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. వుడా పరిధిలోకి వచ్చే నాలుగు జిల్లాల్లోను జి+కి మించి భవ నాలు నిర్మించేవారు ఎవరైనా సరే వుడా నుంచే అనుమతి పొందాల్సి వుంటుందన్నారు. వుడా దగ్గర పేర్లు నమోదు చేయించుకున్న సాంకేతిక నిపుణుల సహకారంతో భవన నిర్మాణం వివరాలు అప్‌లోడ్ చేయించాలని, 24 గంటల్లోనే వారికి ప్రాథమిక అనుమతులు మంజూరవుతాయన్నారు. గతంలో మాదిరిగా వాటిని పరిశీలించడానికి ఎక్కువ సమయం తీసుకునే అవకాశం సిబ్బందికి వుండదని, వెంటవెంటనే ఆ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించి, ఫొటోలు తీసి డిజిటల్ సంతకంతో అప్‌లోడ్ చేయాల్సి వుంటుంద న్నారు. నిర్మాణదారుడు రెండు ఫీజులకు సంబంధించిన రెండు చలానాలు కట్టిన తరువాత అన్నీ సక్రమంగా వుంటే పూర్తిస్థాయి అనుమతులు మంజూరవుతాయని వివరించారు.

చికెన్ ధరలు

	బాయిలర్	షెన్‌కాబ్
రిటైల్‌ధర	85	75
విత్‌స్కిన్	140	125
స్కిన్‌లెస్	150	147

కోడి గుడ్లు (నెక్)

విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fablous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానూభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w	f	a	k	o	i	x	h	p	k
a	i	b	r	e	l	l	i	m	f
r	z	s	p	i	n	n	i	n	g
t	r	i	c	k	d	l	o	g	q
s	k	s	d	f	p	o	t	k	h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్


1. సఆక్తి ►
2. డిరాబ ►
3. షియంవ ►
4. క్కువఎ ►

జంబ్లింగ్ వర్డ్స్


1. HNTU ►
2. MBOB ►
3. WODO ►
4. DETI ►



దారి కనుక్కోండి



ఔరా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

వరిలో ఉన్నా
కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్ 1. ఆసక్తి 2. రాబడి 3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ : 1.HUNT 2.BOMB 3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

ఎంపిక కమిటీ ముందుకు
'ఉత్తమ గురువులు'

చీపురుపల్లి రూరల్: రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారు ఈనెల 22న సెలక్షన్ కమిటీ ముందు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఈనెల 18న వెలువడిన ఉత్తర్వులను ఉటంకిస్తూ జిల్లా విద్యాశాఖ సంబంధిత ఉపాధ్యాయులకు వర్తమానాలు పంపింది. జిల్లాలోని వివిధ మండలాల నుంచి మొత్తం 20 మంది అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారు.

● ఉపాధ్యాయులు వీరే

ఎం. ప్రసాదరావు (హెచ్‌ఎం, వల్లాపురం), వై.నిర్మలాకుమారి (తాళ్లబురిడి), ఎ.సత్యశ్రీనివాస్ (గరివిడి), డి.దాలినాయుడు (బాడంగి), కె.శ్రీనివాసరావు (విజినిగిరి, జామి మండలం), యు.లక్ష్మణరావు (పెద బంటుపల్లి) యూఎస్‌ఈఎస్ శాంతిమూర్తి (ద్వారపూడి), వి.నరసింహమూర్తి (శేరీపేట) జి.వెంకటనాయుడు (ముసిరాం), కె.ఉమామహేశ్వరరావు (కె.కొల్లాం), ఏఎస్ శర్మ (కుమరాం), ఎస్.మంగరత్నం (వీటీ అగ్రహారం), ఎం.శంకరరావు (పక్కి), ఎస్.సత్యన్నారాయణమూర్తి (పసుపాం), కొవ్వాడ శ్రీనివాసరావు (విజినిగిరి) మిరియాల కృష్ణారావు (శివరాం), ఎల్.జగన్నాథం, (దుప్పలపూడి), గొంప అవతారం (రెల్లి గ్రామం) అల్లం పురుషోత్తం (నల్లచెరువు), గేదెల శంకరరావు (కె.అగ్రహారం)లు వీరందరూ కృష్ణా జిల్లా ఇబ్రహింపట్నంలోని విద్యాశాఖ కమిషనరేట్‌కు హాజరుకావాల్సి ఉంది. కాగా, వీరు తమ దరఖాస్తులతోపాటు సర్వీసుకు సంబంధించిన వివరాలు సెలక్షన్ కమిటీ పరిశీలించనున్నారు.

'గోముఖి' కాలువకు గండి



గోముఖి ఎడమ కాలువకు పడిన గండి

శంబర (సాలూరు రూరల్): గోముఖి రిజర్వాయర్ ఎడమ కాలువకు తొలి కిలోమీటరు వద్ద సోమవారం గండిపడింది. దీంతో కాలువ నుంచి సమీప పొలాల్లోకి నీరు ఒక్కసారిగా వెళ్లడంతో ఇసుక మేటలు వేశాయి. కాలువకు గండి పడిన విషయం వెంగళరాయసాగర్ అధికారులు చాలా సేపటి వరకు గుర్తించకపోవడంతో సాగునీరు వృథాగా పోయింది. ఎడమకాలువకు ఉదయం గండిపడింది. సాగునీరు సమీప పొలాల్లోకి వెళ్లడం రైతులు గమనించారు. వారు ఈ విషయమై అధికారులకు సమాచారమిచ్చారు. అధికారులు రెండు గంటల అనంతరం గండి పడిన ప్రదేశానికి చేరుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన గండిని పూడ్చారు.



పొలాల్లోకి వృథాగా పోతున్న నీరు

ఇదండీ... స్వచ్ఛ భారత్ స్వరూపం!

● టన్నుల కొద్దీ పేరుకుపోతున్న చెత్త, వ్యర్థాలు



డంపింగ్ యార్డులా మారిన వేగావతి నది

సాలూరు: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సాలూరు పట్టణంలో పారిశుధ్య పనులు చేపడుతున్నా చెత్తకుప్పలు మాత్రం ఎక్కడికక్కడే దర్శనమిస్తున్నాయి. వినియోగించి పారేసిన పాలిథిన్ కవర్లు, గ్లాసులు టన్నుల కొద్దీ మురుగుకాలువల్లో పేరుకుపోయి దర్శనమిస్తున్నాయి. ఈ కాలువల ద్వారా నీరు వేగావతి నదికి చేరుతోంది. దీంతో మురుగునీటితో పాటు చెత్త కూడా నదిలోకి చేరుతోంది. ప్రస్తుతం నదిలో నీరు కలుషితమవుతోంది. వేగావతిలో ప్రవహిస్తున్న జలాలు పిల్ల కాలువల్లా కనిపిస్తుండగా, అందులో చేరిన చెత్తకుప్పలు మాత్రం డంపింగ్ యార్డును తలపిస్తున్నాయి. చెరుకుపల్లి గెడ్డ నీరు పట్టణ జాతీయ రహదారి పక్కన కాలువ మీదుగా పేరసాగరంలోకి నీరు చేరుతోంది. దారి పొడవునా ఉన్న కాలువతో పాటు ప్రస్తుతం చెరువు కల్వర్టు వద్ద చెత్త పేరుకుపోయింది. కాలువ ద్వారా చెరువులోకి నీరు ప్రవహించడంలేదు. వేగావతి నది, పేరసాగరం చెరువు వద్ద పేరుకున్న చెత్తకుప్పలను తొలగించేలా అధికారులు చర్యలు చేపట్టాలని సర్వత్రా కోరుతున్నారు.



పేరసాగరం కల్వర్టు వద్ద పేరుకున్న చెత్త

విలువల పరిరక్షణకు కృషిచేయండి

దాసన్నపేట: చారిత్రక, సాంస్కృతిక విలువల పరిరక్షణకు సాహితీ వేత్తలు కృషి చేయాలని కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు పిలుపునిచ్చారు. సోమవారం విజయనగరంలోని అశోక్ బంగ్లాలో రచయిత్రి చివుకుల శ్రీలక్ష్మి రచించిన విజయనగర వైభవానికి దిక్సూచి అనే పుస్తకాన్ని మంత్రి అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజాన్ని తమ రచనలతో చైతన్యపరిచే అవకాశం సాహితీవేత్తలకు మాత్రమే ఉంటుందని, ప్రాచీన చారిత్రక, సాహిత్య, సాంస్కృతిక విలువలను పరిరక్షించి, అభ్యుదయ భావాలతో సమాజాన్ని చైతన్యవంతం చేయాలని కోరారు. సాగిశివ సీతారామరాజు కళాపీఠం అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ, ఇది విజయనగరం జిల్లా భౌగోళిక, చారిత్రక, సాంస్కృతిక, రాజకీయ మూలాలను తెలిపే విశిష్ట పుస్తకం అని, దీన్ని మంత్రి అశోక్‌కు అంకితమిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, ఐవీపీ రాజు తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి అశోక్

ముగిసిన ఆదిభట్ల జయంత్యుత్సవాలు

విజయనగరం టౌన్: హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు ఆరాధనోత్సవాలు సోమవారం రాత్రితో ముగిశాయి. నారాయణ దాసుని కీర్తించేందుకు తెలుగు రాష్ట్రాల్లోని పలువురు భాగవతారులు వచ్చి, గానాలపన చేశారు. ఈ సందర్భంగా నారాయణ దాసు ఆరాధన సంఘం ప్రతినిధులు డాక్టరు ఎ.గోపాలరావు, పీవీ నరసింహరాజు తదితరులు ఏర్పాట్లు చేశారు. నారాయణదాసు ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏడాది ప్రతిష్టాత్మకంగా అందించే హరికథా చూడామణి బిరుదును తిరుపతికి చెందిన ప్రముఖ హరికథా భాగవతారిణి జయంతి సావిత్రికి అందజేశారు. అలాగే కళాకారులు ఆలపించిన హరికథలు ఆకట్టుకున్నాయి.



సావిత్రికి పురస్కారం ప్రదానం చేస్తున్న దృశ్యం

పైడితల్లి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

● సెప్టెంబరు 19న ప్రారంభం ● అక్టోబరు 3న సిరిమానోత్సవం ● కలెక్టర్ వివేక్ యాదవ్



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్ యాదవ్

కలెక్టరేట్: గత ఏడాది లోపాలు పునరావృతం కాకుండా ఈ ఏడాది పైడితల్లి అమ్మవారి ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయా శాఖ అధికారులతో సమీక్షించారు. ఉత్సవాలు సెప్టెంబరు 19న పందిరి రాటతో ప్రారంభం అవుతాయని, అక్టోబరు 2న తొలేళ్ల ఉత్సవం, 3న సిరిమాను ఉత్సవం, 10న తెప్పోత్సవం, 17న ఉయ్యాల కంబాలు ఉత్సవం, 18న చండీ హోమంతో నెల రోజులపాటు ఉత్సవాల నిర్వహించాల్సి ఉందని, అయితే సెప్టెంబరు 30న విజయ దశమి పురష్కరించుకుని తేదీలు మార్పు చేసే అవకాశం ఉందని కలెక్టరు చెప్పారు. సిరిమాను చెట్టును హుకుంపేట వరకు తరలించడానికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని సూచించారు. రథం అమర్చే సమయంలో భక్తులు మనోభావాలకు భంగం కలుగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సిరిమాను ఊరేగింపులో భాగంగా పాదారి, అంజలి రథం, ఏనగు రథం, జాలరివలలో పాల్గొనే భక్తులకు గుర్తింపు కార్డులు, టి.షర్టులు అందజేయాలన్నారు. సిరిమానోత్సవం జరిగే సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేసి, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు.

అలాగే భక్తులకు ఎటువంటి ఆసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయలని, తాగునీరు, మజ్జిక, ప్రసాదం పంపిణీ చేయాలని సూచించారు. ఎస్పీ పాలరాజు మాట్లాడుతూ, అధికారులు సమన్వయం పనిచేయాలని, అవసరమైన చోట సీసీ కెమెరాలు, డ్రోన్లు వినియోగించనున్నట్టు తెలిపారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే గీత, జేసీ లఠ్కర్, ఏజేసీ నాగేశ్వరరావు, డీఆర్‌వో రాజకుమార్, ఆర్‌డీవోలు శ్రీనివాసమూర్తి, సుదర్శనదొర, పైడితల్లి ఆలయం ఈవో భానురాజు పాల్గొన్నారు.

● అధికారుల నియామకం

గత ఏడాదిలాగే ఈసారి అయోధ్య మైదానం, ఆనంద గజపతి ఆటోరియం ప్రధాన వేదికలుగా ఉత్సవాలు నిర్వహించనున్నారు. మైదానానికి సాంఘిక సంక్షేమ శాఖ డీడీ, ఐసీడీఎస్ పీడీలు ఇన్‌చార్జి అధికారులుగా కలెక్టర్ ప్రకటించారు. మైదానంలో స్టాల్స్, పుస్తక, డ్వాక్రా బజారు, ఫుడ్ ఫెస్టివల్, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

● 'ర్యాలీ'ని విజయవంతం చేయండి

పట్టణంలోని రాజీవ్ క్రీడా మైదానంలో అక్టోబరు 6 నుంచి జరగనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని విజయవంతం చేయాలని కలెక్టర్ వివేక్ యాదవ్ కోరారు. ర్యాలీ జరిగే ప్రాంతంలో బారికేట్లు ఏర్పాటు చేయాలని, తాగునీటి సదుపాయం కల్పించాలని, రన్నింగ్‌లో అర్హత పొందిన వారికి ఆహారం, నీరు సరఫరా చేయాలని ఆదేశించారు. ఆర్మీ అధికారులకు యూత్ హస్టల్‌లో వసతి కల్పించాలన్నారు. అభ్యర్థులు ధ్రువపత్రాల తనిఖీ పనులు ఆర్‌డీవో, డీఈవోలకు అప్పగించారు.

చురుగ్గా ఎన్టీఆర్ గృహాల నిర్మాణం

తెర్లాం: ఎన్టీఆర్ గృహ పథకం కింద మండలానికి మంజూరైన 300 గృహాల నిర్మాణం చురుగ్గా సాగుతున్నట్టు ఏఈ ఎస్.గోపాలకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. 90 గృహాలు స్లాబ్ లెవెల్‌లో ఉండగా, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ప్రీ ఎన్టీఆర్ గృహాల కింద 848 గృహాలు మంజూరు కాగా, వాటికి రూ.25 వేలు అదనంగా ప్రభుత్వం లబ్ధిదారులకు అందించనున్నట్టు తెలిపారు. అలాగే పీఎంఏవై రూరల్ పథకం కింద 66 గృహాలు మంజూరు అయ్యాయని, ఒక్కొక్క దానికి రూ.2 లక్షలు కేటాయిస్తున్నట్టు చెప్పారు.



నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

సాగు భూములకు పట్టాలు ఇవ్వాలి

బొబ్బిలి: గోపాలరాయుడుపేటకు సమీపంలో ఉన్న సుమారు 100 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలని సీపీఐ నాయకుడు ముళ్ల వెంకటరమణ డిమాండ్ చేశారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ భూమిని దళితులు కొన్నేళ్లగా సాగు చేస్తూ, జీవనం సాగిస్తున్నారని తెలిపారు. తక్షణమే అధికారులు చొరవ తీసుకుని, సమగ్ర సర్వే చేసి సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒమ్మి రమణ, మునకాల శ్రీనివాసరావు, కోట అప్పన్న, నాగమ్మ, సుశీల, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

రామభద్రపురం: వినాయక నవరాత్రి ఉత్సవాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ డీడీ నాయుడు తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మండపాలు ఏర్పాటు చేసేవారు మైక్‌సెట్‌కు, ఎలక్ట్రికల్ కనెక్షన్‌లకు అనుమతులు పొందాలన్నారు. విగ్రహ ప్రతిష్ఠ నుంచి నిమజ్జనోత్సవం వరకు నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలు తెలియజేయాలని సూచించారు.

విధులు నిర్వహించకుంటే చర్యలు

బొబ్బిలి రూరల్: పంచాయతీ కార్యదర్శులు విధులు సక్రమంగా నిర్వహించాలని, లేకుంటే చర్యలు తప్పవని ఎంపీడీవో పద్మజ హెచ్చరించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వ్యక్తిగత మరుగుదొడ్ల త్వరితగతిన పూర్తి చేయాలని, గ్రామాలను ప్రతి రోజు సందర్శించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గ్రామాలను శుభ్రపరిచి, తాగునీటి వనరుల వద్ద క్లోరినేషన్, కాలువల పక్కన బ్లీచింగ్ జల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ త్రినాథరావు, ఈవోపీఆర్‌డీ రాజు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు సిద్ధం చేస్తున్న సిబ్బంది

బొబ్బిలి రూరల్: మండల ఉపాధి కార్యాలయంలో సోమవారం ఏపీవో కె.సుశీల ఆధ్వర్యంలో ఉపాధి సిబ్బంది రికార్డులు సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ, కేంద్ర బృందం ఉపాధి పనులు పరిశీలించేందుకు వస్తుందని, దీంతో మూడేళ్లలో చేసిన పనులకు సంబంధించిన రికార్డులు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి

తెర్లాం: రైతు సేవలో రెవెన్యూ శాఖ సభలను విజయవంతం చేసేందుకు రైతులకు అవగాహన కల్పించాలని తహసీల్దార్ కె.సుభాష్‌బాబు ఆదేశించారు. సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. ఈ సమావేశంలో డీటీ రామస్వామి, ఆర్ఐ సంతోషికుమారి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సుభాష్‌బాబు

సేవా దృక్పథం అవసరం

● వశుధ ఫౌండేషన్ ప్రతినిధి వెంకటరావు

రామభద్రపురం: సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకుని, నిరాశ్రయులకు ఎవరికి తోచిన రీతిన వారు సహాయ, సహకారాలు అందజేయాలని హైదరాబాద్‌కు చెందిన వశుధ ఫౌండేషన్ ప్రతినిధి ముగడ వెంకటరావు పిలుపునిచ్చారు. సోమవారం మండల భవిత కేంద్రంలో దివ్యాంగులకు వశుధ ఫౌండేషన్ సమకూర్చిన నోటు పుస్తకాలు, పెన్నులు ఎస్ఐ డీడీ నాయుడు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ, వశుధ ఫౌండేషన్ అక్షర, ఆరోగ్య, అక్షయ, ఆశ్రయ నినాదాలతో పనిచేసి, ఆనాథ ఆశ్రమాల పేరిట సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్నామన్నారు. అవసరమైన చోట ఉచిత ప్యూరిఫైర్ వాటర్ పరికరాలు అందజేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పదో తరగతిలో పదికి పది పాయింట్లు సాధించిన వారికి ఉచిత ల్యాప్‌టాప్‌లు అందజేయనున్నట్టు తెలిపారు. ఎస్ఐ డీడీ నాయుడు మాట్లాడుతూ, సేవా దృక్పథంతో మెలిగి, ప్రతి ఒక్కరూ హితోదికంగా సాయం అందించాలన్నారు. ముఖ్యంగా భవిత కేంద్రంలో దివ్యాంగులకు దాతలు విరివిగా విరాళాలు అందజేస్తూ.. వారి విద్య, ఆరోగ్య, అభివృద్ధికి సహాయం చేయడం కొనియాడదగినదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో తిరుమలప్రసాద్, ఏఎస్ఐ మహేష్, ఎమ్మార్పీ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.


దివ్యాంగ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

పని సర్దుబాటుతో ఉపాధ్యాయుల అవస్థలు

● ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేసీ రాజు

బొబ్బిలి: ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న పని సర్దుబాటు ప్రక్రియను తక్షణమే నిలిపి వేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేసీ రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఏపీటీఎఫ్ పట్టణ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగానే ఉపాధ్యాయులను బదిలీ చేశారని, జాయిన్ అయిన 15 రోజులకే పని సర్దుబాటు అంటూ వేరే పాఠశాలలకు పంపించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ప్రక్రియ వల్ల ప్రాథమిక ఉన్నత పాఠశాలలు నష్టపోతున్నాయని, పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా రకరకాల నిబంధనలతో విద్యా వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పీవీ రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ సీహెచ్ రామారావు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న రాజు

16 నుంచి తపాలా ఉద్యోగుల సమ్మె

రామభద్రపురం: తపాలా శాఖ ఉద్యోగులు ఈనెల 16 నుంచి సమ్మె పాటిస్తున్నట్టు ఆ సంఘం మండల నాయకులు రామారావు, వెంకటరమణ, ప్రసాద్ తెలిపారు. సోమవారం రామభద్రపురం తపాలా కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏఐజీడీ ఎస్‌యూ సూచించిన సవరణలతో సహా కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టు అమలు చేయాలని కోరారు. జీడీఎస్‌లకు 8 గంటలు పని దినం కల్పించి, రెగ్యులర్ చేయాలన్నారు. హామీలు, చేసుకున్న ఒప్పందాలను విస్మరిస్తూ జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయడానికి జాప్యం చేయడం వల్ల ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు.


ఆందోళన వ్యక్తం చేస్తున్న తపాలా ఉద్యోగులు

డ్రంకెన్ డ్రైవ్‌లో 9 మందిపై కేసు

బలిజిపేట: మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 9 మందిపై కేసు నమోదు చేస్తున్నట్టు ఎస్ఐ వై.సింహాచలం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న అరసాడకు చెందిన గుల్ల అప్పలనాయుడు, వానపల్లి హేమసుందరరావు, బర్లికి చెందిన పెదిరెడ్డి సురేష్, మిర్తివలసకు చెందిన పాలూరు జగదీశ్వరరావు, వెంగాపురం బి.పోలినాయుడు, చిలకలపల్లికి చెందిన జి.జగదీష్, రంగుముద్రి కాలేజీ విద్యార్థి దిలీప్, మిర్తివలస గుణుపూరు గణప తి, తుమరాడ శంబంగి సింహాచలంపై కేసు నమోదు చేశామన్నారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

మరిపివలస (సీతానగరం): మరిపివలసలో సత్యసాయి మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 65 మందిని శస్త్ర చికిత్సకు తరలించినట్టు శిబిరం నిర్వాహకులు, మాజీ ఎంపీపీ బి.వరలక్ష్మి తెలిపారు. సోమవారం సత్యసాయి మందిరంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి వైద్యాధికారి వెంకటకృష్ణ 205 మంది రోగులకు తనిఖీలు చేశారు. వీరిలో 65 మందిని శస్త్ర చికిత్సకు తరలించామన్నారు.

నిధుల రికవరీకి ఆదేశాలు

పార్వతీపురం/ కొమరాడ: కొమరాడ మండలంలో భూ అభివృద్ధి పథకంలో భాగంగా పొదలు తొలగింపులో రూ.6,54,549 దుర్వినియోగంపై రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ కొరడా ఝుళిపించారు. భూ అభివృద్ధి పథకంలో అవకతవకలకు పాల్పడిన అప్పట్లో పనిచేసిన ఎంపీడీవో జి.బాబూరావు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ టి.వెంకటరాజేష్‌ల నుంచి రూ.6,54,549 రికవరీ చేయాలని రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. భూ అభివృద్ధి పనుల్లో అవకతవకలు చోటుచేసుకున్నట్టు అప్పటి ఎమ్మెల్యే వీటీ జనార్దన్‌థాట్రాజ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఏడుగురు సభ్యులతో దర్యాప్తు నిర్వహించగా రూ.6,54,549 దుర్వినియోగమైనట్టు తేలింది. ఈ నిధులు సంబంధిత ఎంపీడీవో, ఇంజినీరింగ్ కన్సల్టెంట్‌ల నుంచి రికవరీ చేయాలని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు.

మట్టి విగ్రహాల పంపిణీ

అలజంగి(బొబ్బిలి రూరల్): జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం అలజంగి ప్రాథమిక పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక సభ్యుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ, మట్టి విగ్రహాల వల్ల పర్యావరణం కలుషితం కాదన్నారు. సీబీఎం పాఠశాల హెచ్‌ఎం కృష్ణదాస్ మాట్లాడుతూ, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను వాడితే నిమజ్జన సమయంలో జలం, పర్యావరణం కలుషితం అవుతుందన్నారు.

శివాలయంలో పూజలు

మెట్టవలస(బొబ్బిలి రూరల్): మెట్టవలసలో శివాలయంలో సోమవారం అర్చకుడు శేఖర శాస్త్రి ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రావణ సోమవారం, అమావాస్య, గ్రహణం ఒకే రోజు రావడం అరుదుగా వస్తుందని, ఇటువంటి రోజు మూడేళ్ల కిందట వచ్చిందని, దీన్ని సోమావతి అమావాస్యగా పిలుస్తారని చెప్పారు. శివుడికి అర్చన, పాసుపత హోమం నిర్వహించిన వారికి సర్వ సుఃఖాలు కలుగుతాయని తెలిపారు.


శివపూజలు చేస్తున్న భక్తులు

గ్యాస్ సమాచారం

ఈనెల 19న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 20న బుక్ చేసిన బొబ్బిలి పట్టణ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి - ఆనందోబ్రహ్మ
శ్రీవాసవి - జయ జానకి నాయక
వెంకటకృష్ణ - ఫిదా
వెంకటేష్ - ప్రేమించే పనిలో ఉన్నా
శ్రీలక్ష్మి - నేనే రాజు నేనే మంత్రి

ఆమె కళ్లు సజీవం

చీపురుపల్లి: కుటుంబంలోని మనిషి చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పటికీ, కళ్ల దానం చేయడానికి ముందుకు వచ్చారు ఆ కుటుంబ సభ్యులు. పట్టణంలో జి.అగ్రహారం గ్రామానికి చెందిన తెలికచర్ల సూర్యకుమారి(45) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బీవీ గోవిందరాజులు సూర్యకుమారి నివాసానికి వెళ్లి, నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీంతో కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు.



తెలికచర్ల సూర్యకుమారి (ఫైల్ ఫొటో)

సీపీఎస్ రద్దు చేయకుంటే.. ఆందోళన ఉధృతం

- పీఆర్‌టీయూ జిల్లా అసోషియేట్ అధ్యక్షుడు రాంబాబు
- మిలియన్ మార్చ్ గోడ పత్రికలు విడుదల

మెరకముడిదాం: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, లేకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఆల్తి రాంబాబు హెచ్చరించారు. సీపీఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దీనికి సంబంధించిన గోడ పత్రికలను ఆంధ్రప్రదేశ్ కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం బుదరాయివలస గ్రామంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిలియన్ మార్చ్‌కు ఉద్యోగులు హాజరుకావాలని కోరారు. లక్ష గొంతుకల నినాదపు హోరు తలపెట్టినట్టు తెలిపారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం సాధనకు ఉద్యోగులు కలిసిరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకుడు కేపీ వర్ధన్‌రావు, పీఆర్‌టీయూ నాయకుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. సీపీఎస్ విధానం రద్దు కోరుతూ విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్ కార్యక్రమానికి సంబంధించి గోడ పత్రికలను చీపురుపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సీపీఎస్ విధానం వల్ల పదవీ విరమణ తరువాత ఉద్యోగుల కుటుంబాల జీవనం కష్టమవుతుందని, పెన్షన్లు అందక ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ బాధ్యతల్లో కష్టపడి, చివరికి మిగిలింది ఏమి ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.అనంతరావు, కరుణాకర్, వి.శ్రీనివాసరావు, జి.పాపినాయుడు, పీఆర్‌టీయూ నాయకులు వలిరెడ్డి రవీంద్రనాయుడు, రాము, యూటీఎఫ్ నాయకులు భూపతి, ఎల్.చిరంజీవిరావు తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి రూరల్: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు 1న విజయవాడలో మిలియన్ మార్చ్ నిర్వహించనున్నట్టు ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. దీనికి సంబంధించిన గోడపత్రికలను సోమవారం మెట్టపల్లిలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మీసాల అప్పలనాయుడు, సీపీఎస్ఈఏ నాయకులు బి.అనంతరావు, వి.శ్రీనివాసరావు, జి.పాపునాయుడు, బలగ పాపినాయుడు తదితరులు పాల్గొన్నారు.



చీపురుపల్లిలో గోడ పత్రికలు విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు



అలజంగిలో రేడియో పాఠాలు వింటున్న విద్యార్థులు

మళ్లీ 'విందాం- నేర్చుకుందాం'

చీపురుపల్లి రూరల్: గతంలో ప్రవేశ పెట్టిన విందాం- నేర్చుకుందాం కార్యక్రమం మరోసారి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను పలకరించింది. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు నిర్వహించాల్సిన రేడియో పాఠాలు షెడ్యూల్‌ను విద్యాశాఖ ప్రకటించింది. దీతో అలజంగిలో సోమవారం పాఠాలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు రేడియో పాఠాలు వినిపించి, వాటిని రికార్డు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి.రవికిషోర్, ఎం.సుమతి తదితరులు పాల్గొన్నారు.

గుర్లలో దాహం కేకలు

గుర్ల: మండల కేంద్రమైన గుర్లలో పది రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో తాగునీటి కోసం గ్రామస్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అధికారులు కనీసం పట్టించుకోకపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గోషాడ గ్రామానికి వెళ్లి, తాగునీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి. ఒకవైపు వ్యవసాయ పనులు, మరోవైపు నీటి కోసం మహిళలు పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఆలయాలు, గ్రంథాలయాలు అవసరం

గుర్ల: గ్రామాలకు ఆలయాలు, గ్రంథాలయాలు ఎంతో అవసరమని డీఈవో అరుణకుమారి తెలిపారు. పున్నపురెడ్డిపేటలో ఉపాధ్యాయుడు పున్నపురెడ్డి రామారావు ఆధ్వర్యంలో నిర్మిస్తున్న దుర్గాదేవి ఆలయాన్ని సందర్శించారు. ప్రతి గ్రామానికి రోడ్డు సదుపాయం, ఆలయాలు, గ్రంథాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు చాలా అవసరన్నారు. ముఖ్యంగా వేప, మర్రి, మామిడి, రేగు చెట్లు పెంచాలని ఆమె సూచించారు. ప్రతి ఇంటా మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలని చెప్పారు.

ఇసుకకు అనుమతులు తప్పనిసరి

గుర్ల: చంపావతి నది నుంచి ఇసుక తరలింపు విషయంలో ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి తేల్చి చెప్పారు. సోమవారం మధ్యాహ్నం మండల తహసీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చంపావతి నది నుంచి ప్రభుత్వం అనుమతులు తీసుకుని ఇసుక తరలించాలన్నారు. మండల కమిటీలతో పాటు గ్రామ కమిటీలు సంతకాలు తప్పనిసరిగా ఉండాలని కోరారు. 1500 దాటి అధిక ధరలకు అమ్మకం, నిల్వ చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవి, ఎంపీడీవో రవికుమార్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణకు కొత్త మందులు

మెరకముడిదాం: క్షయ వ్యాధి నివారణకు కొత్త మందులు పంపిణీ చేస్తున్నట్టు రాష్ట్ర పర్యవేక్షణ అధికారి టి.రామారావు తెలిపారు. మెరకముడిదాం పీహెచ్‌సీని సోమవారం రామారావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం సందర్శించారు. క్షయ వ్యాధి నివారణకు కొత్తమందులు వచ్చాయని, త్వరలో పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి కనకమహలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య సిబ్బందితో సమీక్షిస్తున్న ప్రత్యేక బృందం

విద్యుత్ కోతల నివారణకు ప్రత్యేక చర్యలు

చీపురుపల్లి: గ్రామీణ విద్యుత్ సహకార సంఘం పరిధిలో విద్యుత్ కోతల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు తెలిపారు. సోమవారం సంస్థ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు సమస్యలపై వినతులు అందజేశారు. దేవాడ, పెదబంటుపల్లి, పెరిపి గ్రామాలకు చెందిన రైతులు వ్యవసాయ పంపుసెట్లుకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని విన్నవించారు. విశ్వనాథపురం గ్రామంలో ఇళ్లపై విద్యుత్ వైర్లు ఉన్నాయని, వాటి తొలగించాలని కోరారు. అనంతరం ఛైర్మన్ దన్నాన మాట్లాడుతూ, గ్రీవెన్స్ సెల్‌లో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని, కరెంట్ కోతలు సంస్థ పరిధిలో లేవని, అయితే వర్షాలు పడినప్పుడు ప్రమాదాలు జరగవచ్చనే ఉద్దేశంతో సరఫరా నిలిపి వేస్తున్నామని చెప్పారు. అనంతరం సంస్థ అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కెల్ల రామారావు, ఏవో త్రినాథరావు, వీవో రామకృష్ణ, ఏడీఈలు వర్మ, జగన్నాథం పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఛైర్మన్ రామచంద్రుడు



రైతులకు పత్రాలు అందజేస్తున్న ఏవో

శతశాతం రాయితీపై సూక్ష్మ పోషకాలు

చీపురుపల్లి రూరల్: భూసార పరీక్షలు చేయించిన రైతులకు శతశాతం రాయితీపై సూక్ష్మ పోషకాలు అందజేయనున్నట్టు ఏవో ఎస్.రవీంద్రనాథ్ తెలిపారు. సోమవారం అలజంగిలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భూసార పరీక్షలు చేయించుకున్న వారు తప్పకుండా అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. అనంతరం అలజంగిలో 62 మంది రైతులకు భూసార హెచ్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల ఆందోళన

చీపురుపల్లి: గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగులకు వెంటనే కరువు భత్యం ప్రకటించాలని ఏఐజీడీఎస్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జె.సన్యాసిరావు డిమాండ్ చేశారు. సోమవారం సబ్ పోస్టాఫీసు పరిధిలో ఉన్న గ్రామీణ ఉద్యోగులు విధులు బహిష్కరించి, చీపురుపల్లిలో ర్యాలీ చేశారు. సబ్ పోస్టాఫీసు నుంచి ప్రధాన రహదారి మీదుగా మూడు రోడ్లు జంక్షన్ వరకు సాగింది. ఈ సందర్భంగా సన్యాసిరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సిబ్బంది కష్టపడి పనిచేస్తున్నారని, వీరిపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, ఏళ్ల గడుస్తున్నా.. 7వ పీఆర్‌సీ ఇంతవరకు అమలు చేయకపోవడం దారుణమని తెలిపారు. తక్కువ జీతాలతో కుటుంబ జీవనం కష్టమవుతుందన్నారు. మిగిలిన ఉద్యోగులతోపాటు సమాన వేతనం కల్పించాలని, సమస్యలు పరిష్కరించే వరకు విధులు నిర్వహించేది లేదని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కె.నీలకంఠేశ్వరరావు, పి.కృష్ణారావు, కె.రామాంజనేయులు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

సర్వే వేగవంతం చేయండి

మెరకముడిదాం: గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న ఇంటింటా సర్వే కార్యక్రమం వేగవంతం చేయాలని డీఎల్‌పీవో మోహనరావు తెలిపారు. గర్భాం, మెరకముడిదాం, బుదరాయివలస, సోమలింగాపురం గ్రామాల్లో సోమవారం డీఎల్‌పీవో మోహనరావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని సర్వే నిర్వహణను పరిశీలించారు. సర్వేలో ప్రతి ఇంటికి సంబంధించిన సమగ్ర వివరాలు నమోదు చేయాలని సిబ్బంది ఆదేశాలు జారీ చేశారు.

పరిసరాల పరిశుభ్రతకు గ్రామైక్య సంఘాలు కీలకం

చీపురుపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, స్వచ్ఛమైన నీటిని తీసుకోవడం వంటి కార్యక్రమాల్లో గ్రామైక్య సంఘాలు కీలక పాత్ర పోషించాలని లెప్రా సొసైటీ వాష్ ప్రాజెక్టు అధికారి లంక రమణ తెలిపారు. సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో డ్వాక్రా, గ్రామైక్య సంఘాల సభ్యులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సురక్షితమైన నీటిని తీసుకోవడం, సంపూర్ణ పారిశుద్ధ్యంతో 80 శాతం వరకు వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుందని తెలిపారు. ప్రతి ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ నిరుపమా, కమ్యూనిటీ హెల్త్ సూపరవైజర్ జగదీశ్వరి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న పీవో రమణ

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- జయ జానకీ నాయక
అమోఘ్	- నేనే రాజు నేనే మంత్రి
వంశీ	- ఆనందో బ్రహ్మ
విష్ణు	- ఫిదా
నటరాజ్	- ప్రతి క్షణం


వరుసగా నాట్లు వేస్తున్న దృశ్యం

శ్రీవరి సాగుతో అధిక దిగుబడి

దత్తిరాజేరు : శ్రీ వరి సాగు ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఏవో కె.గోవిందమ్మ తెలిపారు. సోమవారం ఇంగిలాపల్లిలో రైతు గవిడి శ్రీను పొలంలో వరుసలో వరినాట్లు వేయించారు. ఈ విధానంతో మొక్కల మధ్య దూరం ఉండి.. సూర్యరశ్మి, గాలి, వెలుతురు తగిలి వరి దుబ్బు ఏపుగా పెరుగుతోందన్నారు. చీడ, పీడల ఉధృతి తక్కువగా ఉంటుందన్నారు. కలుపు నివారణ కోసం ఫైరజ్ సల్ఫాన్ 80 - 120 గ్రాములు 20 కిలోల ఇసుకలో చల్లించి కలుపును నివారించవచ్చన్నారు. వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎస్ విధానంపై నిరసన ర్యాలీ


గోడ పత్రికను విడుదల చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

గజపతినగరం రూరల్: సీపీఎ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తు సెప్టెంబర్ 1న నిర్వహించనున్న మిలీయన్ మార్చ్ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, సిబ్బంది గోడ పత్రికను విడుదల చేశారు. సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు జీవన భద్రత లేకుండా పోయిందన్నారు. పదవీ విరమణ తరువాత ప్రభుత్వంనుంచి ఎటువంటి సహాయంలేక పోవడంతో తీవ్రంగా నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ విధానం తో ప్రభుత్వ రంగంలో ఉన్నా ప్రైవేట్‌లో పనిచేస్తున్నట్లు గానే ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించడం దారుణమన్నారు. ఈ నేపథ్యంలో చేపడుతున్న నిరసన ర్యాలీలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉత్సవాల్లో నిబంధనలు తప్పనిసరి


మాట్లాడుతున్న ఎస్‌ఐ వరప్రసాద్

గజపతినగరం రూరల్: నిబంధనలకు లోబడి వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని ఎస్ఐ పి.వరప్రసాద్ అ న్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేదికల వద్ద మైక్ సెట్‌లను ఏర్పాటు చేయడానికి తప్పని సరిగా తమ అనుమతి తీసుకోవాలని కోరారు. అనుపోత్సవం రాత్రి 10 గంటల లోపు పూర్తి చేయాలన్నారు.ఉత్సవాల్లో ఎక్కడా అశ్లీల నృత్యాలను ప్రోత్సహించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాత్రి సమయాల్లో పోలీస్ గస్తీ ఉంటుందని తెలిపారు. ఉత్సవ కమిటీ నిర్వహకులు, సభ్యుల పేర్లు తప్పనిసరిగా తమకు అందజేయాలని తె లిపారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

గజపతినగరం రూరల్: గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో కె. కృష్ణవేణి అన్నారు. సోమవా రం తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆమె మాట్లాడారు. వర్షాకాలం కావడంతో ప్రతీ గ్రా మంలో పారిశుధ్య పనులు అ మలయ్యేచూడాలన్నారు. మండళవారం ప్రతి గ్రామ పంచాయతీ చెత్త తొలగించాలని, కాలువలు శుభ్రపరచాలని కోరారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఓడీఎఫ్ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. అక్టోబర్ 2నాటికి శతశాతం లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు . ఈకార్యక్రమంలో ఈ వోపీఆర్డీ జనార్దనరావు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

గజపతినగరం రూరల్: గ్రామాల్లో అధికారులు విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేదిలేదని తహసీల్దార్ బి.శేషగిరిరిరావు హెచ్చరించారు. సోమవారం తన కార్యాలయంలో వీఆర్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఇప్పటి వరకు నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ సభలకు సంబంధించి దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలన్నారు. పరిష్కారం కాని సమస్యలపై దృష్టి సారించాలన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో చిన్న, చిన్న సమస్యలను పట్టించుకోవడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సంజీవరావు, సీఎస్‌డీటీ మూర్తి పాల్గొన్నారు.

ఇకనుంచి మీసేవలో భూమి శిస్తు చెల్లింపు

గంట్యాడ: భూమి శిస్తు రైతులు నేరుగా మీసేవ కేంద్రాల్లో చెల్లించుకోవచ్చని తహశీల్దార్ నీలకంఠరావు చెప్పారు. ఈ చెల్లింపుల్లో జిల్లాలో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైనట్లు చెప్పారు. ప్రసుత్త సంవత్సరం బకాయి ఉన్న శిస్తు వివరాలను రైతులు వారీగా ఆప్‌లోడ్ చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం డిమాండ్ నోటిసులు ఇస్తామన్నారు. మండలంలో ఈ ఏడాదికి రూ. 15. 92 లక్షల బకాయి ఉందన్నారు. గ్యాస్ కోసం దరఖాస్తు చేసుకుని పొందని వారి వివరాలను సేకరిస్తున్నామన్నారు.

పేదలకు ఆసరాగా చంద్రన్న బీమా

● ఎమ్మెల్యే కేఏ నాయుడు


బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

గజపతినగరం రూరల్: పేదలకు ఆసరాగా చంద్రన్న బీమా నిలుస్తోందని ఎమ్మెల్యే కేఏ నాయుడు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో చంద్రన్న బీమా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలుచేయాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు చంద్రన్న బీమా పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకంలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతానికి సాదారణ మరణానికి రూ. 30వేలు, ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ. 5లక్షలు ఆయా కుటుంబాలకు అందజేస్తున్నట్లు వివరించారు. సాధారణ మృతికి రూ. 2లక్షలకు పెంచేందుకు త్వరలో నిర్ణయం తీసుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం మండలంలో సాధారణంగా మృతి చెందిన 8మందికి, దత్తిరాజేరు మండలంలో 3 బాధితులతోపాటు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఒక కుటుంబానికి బీమా చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, జడ్పీటీసీ మక్కువ శ్రీధర్, టీడీపీ జిల్లా నేత రావిశ్రీధర్, ఏఎంసీ చైర్మన్ వర్మరాజు, సీఎహెచ్‌సీ చైర్మన్ ఎం. వెంకటరమణ, టీడీపీ మండల అధ్యక్షుడు జి.అప్పలనాయుడు, ఎంపీడీవో కృష్ణవేణి, వెలుగు ఏరియా కో ఆర్డినేటర్ బంగారమ్మ పాల్గొన్నారు.

దళితులకు సాగు పట్టాలివ్వాలి


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టిన కొనిస దళితులు

గజపతినగరం రూరల్: కొనిస గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 318,19, 20లోగల 15 ఎకరాల కొండపోరంబోకు 32 దళిత కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని సీపీఎం డివిజన్ నేత పురం అప్పారావు డిమాండ్ చేశారు.సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట దళితులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు సాగు చేసుకుంటున్న భూమిని కొంత మంది పెద్దలు ఆక్రమిస్తున్నారన్నారు. అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా సమస్య పరిష్కారానికి నోచుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి ఆక్రమణలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకుని తమకు దళితులకు అందజేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ బి. శేషగిరిరావుకు వినతిపత్రాన్ని అందజేసారు. ఎస్. సింహాచలం, వి. దేవుడు, సి. జగదీష్, ఎం. ఆదినారాయణ పాల్గొన్నారు.

చిత్తశుద్ధితోనే మరుగుదొడ్ల లక్ష్యం సాధన


ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ నాగేశ్వరరావు అభినందిస్తున్న అధికారులు

బొండపల్లి: మరుగుదొడ్ల లక్ష్యాల సాధనకు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎంపీడీవో ఎం.ప్రకాశరావు కోరారు. సోమవారం తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తపాలెంను శత శాతం మరుగుదొడ్లు నిర్మించిన ఓడీఎఫ్ గ్రామంగా ప్రకటించారు. గ్రామంలో ఉన్న 262 గృహాలలో మరుగుదొడ్లు నిర్మాణానికి కృషి చేసిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ నాగేశ్వరరావును ఎంపీడీవో, తహసీల్దార్ బాపిరాజు, అధికారులు అభినందించారు. స్త్రీనిధి రుణాలు మరుగుదొడ్లు నిర్మాణాలకు సకాలంలో అందించిన వెలుగు ఏపీఎం పెంటంనాయుడు, కొత్తపాలెం గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు అధికారులు అభినందించారు. సమావేశంలో ఈవోపీఆర్డీ రవికుమార్, సూపరింటెండెంట్ రమణమూర్తి , ఏపీవో రవిబాబు, ఐసీడీఎస్ పర్యవేక్షకులు గాయత్రిదేవి , మేరీవనిత, జూనియర్ సహాయకులు తిరుపతిరావు పాల్గొన్నారు.

విత్తనాలు నేరుగా సిద్ధం చేసుకోవాలి

● వ్యవసాయ శాఖ ఏడీఏ విజయ


రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ విజయ

గంట్యాడ: విత్తనాలకు ఇతరులపై ఆధారపడకుండా నేరుగా తయారుచేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ రైతులకు సూచించారు. సోమవారం నరవలో విత్తనోత్పత్తిపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంట కోసే ముందు పంటలో ఉన్న కేళీలు గుర్తించి తీసివేయాలని చెప్పారు. వరి కోసినప్పుడు గట్టుకు మూడు మీటర్ల దూరంలో ఉన్న పంటను కట్ చేసి విత్తనాలు కట్టుకోవాలని అన్నారు. విత్తనాలు కోసం కట్ చేసిన చేనును బాగా ఎండ పెట్టాలని చెప్పారు. అనంతరం బలమైన రాయిపై పెట్టి వరి చేనును కర్రతో కొట్టితే వచ్చిన గింజలను జాగ్రత్తగా దాచుకోవాలని చెప్పారు. 50 శాతం రాయితీపై నరవ, రామవరం గ్రామాలకు చెందిన రైతులకు ఎంటీయూ 1121 రకం విత్తనాలు అందజేశారు. ఏవో గ్రేష్ హర్షలత పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలు వినియోగించండి

దత్తిరాజేరు: వినాయక నవరాత్రుల్లో మట్టి విగ్రహాలను వినియోగించాలని పెదమానాపురం, ఎస్. బూర్జివలస ఎస్ఐలు నాయుడు, రమేష్‌నాయుడు తెలిపారు. సోమవారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షణకు మట్టి విగ్రహాలు ఎంతో మేలని సూచించారు. ఉత్సవాల్లో గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా యువత ఆదర్శంగా నిలవాలన్నారు. ఊరేగింపుల్లో బాణసంచా పేల్చవద్దన్నారు. ప్రశాంత వాతవరణంలో ఉత్సవాలను జరుపుకోవాలన్నారు.

సీపీఎస్ రద్దుకు పోరాటం


ఏపీటీఎఫ్ నేత ప్రభాకర్

సాలూరు రూరల్: సీపీఎస్ రద్దు కోరుతూ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంలో ఉన్న ఉద్యోగులు వచ్చే నెల ఒకటిన విజయవాడలో నిర్వహిస్తున్న మిలీనియం మార్చ్‌కు ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో తరలిరావాలని ఏపీటీఎఫ్ (257) పాచిపెంట మండల అధ్యక్షుడు నాయుడు ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ మార్చ్‌కు తమ సంఘం పూర్తి మద్దతిస్తోందన్నారు. సీపీఎస్‌ను పూర్తిగా రద్దు చేయాల్సిందేనన్నారు.

మొక్కలతో కాలుష్య నియంత్రణ


పాంచాలి హైస్కూల్ వద్ద మొక్కలు నాటుతున్న యువత

పాచిపెంట: కాలుష్య నియంత్రణకు యువత ముందడుగు వేయాలని మండలంలోని పాంచాలి గ్రామ సర్పంచ్ శనపతి నారాయణరావు అన్నారు. సోమవారం గ్రామంలోని హైస్కూల్ ఆవరణ స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆ గ్రామానికి చెందిన గజానన యువజన సేవాసంఘం సభ్యుల ఆధ్వర్యంలో పలు రకాల మొక్కలు నాటారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు సర్లంగి సాంబమూర్తి, సభ్యులు పాల్గొన్నారు.

చెత్తనుంచి సంపద అభినందనీయం

భోగాపురం : స్థానిక జాతీయరహదారి సమీపంలో ఉన్న చెత్తనుంచి సంపద తీసే కేంద్రాన్ని ఎంపీపీ కర్రోతు బంగార్రాజు సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ చెత్తనుంచి సంపదను తీయడం చాలాబాగుందని, తద్వారా వచ్చిన ఆదాయం పంచాయతీల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. గతంలో చెత్తను వృథాగా పోనివ్వడంతో చాలా సంపదను కోల్పోయామన్నారు. ఆయనవ వెంట ఎంపీడీవో పద్మజ, కొమ్మూరు సుభోషణరావు, కార్యదర్శి రామకృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.


తీరని 'వేద'న

- **కార్మిక వర్గానికి, యువతకు దగ్గరయ్యే యోచనలో అధికార పార్టీ నేతలు**
- **పట్టు విడవని పరిశ్రమ యాజమాన్యం**

(పూసపాటిరేగ)

మండల పరిధిలోని నడిపల్లి గ్రామంలోని వేద బయోఫ్యూయల్ పరిశ్రమ సమస్య జటిలంగా మారుతోంది. ముందుగా కార్మికులను నియమించుకొని ప్రస్తుతం పరిశ్రమకు సంబంధంలేని వేద రీసోర్సు అనే పేరిట నియామక పత్రాలు యాజమాన్యం అందిస్తామనడంపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కొన్నాళ్లగా కార్మికులు ఆందోళన చేస్తున్నారు. ఉద్యోగుల నియామక సమయంలో పరిశ్రమ వర్గాలు దీనికి సంబంధించి చెప్పకపోవడం యాజమాన్యం తప్పిదంగా స్థానికులు, మండల నాయకులు, కార్మికులు భావిస్తున్నారు. దీంతోపాటు ఏళ్లు గడచినా కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయకపోవటం, కార్మికశాఖ దృష్టికి తీసుకెళ్లేంతవరకూ పీఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించకపోవడంపై కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మండలంలో చాలా వరకూ పరిశ్రమలు స్థానికులకు శాశ్వత ప్రాతిపాదికన ఉద్యోగాలు కల్పించకపోవడంపైనా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడ భూములు, ఇతర వనరులు వినియోగించుకుంటున్న యాజమాన్యాలు పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వరంటూ స్థానికులు రాజకీయ నేతలను కూడా నిలదీస్తున్నారు. మండలానికి చెందిన నాయకుల మెతకవైఖరి కారణంగానే పరిశ్రమల యాజమాన్యాలు ఇలా ప్రవర్తిస్తున్నారనే మాటలు వినిపిస్తోంది. స్థానికులకు శాశ్వత ప్రతిపాదికన ఉద్యోగాలు ఇవ్వాలంటూ నినాదం మండలంలో గట్టిగానే వినిపిస్తోంది. ఈ స్థితిలో వేద పరిశ్రమ యాజమాన్యం స్థానికులకు శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు ఇవ్వలేమంటూ తేల్చి చెప్పటంపై అధికార పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో నాన్చుడి ధోరణి అనుసరిస్తే, కార్మిక వర్గానికి, స్థానిక యువతకు దూరమవుతామన్న ఆందోళనలో స్థానికంగా ఇరు పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు. దీంతో ఈ విషయమై చావో రేవో పరిశ్రమతో తేల్చు కుంటామని అధికార పార్టీ నాయకులు కచ్చితంగా చెబుతున్నారు. మండంలోని ఒక ముఖ్యనేత కాస్తా మెతకవైఖరి ప్రదర్శిస్తున్నా, మిగిలిన నాయకులు వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెబుతున్నారు. వేద పరిశ్రమకు చెందిన కార్మికులకు పరిశ్రమ తరపున శాశ్వత ప్రాతిపదికన నియామకపత్రాలు అందించాల్సిందేనని ఖరాకండిగా చెబుతున్నారు.

యాజమాన్యం మాత్రం వేద ప రిశ్రమ పేరిట నియామక పత్రాలను అందజేయలేమంటోంది. ఈ నేపథ్యంలో డీసీఎల్ సమక్షంలో జరిగిన చర్చలు కూడా విఫలమయ్యాయి. ఎమ్మెల్యే సమక్షంలో నిర్వహించే చర్చల్లో యాజమాన్యం ఇదే వైఖరితో ఉంటే పోరాటం తప్పదని కార్మికులు, నాయకులు హెచ్చరిస్తున్నారు. కాగా ఈ విషయంలో తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వైసీపీ నాయకులు కార్మికులకు భరోసా ఇస్తున్నారు.



వేద బయోఫ్యూయల్ పరిశ్రమ

కార్పొరేట్‌కు దీటుగా పాఠశాల అభివృద్ధి

నెల్లిమర్ల : అందరి సహకారంతో కొండ వెలగాడ ఉన్నత పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేశామని జడ్పిటీసీ సభ్యుడు గడల సన్యాసినాయుడు తెలిపారు. సోమవారం ఆ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విలేకరులతో మాట్లాడారు. ప్రధానోపాధ్యాయురాలు విక్టోరియారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పిటీసీ సన్యాసినాయుడు పాఠశాలలో ఇటీవల జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు దాతలు సహకరించాలని ఆయన సూచించారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ పాఠశాల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అలాగే పాఠశాల ఆవరణలో అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలామ్, మదర్ థెరిస్సా, గాంధీ, స్వామి వివేకానంద తదితర విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. పాఠశాలలోని అన్ని తరగతి గదులకు రంగులు వేయించడంతో గోడలపై దేశ నాయకుల చిత్ర పటాలను చిత్రీకరించామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు చేయూత 'చంద్రన్న బీమా'



చెక్కుల పంపిణీ చేస్తున్న ఎంపీపీ చంద్రశేఖర్

డెంకాడ : పేదలకు చంద్రన్న బీమా చేయూతనిస్తోందని ఎంపీపీ కంది చద్రశేఖరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఐకేపీ పీవో అరుణకుమారి అధ్యక్షతన చంద్రన్న బీమా చెక్కుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో డెంకాడకు చెందిన చలుమూరి రామయ్యమ్మ రూ.4,24,500, నాళం సత్యవతి రూ.31,930, కె.కొండమ్మ రూ.31,930, పెద్దతాడివాడ పి.నారాయణమ్మ రూ.25వేలు, అలాగే పినతాడివాడ, గొలగాం, జి.తాళ్లవలస, గుణుపూరు, చింతలవలస వారికి చంద్రన్న బీమా చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు బడుగు, బహీనవర్గాలు ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి చంద్రన్నబీమా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. దీని ద్వారా ఎంతో మంది పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ, డెంకాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ ప్రదీప్‌రాజు, బాధితులు పాల్గొన్నారు.

ఎస్సీకాలనీకి రోడ్డు నిర్మించండి

నెల్లిమర్ల : మండలంలోని ఎల్ఎన్ పురం గ్రామంలోని ఎస్సీ కాలనీకి రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఆ గ్రామానికి చెందిన దళితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ద ళిత సంఘం నాయకురాలు భోగాపురపు మంగమ్మ నాయకత్వంలో పలువురు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కనీస సౌకర్యాలు లేకుండా తమ కాలనీ అన్ని రంగాల్లో వెనుక బడి ఉందని ఆమె వివరించారు. అధికారులు తమ కాలనీని సందర్శించి సమస్యలను తెలుసుకోవాలని అన్నారు. కనీస వసతులు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గంటాన అప్పారావు, డి.రాము, సంతోష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దళితులు

భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోండి

భోగాపురం : పూర్తి వివరాలతో రైతులు భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ లక్ష్మారెడ్డి అన్నారు. రెవెన్యూ కార్యాలయంలో సోమవారం పలువురు రైతులు పలు భూ సమస్యలపై తహసీల్దార్ సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని, అటువంటివాటిని వీలైనంత తొందరగా పరిష్కరిస్తామన్నారు. వివరాలు లేకుండా ధరఖాస్తులు చేస్తే ప్రయోజనం ఉండదన్నారు.



భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులు పరిశీలిస్తున్న తహసీల్దార్ లక్ష్మారెడ్డి



క్రీడాకారులను అభినందించిన ఎంపీపీ బంగార్రాజు

కరాటే క్రీడాకారులకు అభినందనలు

భోగాపురం : రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కర్రోతు బంగార్రాజు అభినందించారు. తూడెం పంచాయతీ బసవపాలెం గ్రామానికి చెందిన 19మంది క్రీడాకారులు ఇటీవల విశాఖ రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన స్టేట్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని నాలుగు బంగారు పతకాలు, ఏడు సిల్వర్ పతకాలు, ఐదు బ్రాంజ్ పతకాలు సాధించారు. వీరందరని ఎంపీపీ బంగార్రాజు, తూడెం గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, సూర అప్పారావు, తోటారావు, గరికిన చినరాము, బడె నాయుడు, కోచ్ కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు తొమ్మిది ఫిర్యాదులు

కలెక్టరేట్: కలెక్టరేట్‌లోని చాంబర్‌లో సోమవారం డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమస్యలపై తొమ్మిది మంది ఫోన్ చేసి సమస్యలు తెలియజేశారు. ఈ ఫిర్యాదులను డీఆర్వో రాజకుమార్ స్వీకరించారు. వీటిని ఆయా శాఖల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. గ్రీవెన్స్‌సెల్ నిర్వహిస్తుండగా కలెక్టరు తన చాంబర్‌కు వెళ్లడంతో కొన్ని శాఖల అధికారులు మధ్యలోనే జారుకున్నారు.

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర :	లై
శ్రీనివాస :	జయ జానికి నాయక

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ :	నక్షత్రం

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ :	జయ జానికి నాయక


ఎస్.కోటలో కురుస్తున్న వర్షం

ఎస్.కోటలో భారీవర్షం

శృంగవరపుకోట : శృంగవరపుకోటలో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. సుమారు గంట పాటు కురిసిన వర్షంతో, అప్పటివరకు వేడిగా వున్న వాతవరణం ఒక్కసారిగా చల్లబడింది. దీంతో ఎస్.కోట ప్రజలు ఉపశమనం పొందారు. వర్షంపై హర్షం వ్యక్తం చేశారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం

ఎమ్మెల్యే లలితకుమారి


ఎస్.కోట తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

శృంగవరపుకోట: అర్హులందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు ఇప్పిస్తానని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. సోమవారం ఆమె ఎస్.కోట తహసీల్దార్ కార్యాలయంలో ఇళ్ల స్థలాలకు పేదల ఎంపికపై సమీక్ష నిర్వహించారు. గతంలో సేకరించిన భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో తహసీల్దార్ అరుణకుమారిని అడిగి తెలుసుకున్నారు. ధర్మవరం, సంతగెరమ్మపేట, మామిడిపల్లి, కాపుసోంపురం, ఎస్.కోట పరిధిలో భూములున్నాయని తహసీల్దార్ వివరించారు. ఇవి పేదలకు పంపిణీ చేసేందుకు పట్టాలు తయారుచేయాలని రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. పేదలు తహసీల్దార్ కార్యాలయంలో ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం స్థలాలను లేఅవుట్లుగా తీర్చిదిద్ది ఎన్‌టీఆర్ గృహాలను నిర్మించి ఇస్తుందని తెలిపారు. ఇప్పటికే అలుగుబిల్లి గ్రామ పరిధిలో పేదల ఇళ్ల నిర్మాణాలకు స్థలం ఇచ్చారని చెప్పారు. ఇందులో 65 ఇళ్ల నిర్మిస్తున్నామన్నారు. కొత్తవలస, ఎస్.కోట పంచాయతీల్లో ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్ల నిర్మించి ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జీఎస్ నాయుడు, అలుగుబిల్లి ఎంపీటీసీ సభ్యుడు రాయవరపు చంద్రశేఖర్, వేములాపల్లి సర్పంచ్ లగుడు శ్రీను, నేతలు ఇందుకూరి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై బురద చల్లడం సరికాదు


విలేఖరులతో మాట్లాడుతున్న అమ్మతల్లి, చంద్రరావు

కొత్తవలస : గిరిజన యూనివర్సిటీకి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిపై కొంతమంది బురద చల్లడం సరికాదని అప్పన్నదొరపాలెం సర్పంచ్ ఉగ్గిన అమ్మతల్లి, టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర నేత సుంకర చంద్రరావు అన్నారు. సోమవారం వారు కొత్తవలసలో విలేఖరులతో మాట్లాడారు. భూములు కోల్పోయిన గిరిజనులకు భూమి మంజూరుకు ఎమ్మెల్యే.. 178 ఎకరాలు సేకరించారన్నారు. ఇళ్ల స్థలాల పట్టాలను అప్ప గించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. వీటిని విస్మరించిన కొంతమంది స్వార్థపరులు .. ఆమెపై అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా చవకబారు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.

సీనియర్ కార్యకర్తలకు ఆర్థికసాయం


సాయిరాంనకు ద్విచక్ర వాహనాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే

లక్కవరపుకోట : అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ సీనియర్ కార్యకర్త, ఎస్.కోట మండలం రేవళ్ల పాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడు గేదెల సత్యారావుకు వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే లలితకుమారి, రాంప్రసాదు దంపతులు రూ.25000 అందజేశారు. ఎస్.కోట సీనియర్ కార్యకర్త పొట్నూరి సాయిరాంనకు హీరో హోండా అందించారు. కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, రాయవరపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోండి

కొత్తవలస / రూరల్: కొత్తవలస మండలంలో ఇళ్ల స్థలాలు అవసరమైన వారు 26న దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కె.శ్రీనివాసరావు సూచించారు. దరఖాస్తులు స్వీకరణ అనంతరం, పరిశీలించి, గ్రామాల వారీగా మంజూరు చేస్తామని చెప్పారు.

నిమ్మలపాలెంలో 24నే రైతు సేవలో రెవెన్యూ శాఖ

నిమ్మలపాలెంలో 25న నిర్వహించాల్సిన రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని 24కు మార్చామని తహసీల్దార్‌శ్రీనివాసరావు తెలిపారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

శృంగవరపుకోట : వివిధ పోటీ పరీక్ష లకు విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు మనోజ్ఞ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ కె.మోహన్ తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఆసక్తి గల విద్యార్థు లు ఈనెల 25లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 72879 45524, 9951110529ను సంప్రదించాలని సూచించారు.

ఆలయాల ధర్మకర్త కన్నసుబ్బారావు మృతి

కొత్తవలస : రామచంద్రపురంలోని ఉమామహేశ్వర ఆలయం, రాజా థియేటర్ సమీపంలోని అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర ఆలయాల శాశ్వత ధర్మకర్త రాపర్తి కన్న సుబ్బారావు(85) ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎంపీపీ రాజన్న, మాజీ ఎంపీపీ జయప్రకాష్ వివిధ గ్రామాల ప్రజలు సోమవారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

హామీలు నెరవేర్చేందుకు చర్యలు

కొత్తవలస రూరల్ : గిరిజన వర్సిటీకి సంబంధించి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామని తహసీల్దార్ కె.శ్రీనివాసరావు తెలిపారు. రైతులకు అన్యాయం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. రైతులకు ఇస్తామన్న 180 ఎకరాల సాగు భూమిని చదును చేయిస్తున్నామన్నారు. ఇళ్ల స్థలాల పట్టాల మంజూరుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రైతులు అపోహలు, అనుమానాలను వీడి వర్సిటీ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

బోర్‌వెల్స్ మూతలపై దృష్టి సారించండి

జామి : జామి మండలంలోని వివిధ గ్రామాల్లోని పొలాల్లో బోర్‌వెల్స్ తీయించి, అడ్డుగా మూతలు వేయకుండా ఉంటే వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఆనందరావు సూచించారు. సోమవారం ఆయన వీరితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఫైల్స్ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఆనందరావు

ఘనంగా వరుణయాగం


వీరభద్రస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వరుణయాగం

లక్కవరపుకోట: ఎల్.కోట వీరభద్రస్వామి ఆలయంలో వేద పండితుడు అక్కాజోశ్యుల శ్రీహరిశర్మ సారథ్యంలో వర్షాల కోసం వరుణయాగం నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. 1001 కలశాలతో శివునికి జలాభిషేకం చేపట్టారు. ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, రాంప్రసాద్ దంపతులు, శ్రీనాథుల పెదబాబు, పద్మావతి దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ యాగం నిర్వహిస్తుండగా మధ్యాహ్నం 3 గంటల సమయంలో కొద్దిపాటి వర్షం కురవడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

నేడు ముత్యాలమ్మ పండుగ



జామి : జామిలో మంగళవారం గ్రామ దేవత ముత్యాలమ్మ పండుగ ఘనంగా నిర్వహించనున్నట్టు నిర్వాహక కమిటీ తెలిపింది. ఈ పండుగ ప్రకటించిన తర్వాత రోజు నుంచి గ్రామంలో వర్షాలు పడ్డాయన్నారు. ప్రజలు ఉదయం నుంచి గుడికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఎంఆర్ టీకాతో చిన్నారులకు రక్షణ


టీకా ధ్రువీకరణ పత్రాలతో విద్యార్థులు, వైద్య సిబ్బంది

జామి : ఎంఆర్ టీకా చిన్నారులకు తట్టు, రుబెల్లా వ్యాధుల రాకుండా రక్షిస్తుందని వైద్యాధికారి ధనుంజయ నాయుడు అన్నారు. సోమవారం విజినిగిరి ఆశ్రమంలోని ప్రైవేటు పాఠశాలలో 177 మందికి ఎంఆర్ టీకా వేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతీ చిన్నారికి టీకా వేసేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు టీకా వేసినట్టు ధ్రువీకరణ పత్రాలను జారీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్.అనిల్‌ప్రేమ్‌కుమార్, ఏఎన్ఎంలు గీతాంజలి, అశ్వని, హెల్త్ అసిస్టెంట్ సన్యాసిరావు, ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించండి

● యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటనాయుడు

కొత్తవలస : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 10 నెలల పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జి.వెంకటనాయుడు డిమాండ్ చేశారు. ఇటీవల యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సమస్యలపై చర్చించామన్నారు. సీపీఎస్ రద్దు కోరుతూ సెప్టెంబరు 1న నిర్వహించనున్న మిలియన్ మార్చ్ జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణలో ఉన్న ఏపీ ఉపాధ్యాయులను సొంత రాష్ట్రానికి బదిలీకి అనుమతులు మంజూరు చేయాలన్నారు.

ఉత్తరాంధ్ర కళాకారులతో సినిమాయే లక్ష్యం

● సినీ దర్శకుడు పీసీ ఆదిత్య

వేపాడ : ఉత్తరాంధ్ర కళాకారులతో సినిమా తీయడమే లక్ష్యమని సినీ దర్శకుడు పీసీ ఆదిత్య అన్నారు. సోమవారం వేపాడ వచ్చిన ఆయన విలేఖరులతో మాట్లాడారు. కుమ్మపల్లికి చెందిన తాను సినీ పరిశ్రమలో చేరి సుమారు 25 ఏళ్లయిందని చెప్పారు. దాసరి స్ఫూర్తితో సినిమా తీసేందుకు నడుం బిగించానన్నారు. ఆయన వెంట డి.సూర్యప్రకాశ్, నిర్మాత మండాడి అరవిందరెడ్డి, చిక్కాల సాంబశివరావు తదితరులు ఉన్నారు.


షూటింగ్ స్పాట్‌లో దర్శకుడు పీసీ ఆదిత్య (ఎడమ నుంచి మొదటి వ్యక్తి)

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస---------------------లై
శ్రీవెంకటేశ్వర -----జయజానకినాయక

కొత్తవలస

శ్రీజయ--------నేనే రాజు..నేనే మంత్రి
శ్రీరాజా--------------------------లై
శ్రీలక్ష్మీనరసింహ---జయజానకినాయక

జామి

జ్యోతి-----------------ఆనందోబ్రహ్మ

నిరవధిక దీక్షలో గ్రామీణ డాక్‌సేవకులు

సాలూరు: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సాలూరు సబ్‌డివిజన్ పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక దీక్ష చేపట్టారు. ఏఐజీడీఎస్‌యూ సంబంధించిన సవరణలతో కమలేష్ చంద్ర కమిటీ నివేదికను అమలు చేయాలని, 8గంటల పని కల్పించి రెగ్యులర్ చేయాలని, ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్, మద్రాస్ క్యాట్ బెంచ్ తీర్పుల ప్రకారం జీడీఎస్‌లకు పెన్షన్ మంజూరు చేయాలని దీక్ష చేపట్టారు. కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.


దీక్షలో తపాలా ఉద్యోగులు

పుస్తక పఠనంతో విజ్ఞానం

సాలూరు: ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవటం అలవాటుగా మార్చుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్సీ గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సోమవారం పట్టణ ప్రధాన రహదారి పక్కన విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రధానంగా పిల్లలకు పుస్తకం చదవటం ఒక హాబీగా మార్చాలన్నారు. విద్యార్థులు చదువుతో జీవితంలో ఏదైనా సాధించాలంటే దానికి పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సెల్‌ఫోన్ సంస్కృతిని విడనాడి పుస్తకాలపై శ్రద్ధ చూపాలన్నారు. సీపీఐ నేత సిద్దాబత్తుల రామచంద్రరావు పాల్గొన్నారు.


పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్సీ సంధ్యారాణి

ఆకర్షణీయంగా ప్రధాన కూడళ్లు

సాలూరు: పట్టణంలోని ప్రధాన కూడళ్లను సుందరంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి అన్నారు. శివాజీ జంక్షన్‌లో శివాజీ విగ్రహం చుట్టూ నాటిన పచ్చని మొక్కలు, సిమెంట్ కాంక్రీట్ పనులను సోమవారం ఆమె పరిశీలించారు. జాతీయ నాయకుల విగ్రహాల వద్ద, ప్రధాన కూడళ్లను అందంగా తీర్చిదిద్దటానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. ప్రజలను ఆకట్టుకునేలా ఆయాప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు. అభివృద్ధి పనులపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పనులు రూ. 30వేలతో చేపట్టినట్లు కమిషనర్ ఎంఎం నాయుడు తెలిపారు. గొర్లె మాధవరావు, ఏఈ ఫరూక్, చక్రి పాల్గొన్నారు.


శివాజీ బొమ్మ వద్ద చేపట్టిన అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్

మంత్రిని బర్తరఫ్ చేయాలని ఫిర్యాదు

సాలూరు: దళితులను కించపరిచేలా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని పదవి నుంచి తొలగించాలని కోరుతూ సోమవారం దళిత సంఘం నాయకుడు ఎండ. గోపాలరావు, అర్జునరావు తదితరులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం గోపాలరావు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన పదవిలో కొనసాగుతూ దళితులను మానసికంగా బాధపెట్టేలా మంత్రి మాట్లాడటం విచారకరమన్నారు. ఎస్సీ,ఎస్టీలను కించపరిచేలా వాఖ్యలు చేసిన టీడీపీ నేతలు దళితులను ఓటు అడిగే హక్కును కోల్పోయారన్నారు.


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న దళిత నాయకులు

ఏజెన్సీలో మెడికల్ కాలేజీ స్థాపించాలి

● మాజీ ఎంపీ డీవీజీ శంకరరావు


మాజీ ఎంపీ శంకరావు

సాలూరు రూరల్: ప్రభుత్వం పార్వతీపురం ఏజెన్సీలో మెడికల్ కా లేజీ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ డీవీజీ శంకరరావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షించాలన్నారు. మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత విద్యార్థుల్లో మెడిసిన్ కోర్సు అభ్యసించాలనే ప్రేరణ మరింత పెరుగుతుందన్నారు. వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ సత్వరం మం జూరు చేయాలని కోరారు.

మామిడిపల్లి పంచాయతీలో వీడిన ప్రతిష్టంభన

● 12 తీర్మానాలకు సభ్యుల ఆమోదం

సాలూరు రూరల్: మామిడిపల్లి పంచాయతీ సమావేశంలో తీర్మానాలను ఎట్టకేలకు సభ్యులు ఆమోదించారు. సోమవారం సర్పంచ్ కోడికాళ్ల శాంతమ్మ అధ్యక్షత సమావేశం జరిగింది. ఇప్పటివరకు పంచాయతీలో 12 మంది సభ్యులు ఒకవైపు, సర్పంచ్ ఒక్కరే మరోవైపుగా చీలి పోయారు. దీంతోపాటు సమావేశాలు జరగడంలేదని కలెక్టర్‌కు ఫిర్యాదులు వెళ్లాయి. అధికారులు చర్యలు చేపట్టారు. కాగా, గతసమావేశంలో సభ్యులు పూర్తిగా హాజరైనా, ఎటువంటి తీర్మానాలు ఆమోదించలేదు. పంచాయతీలో లక్షలాది రూపాయల నిధులున్నా ఖర్చు చేయలేని పరిస్థితి నెలకొంది. ఈనేపథ్యంలో సోమవారం జరిగిన సమావేశంపై గ్రామస్థుల్లో ఆసక్తిని రేపింది. 12 మంది వార్డు సభ్యుల్లో కేవలం ఈ సమావేశానికి ఐదుగురు మాత్రమే హాజరయ్యారు. సర్పంచ్‌తో కలసి ఆరుగురయ్యారు. కోరం సరిపోవడంతో సమావేశాన్ని నిర్వహించారు. గతసమావేశంలో 31 అంశాలను ఆమోదం కోసం అజెండాలో పెట్టారు. ఈ సారి కేవలం 12 అంశాలనే సభ్యుల ముందుంచారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు నిర్వహణ, వీధి దీపాలు, అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు, సిబ్బంది జీతాలు తదితర అంశాలను అజెండాలో పెట్టారు. సమావేశంలో సభ్యులు చర్చించారు. పంచాయతీ అభివృద్ధికి సభ్యులు ఆమోదం కావాలని సర్పంచ్ శాంతమ్మ కోరారు. గ్రామ కార్యదర్శి ఆకుల ప్రవీణ్ పంచాయతీ పరిస్థితి, నిధులున్న విషయం వివరించారు. తీర్మానాలు ఆమోదిస్తే అభివృద్ధికి వీలవుతుందని, ఇందుకు సభ్యులు సహకరించాలని కోరారు. ఎట్టకేలకు అజెండా అంశాలను ఉపసర్పంచ్ డొంక గోపాలస్వామి, ఒకటి, రెండో, ఐదు, పదో వార్డుల సభ్యులు ఎస్ఆర్‌టీపీ కృష్ణంరాజు, పొట్టంగి బంగారునాయుడు, కిలారి రమణమ్మ, కళ్లికోట పార్వతి ఆమోదించారు. మిగిలిన వారు అంగీకారం తెలిపారు. దీంతో పంచాయతీలో ఇప్పటికి వరకు నెలకొన్న ప్రతిష్టంభన వీడినట్లయింది.

విద్యార్థి సమగ్రాభివృద్ధే ధ్యేయం కావాలి

సాలూరు రూరల్: విద్యార్థి సమగ్రావృద్ధికి దోహదపడేలా బోధన ఉండాలని పి. కోనవలస స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్. బి. ఈశ్వరరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలో మామిడిపల్లి, కందులపథం, కురుకూటి, కొత్తవలస,తోణాం, బాగువలస, బోరబంద పాచిపెంట మండలంలో పి. కోనవలస, కొత్తవలస, పాంచాళి, మాతుమూరు, సరాయివలస, వేటగానివలస, బడ్నాయికవలస, పి. కోనవలస గిరిజన గురుకుల స్కూల్ కాంప్లెక్స్‌ల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు అవుట్ కమ్ అంశంపై టెలికాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడారు. పాఠం విద్యార్థికి పూర్తిగా అవగాహనయ్యేలా శ్రద్ధ చూపాలన్నారు. ఇందుకు టీఎల్ఎం వినియోగించాలన్నారు. ఎండీఎం రికార్డును సులువుగా రాసే విధానాన్ని వివరించారు. విద్యార్థులకు ఆంగ్లం సులభరీతిలో బోధించడానికి తాను తయారు చేసిన పుస్తకాన్ని వివరించారు. తమ పాఠశాలల్లో ముందుగా ఈ తరహాలో బోధిస్తామని తెలిపారు. అనంతరం టెలికాన్ఫరెన్స్ ద్వారా విద్యానిపుణులు ఉపాధ్యాయులకు ఒకటి నుంచి ఐదు వరకు వివిధ పాఠ్యాంశాల బోధన, అవుట్ కమ్ రాబట్టే విధానాన్ని వివరించారు. సీఆర్పీ కె. శంకరరావు, ఉపాధ్యాయులు నాయుడు ప్రభాకర్, సీహెచ్ శ్రీనివాసరావు, రాముడు, ఈశ్వరరావు, పెంట సునీత పాల్గొన్నారు.


టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు

ప్రధాని జీవనజ్యోతి బీమాతో పేదలకు అండ


బీమా పరిహారం అందిస్తున్న ఆంధ్రా బ్యాంక్ బీఎం

సాలూరు రూరల్: ప్రధాని జీవనజ్యోతి బీమా యోజన పథకం పేదలకు భరోసానిస్తోందని ఆంధ్రాబ్యాంక్ సాలూరు బ్రాంచి మేనేజర్ ఎస్.ఎస్. రామలింగేశ్వరరావు అన్నారు. సోమవారం శివరాంపురానికి చెందిన జరజాపు లక్ష్మికి ఈ పథకంలో మంజూరైన పరిహారాన్ని శివరాంపురం విశాఖ డెయిరీ పాలసొసైటీ అధ్యక్షుడు రామ్మి సూర్యనారాయణ సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ బీమా పథకంలో కేవలం ఏడాదికి రూ.330 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ పథకం 50 ఏళ్ల లోపు వయస్సు వారికి వర్తిస్తుందన్నారు. 70 ఏళ్ల లోపు వారికి మరో బీమా పథకం ప్రధాని మోదీ ప్రవేశపెట్టారన్నారు. పాలసొసైటీ అధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ పాడి రైతు తిరుపతితో ఈ బీమా కట్టించామన్నారు. ఆయన మృతి చెందడంతో ఈ పరిహారం ఆ కుటుంబాన్ని ఆదుకుంటుందన్నారు.

ఆక్రమణలతో సమస్యలు

సాలూరు: ఆక్రమణలతోనే పారిశుధ్య సమస్య నెలకొంటోందని మున్సిపల్ కమిషనర్ ఎంఎం నాయుడు అన్నారు. సోమవారం పట్టణంలోని పెదకోమటిపేటలో నిర్మిస్తున్న కాలువ పనులను ఆయన పరిశీలించారు. ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలన్నారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆక్రమణలు పూర్తిగా తొలగించిన తర్వాతే కాలువ నిర్మాణ పనులు జరపాలని ఏఈ జాన్సన్‌కు ఆయన ఆదేశించారు.


కాలువ పనులు పరిశీలిస్తున్న కమిషనర్

మృతుని కుటుంబానికి పరిహారం


చెక్కు అందజేస్తున్న ట్రాన్స్‌కో ఏఈ, ఈఏలు

సాలూరు: పట్టణంలోని చాడావారి వీధిలో విద్యుదాఘాతంతో ఆరునెలల కిందట పి.సంతోష్‌కుమార్ మృతి చెందాడు. ఈనేపథ్యంలో మృతుడి తండ్రి జానకేశ్వరరావుకు ఏపీఈపీడీసీఎల్ మంజూరు చేసిన రూ.2లక్షల చెక్కును సోమవారం ఏఈ ఆర్.వి. అప్పారావు, ఈఏ బి. పెద్దినాయుడు అందజేశారు. విజ్ఞప్తి మేరకు మృతుని కుటుంబాన్ని ఆదుకున్న ఈపీడీసీఎల్ ఎండీ నాయక్‌కు వినియోగదారుల మండలి కార్యదర్శి సీతారాం, సువ్వాడ రమణ కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో విద్యుత్ సమస్యలపై వారు వినతి పత్రం సమర్పించారు.

హామీలు అమలు చేయాలి

● సీపీఎం రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

పాచిపెంట: ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలుచేయాలంటూ సోమవారం మండల కేంద్రంలో సీపీఎం మండల కార్యదర్శి కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. రైతులకు ఎరువులు, క్రిమిసంహారక మందులకు సరైన ధరకు అందించాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ బ్యాగ్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, జీఎస్‌టీ నుంచి చిరువ్యాపారులకు వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఎంనాయకులు చింతగడ గంగరాజు, జి.కల్యాణి, మజ్జి గౌరీశ్వరరావు, విజయమ్మ, పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 15న గ్యాస్ బుక్ చేసుకున్న సాలూరు పట్టణ వినియోగదారులకు నేడు గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	నేనే రాజు నేనే మంత్రి
శ్రీలక్ష్మి..	ఆనందో బ్రహ్మ
శ్రీరామ ..	జయ జానకి నాయక
వెంకటేశ్వర..	ఫిదా
సూర్యమహల్ ...	ప్రతిక్షణం

ఎస్టీలకు 9వ వార్డు కేటాయించండి

నెల్లిమర్ల: నెల్లిమర్ల నగర పంచాయతీలో 9వ వార్డును ఎస్టీలకు కేటాయించాలని టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ బయిరెడ్డి నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు నగర పంచాయతీ కమిషనర్ జయరామ్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. గతంలో అధికారులు జనాభా సర్వేచేసి 9వ వార్డును ఎస్టీలకు కేటాయించారని, తాజాగా విడుదల చేసిన వార్డుల రిజర్వేషన్లలో ఎస్టీలకు పదో వార్డుకు మార్పు చేశారన్నారు. ఈ మార్పు తీవ్ర అభ్యంతరకమని తెలిపారు. పదో వార్డు కన్నా 9వ వార్డులోనే ఎస్టీ జనాభా అధికంగా ఉన్నారన్నారు. గతంలో ప్రకటించిన విధంగానే ఎస్టీలకు తొమ్మిదో వార్డును కేటాయిస్తూ సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు.



జానకీదేవిని సన్మానిస్తున్న ఆదిభట్ల కుటుంబీకులు

హరికథా కళాకారిణి జానకీదేవికి సన్మానం

విజయనగరం టౌన్: హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు జయంత్యుత్సవాల్లో భాగంగా సీనియర్ హరికథా కళాకారిణి పతివాడ జానకీదేవిని సోమవారం ఘనంగా సన్మానించారు. ఆదిభట్ల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హరికథా కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆదిభట్ల నారాయణదాసు మునిమనవడు ఆనంద నారాయణదాసు, రామేశ్వరమ్మ, రాజ్యలక్ష్మీ మంజూష, డాక్టరు ఎన్‌వీ సూర్యనారాయణ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

● శాస్త్రవేత్త రవి కుమార్



శాస్త్రవేత్త రవికుమార్‌ను సన్మానిస్తున్న క్లబ్, పాఠశాల ప్రతినిధులు

దాసన్నపేట: యువత చేతుల్లోనే దేశభవిష్యత్ ఉందని శాస్త్రవేత్త వంగిపురపు రవికుమార్ అన్నారు. భారతదేశంలో పుట్టడమే గొప్ప అదృష్టంగా భావించాలని తెలిపారు. సోమవారం ఎలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో గురజాడ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపే శక్తి యువతపై ఉందని చెప్పారు. ప్రపంచంలో 36.8శాతం మంది టాపర్స్ మన భారతీయులేనని తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవన్నారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించే సంస్కృతిని నేటి యువత అలవర్చుకోవాలని సూచించారు. ఒక ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని చెప్పారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోకూడదని తెలిపారు. అనంతరం క్లబ్ వైస్ గవర్నర్ గురుప్రసాద్, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.వి.ఆర్. కృష్ణాజీలు రవికుమార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు పిన్నింటి సూర్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూడి శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై... ఉక్కు పాదం!

● గణేష్ కోవెల నుంచి గజపతినగరం రహదారిలో నిర్మాణాల తొలగింపు ● త్వరలో మరో ఆరు జంక్షన్లలోనూ



ప్రభుత్వ స్థలాల్లో ఉన్న ఇళ్లను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

విజయనగరం టౌన్: టౌన్ ప్లానింగు అధికారులు ఎట్టకేలకు ఆక్రమణలపై దృష్టి సారించారు. రోడ్ల విస్తరణలో బిజీగా వున్న అధికారులు గత కొంతకాలంగా ఆక్రమణల తొలగింపుపై దృష్టి కేంద్రీకరించలేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం గణేష్ ఆలయం నుంచి గజపతినగరం వెళ్లే రోడ్డును ఆక్రమించేసి కట్టిన షాపులు, కమ్మల ఇళ్లను తొలగించారు. పోలీసుల సహాయం కూడా తీసుకున్నారు. టౌన్ ప్లానింగు అధికారులు శోభన్‌బాబు, హరిదాసుల ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం ఉదయం ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఆయా ప్రాంతాల్లోకి వెళ్లి క్షణాల్లో ఆక్రమణలు తొలగించారు. ఈ సందర్భంగా స్థానికులకు, టౌన్ ప్లానింగు అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితి చక్కదిద్దారు.



ఇంటిపై కమ్మలు తొలగిస్తున్న దృశ్యం

పక్కా ప్రణాళికతోనే...

విజయనగరం పట్టణంలోని ఏడు ప్రధాన జంక్షన్లను అభివృద్ధి చేసే క్రమంలో ఆయా జంక్షన్‌లలోవున్న ఆక్రమణలు తొలగించేందుకు టౌన్ ప్లానింగు అధికారులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే ఏడు ప్రధాన జంక్షన్‌లకు సంబంధించి తొలి జంక్షన్‌గా వున్న గణేష్ ఆలయం నుంచి గజపతినగరం వెళ్లే రహదారిలో ఈ ఆక్రమణలు తొలగిస్తున్నారు. ఈ నెలాఖరులోగా విజయనగరం పట్టణంలోని మిగతా ఆరు ప్రధాన జంక్షన్‌లలో ఆక్రమణలు తొలగించేందుకు టౌన్ ప్లానింగు అధికారులు పక్కా ప్రణాళిక సిద్ధం చేశారు.

ఆక్రమణలు తొలగిస్తాం: టీపీవో అధికారులు

విజయనగరం పట్టణంలో నిబంధనలకు వ్యతిరేకంగా వున్న ఆక్రమణలను తొలగించేందుకు వెనుకాడబోమని టౌన్ ప్లానింగు అధికారులు శోభన్‌బాబు, హరిదాసులు చెప్పారు. గణేష్ కోవేల జంక్షన్‌లో వారు విలేఖరులతో మాట్లాడారు. రోడ్ల విస్తరణలో భాగంగా ప్రధాన రోడ్లలో ఆక్రమణలు తొలగిస్తున్నామని చెప్పారు. తాజాగా పట్టణంలోని ఏడు ప్రధాన జంక్షన్‌ల అభివృద్ధి చేసే నిమిత్తం ఈ ఆక్రమణలపై దృష్టిసారించామని, ప్రజలు సహకరించాలని కోరారు. త్వరలో కాలువలపై ఉన్న ఆక్రమణలు కూడా తొలగిస్తామన్నారు.

పక్కాగా ప్రగతి సర్వే

నెల్లిమర్ల: జాతీయ ప్రగతి సర్వే పటిష్టంగా నిర్వహించాలని డైట్ ప్రిన్సిపాల్ కె. అప్పారావు అన్నారు. సోమవారం మండలంలోని కొండవెలగాడ ఉన్నత పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయుల జాతీయ ప్రగతి సర్వేపై టెలీ కాన్ఫరెన్స్‌ను డైట్ ప్రిన్సిపాల్ అప్పారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసర్వే సక్రమంగా నిర్వహించాలన్నారు. విద్యారంగంలో సాధించిన ప్రగతిని పక్కాగా నమోదు చేయాలని తెలిపారు. అక్షరాస్యత, నిరక్షరాస్యత నమోదు ప్రకారం విద్యార్థులు, తల్లిదండ్రులు సాధించిన విద్యా ప్రగతిని పొందుపర్చాలని అన్నారు. 3,5 తరగతి విద్యార్థులకు జాతీయ ప్రగతి సర్వేపై పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఓ అంబళ్ల కృష్ణారావు, స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ పి.విక్టోరియారాణి, కార్యదర్శి ఆనందమూర్తి, ఉపాధ్యాయులు త్రినాధ్, పాల్గొన్నారు.

ఆక్రమణల్లో చెరువులు

● మండల సమావేశంలో నిలదీసిన సభ్యులు

● ఆరా తీస్తున్న తహసీల్దార్

పూసపాటిరేగ: మండలంలోని చింతపల్లి, పతివాడ బర్రిపేట గ్రామాల పరిధిలోగల చెరువుల ఆక్రమణలపై స్థానిక తహసీల్దారు ఎర్నాయుడు ఆరాతీశారు. చింతపల్లి గ్రామంలోగల పెద్దగెడ్డలో కొందరు చేపల చెరువుల ఏర్పాటుకు గాను గెడ్డను ఆక్రమించుకొని చెరువులు తవ్వారని స్థానికులు తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై మండల సర్వసభ్య సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు మైలపల్లి తాత అధికారులను నిలదీశారు. దీంతో ఏ మేరకు ఆక్రమణలు జరిగాయన్న విషయమై తహసీల్దారు సంబంధిత అధికారులను విచారణ నిమిత్తం పంపించారు. పతివాడ బర్రిపేటలో కూడా ఈవిధమైన ఆక్రమణలు జరిగినట్లు తహసీల్దారు దృష్టికి వచ్చాయి. వీటిపై తగు విచారణ నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. ఆక్రమణల్లో ఉన్న చెరువుల్లో చేపల పెంపకానికి సంబంధిత వ్యక్తులు మత్స్యశాఖకు దరఖాస్తులు కూడా చేసుకున్నారు. దీంతో తహసీల్దార్ ఎర్నాయుడు ఈ చెరువులపై ఆరా తీశారు. సంబంధిత సర్వే నెంబర్లు ప్రభుత్వ భూములా కాదా అన్న విషయమై సిబ్బందితో చర్చించారు. సమగ్ర విచారణ చేపట్టి ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రింగురోడ్డు: పట్టణంలో విద్యుత్ లైన్లు మరమ్మతులు కారణంగా మంగళవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ ప్రసాద్ తెలిపారు. కలెక్టరేట్, కంటోన్మెంట్, బాలాజీ మార్కెట్ పావనీనగర్, కేఎల్‌పురం, రెవెన్యూ కాలనీ, ఆర్టీఏ కార్యాలయం, అరుంధతీ నగర్, ద్వారపూడి రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఆంగ్లంపై పట్టు సాధిస్తే ఉన్నత శిఖరాలు

దాసన్నపేట: ఆంగ్లంపై పట్టుసాధిస్తే ఉన్నతశిఖరాలు అధిరోహించవచ్చని నారాయణ స్కూల్ విజయనగరం డివిజన్ డీన్ శేషు అన్నారు. రింగురోడ్డులో గల నారాయణ స్కూల్‌లో ఇంగ్లీషు క్లబ్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. చంద్రమౌళి, సాఫ్ట్‌స్కిల్ శిక్షకురాలు నవ్య, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. గిరిజాప్రసన్న, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీన్ శేషు

లీకేజీలకు చెక్!

● ఎట్టకేలకు స్పందించిన మున్సిపల్ యంత్రాంగం

● శివారు కాలనీలకు నీరందించేలా చర్యలు

విజయనగరం టౌన్: పైపులైన్లు లీకేజీ, వృథా నీటిని అరికట్టడంపై మున్సిపాలిటీ దృష్టి కేంద్రీకరించింది. వార్డుల్లో ఎక్కడెక్కడ ఈ సమస్య ఉన్నది గుర్తించే పనిలో పడింది. మున్సిపల్ ఫిట్టర్లు, వర్కర్లు వాటిని మరమ్మతులు చేస్తున్నారు. విజయనగరం పట్టణానికి నెల్లిమర్ల, రామతీర్థాలు, ముషిడిపల్లి వాటర్‌వర్క్స్ నుంచి పైపులైన్ల నుంచి నీరు సరఫరా అవుతోంది. ఎప్పటికప్పుడు పైపులైన్లు లీకేజీల వల్ల నీరు వృథా కావడంతో పాటు శివారు కాలనీలకు అందని పరిస్థితి. నెల్లిమర్ల, రామతీర్థాల నుంచి నెల్లిమర్ల వాటర్ ట్యాంకునకు వచ్చే సందర్భంలో ఊటగెడ్డతో పాటు, పూల్‌బాగ్ ప్రాంతంలో ఎక్కువగా పైపులైన్లకు లీకేజీ అవుతోంది. ఇటీవల పూల్‌బాగ్ రోడ్డులో పైపులైన్లు లీకేజీ కావడంతో సోమవారం ఫిట్టర్లు కొళాయిలకు సంబంధించి 12మంది సిబ్బంది మరమ్మతుల పనుల్లో పాల్గొన్నారు. అదే రోడ్డులో పైపులైన్లకు ఎక్కడెక్కడ లీకులున్నాయో గ్రహించి సరిచేశారు.

వృథా నీటిపై కూడా...

విజయనగరం పట్టణంలో 456 పబ్లిక్, 18,457 వ్యక్తిగత కొళాయిలు ఉన్నాయి. సగానికిపై కొళాయిలకు ట్యాపులు లేకపోవడంతో నీరు వృథా అవుతోంది. ట్యాపులు బిగించినట్లయితే సగం సమస్య తీరినట్టే. స్థానికంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ద్వారా, ట్యాపులు బిగించడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని మున్సిపాలిటీ భావిస్తోంది.



పూల్‌బాగ్ రోడ్డులో పైపులైన్లు సరి చేస్తున్న సిబ్బంది

డయల్ యువర్ కలెక్టర్‌కు 9 ఫిర్యాదులు

కలెక్టరేట్: కలెక్టరేట్‌లోని చాంబర్‌లో సోమవారం డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమస్యలపై తొమ్మిది మంది ఫోన్ చేసి సమస్యలు తెలియజేశారు. ఈ ఫిర్యాదులను డీఆర్వో రాజకుమార్ స్వీకరించారు. వీటిని ఆయా శాఖల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. గ్రీవెన్స్‌సెల్ నిర్వహిస్తుండగా కలెక్టరు తన చాంబర్‌కు వెళ్లడంతో కొన్ని శాఖల అధికారులు మధ్యలోనే జారుకున్నారు.

‘స్వచ్ఛ విజయనగరం’ అందరి బాధ్యత

● అక్టోబర్ 2నాటికి 1.25లక్షల మరుగుదొడ్లు నిర్మించాలి ● వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయొద్దు ● జాయింట్ కలెక్టర్ నాగేశ్వరరావు

కలెక్టరేట్: స్వచ్ఛ విజయనగరం సాధనలో మండల స్థాయి అధికారులు, ప్రత్యేకాధికారులు భాగస్వాములు కావాలని జాయింట్ కలెక్టర్ కె.నాగేశ్వరరావు అన్నారు. కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అక్టోబరు 2 నాటికి 1.25 లక్షలు మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయడంతో పాటు 330 గ్రామ పంచాయతీలను బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. వనం-మనం కార్యక్రమంలో అధికారులకు నిర్దేశించిన మొక్కల లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. ఉపాధి హామీ పనులతో చేపడుతున్న సీసీ రోడ్లు నిర్మాణం, అంగన్‌వాడీ భవనాలు, పంచాయతీ భవనాలు, శ్మశాన వాటికలు, ఆటస్థలాల నిర్మాణం, పారం పాండ్స్, జల సంరక్షణ పనులు, హౌసింగ్ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం తదితర పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎన్టీఆర్ గ్రామీణ పట్టణ పథకం కింద చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రైతు సేవలో రెవెన్యూ శాఖలో వచ్చిన వినతులు సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. మీ కోసం, జన్మభూమి, ప్రజా పరిష్కార వేదిక ద్వారా వచ్చిన వినతులను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. రైతులకు కౌలు రైతులకు భూ హక్కు పత్రాలు మంజూరు చేసి, బ్యాంకురుణాలు సకాలంలో అందించడానికి చర్యలు చేపట్టాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. మాతాశిశు మరణాలు నిరోధించడానికి ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని తెలిపారు. తట్టు, రుబెల్లా వ్యాధులు నిర్మూలనకు టీకా కార్యక్రమంలో 9నెలల నుంచి 15 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో డీఆర్వో రాజ్‌కుమార్, జడ్పీ సీఈవో అనిత, ప్రత్యేక ఉప కలెక్టర్లు శ్రీలత, బాలత్రిపుర సుందరి, హౌసింగ్ పీడీ రమణమూర్తి, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ జేడీలు లీలావతి, డాక్టర్ సింహాచలం, ఉద్యానవశాఖ డీడీ లక్ష్మీనారాయణ, మార్కెటింగ్ శాఖ ఏడి శ్రీనివాసరావు, మహిళాశిశు సంక్షేమశాఖ పీడీ ఏఈ రాబర్ట్సు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సునీల్ రాజ్‌కుమార్, ఎస్సీ, బీసీ, కార్పోరేషన్ ఈడీలు రాజు, నాగరాణి, సర్వేశాఖ ఏడీ గోపాలరావు, డీఈవో అరుణకుమారి, ఎస్ఎస్ఎ పివో లక్ష్మణరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మజ, డీసీహెచ్ఎస్ డాక్టర్ ఉషశ్రీ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న వివిధ శాఖల అధికారులు

దళిత ఉద్యమ నేత ‘పాకా’

● బీజేపీ నాయకుడు చలపతిరావు
● రాజారావు విగ్రహావిష్కరణ

దాసన్నపేట: దళితుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేసిన నాయకుడు పాకా రాజారావు అని బీజేపీ జాతీయనేత పి.వి.చలపతిరావు కొనియాడారు. రింగురోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలోని పాకా రాజారావు విగ్రహాన్ని సోమవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం టౌన్‌సెంటర్ లేఅవుట్‌లో ఏర్పాటు చేసిన ఆవిష్కరణ సభలో మాట్లాడారు. బీజేపీ ఎంపీ అభ్యర్థిగా బొబ్బిలి నుంచి ఎమ్మెల్యేగా రాజాం నుంచి పోటీ చేశారన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యదర్శిగా, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా వివిధ హోదాల్లో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. గరివిడి కళాశాలలో హిస్టరీ అధ్యాపకుడిగా పనిచేసి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థితికి చేరేలా పాటుపడ్డాన్నారు. మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి లోగిశ రామకృష్ణ మాట్లాడుతూ దళిత నాయకుడిగా ఉంటూ అంబేద్కర్ జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహం, భవన నిర్మాణానికి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని చెప్పారు. దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు దారా సాంబయ్య మాట్లాడుతూ జిల్లాలో దళితులు అభివృద్ధికి పాకా రాజారావు ఎనలేని కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పెద్దింటి జగన్మోహన్‌రావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రొంగలి పోతన్న, బీజేపీ నాయకులు భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, పాకలపాటి సన్యాశిరాజు, పి.వి.వి.గోపాలరాజు, పాకా ప్రమీళారాణి, పి.శ్రీనివాసరావు, గీతారెడ్డి, చాంద్, నీలాపుదేవి, పి.సంతోష్‌కుమార్, శంకరరావు, షకీల్, కె.వెంకటరమణ, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణ సభలో మాట్లాడుతున్న బీజేపీ నేత చలపతిరావు

నిరవధిక దీక్షలో
గ్రామీణ డాక్ సేవకులు

సాలూరు: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సాలూరు సబ్‌డివిజన్ పరిధిలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక దీక్ష చేపట్టారు. ఏఐజీడీఎస్‌యూ సంబంధించిన సవరణలతో కమలేష్ చంద్ర కమిటీ నివేదికను అమలు చేయాలని, 8గంటల పని కల్పించి రెగ్యులర్ చేయాలని, ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్, మద్రాస్ క్యాట్ బెంచ్ తీర్పుల ప్రకారం జీడీఎస్‌లకు పెన్షన్ మంజూరు చేయాలని దీక్ష చేపట్టారు. కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

గజపతినగరం రూరల్: గ్రామాల్లో అధికారులు విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేదిలేదని తహసీల్దార్ బి.శేషగిరిరిరావు హెచ్చరించారు. సోమవారం తన కార్యాలయంలో వీఆర్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఇప్పటి వరకు నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ సభలకు సంబంధించి దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలన్నారు. పరిష్కారం కాని సమస్యలపై దృష్టి సారించాలన్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ సంజీవరావు, సీఎస్‌డీటీ మూర్తి పాల్గొన్నారు.

ఇకనుంచి మీసేవలో భూమి శిస్తు చెల్లింపు

గంట్యాడ: భూమి శిస్తు రైతులు నేరుగా మీసేవ కేంద్రాల్లో చెల్లించుకోవచ్చని తహశీల్దార్ నీలకంఠరావు చెప్పారు. ఈచెల్లింపుల్లో జిల్లాలో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైనట్లు చెప్పారు. ప్రస్తుత సంవత్సరం బకాయి ఉన్న శిస్తు వివరాలను రైతులు వారీగా అప్‌లోడ్ చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం డిమాండ్ నోటిసులు ఇస్తామన్నారు. మండలంలో ఈ ఏడాదికి రూ. 15.92 లక్షల బకాయి ఉందన్నారు.

మంత్రిని బర్తరఫ్ చేయాలని ఫిర్యాదు

సాలూరు: దళితులను కించపరిచేలా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని పదవి నుంచి తొలగించాలని కోరుతూ సోమవారం దళిత సంఘం నాయకుడు ఎండ. గోపాలరావు, అర్జునరావు తదితరులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనం తరం గోపాలరావు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన పదవిలో కొనసాగుతూ దళితులను మానసికంగా బాధపెట్టేలా మంత్రి మాట్లాడటం విచారకరమన్నారు. ఎస్సీ,ఎస్టీలను కించపరిచేలా వాఖ్యలు చేసిన టీడీపీ నేతలు దళితులను ఓటు అడిగే హక్కును కోల్పోయారన్నారు.

ఏజెన్సీలో మెడికల్ కాలేజీ స్థాపించాలి

● మాజీ ఎంపీ డీవీజీ శంకరరావు

సాలూరు రూరల్: ప్రభుత్వం పార్వతీపురం ఏజెన్సీలో మెడికల్ కా లేజీ ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ డీవీజీ శంకరరావు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షించాలన్నారు. మెడికల్ కళాశాల ఏ ర్పాటు చేస్తే ఈ ప్రాంత విద్యార్థుల్లో మెడిసిన్ కోర్సు అభ్యసించాలనే ప్రేరణ మరింత పెరుగుతుందన్నారు. వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ సత్వరం మంజూరు చేయాలని కోరారు.

సీపీఎస్ విధానంపై నిరసన ర్యాలీ

గజపతినగరం రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తు సెప్టెంబర్ 1న నిర్వహించనున్న మిలీయన్ మార్స్ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, సిబ్బంది గోడ పత్రికను విడుదల చేశారు. సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు జీవన భద్రత లేకుండా పోయిందన్నారు. పదవీ విరమణ తరువాత ప్రభుత్వంనుంచి ఎటువంటి సహాయంలేక పోవడంతో తీవ్రంగా నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ విధానం తో ప్రభుత్వ రంగంలో ఉన్నా ప్రైవేట్‌లో పనిచేస్తున్నట్లుగానే ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించడం దారుణమన్నారు. ఈ నేపథ్యంలో చేపడుతున్న నిరసన ర్యాలీలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హామీలు అమలు చేయాలని సీపీఎం రాస్తారోకో

పాచిపెంట: ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలుచేయాలంటూ సోమవారం మండల కేంద్రంలో సీపీఎం మండల కార్యదర్శి కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. రైతులకు ఎరువులు, క్రిమిసంహారక మందులకు సరైన ధరకు అందించాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

పోలీసు అధికారులు

వన్‌టౌన్ సీఐ	9440795914
టూటౌన్ సీఐ	9440795923
విజయనగరంరూరల్ సీఐ	9440795937
వన్‌టౌన్ ఎస్ఐ-1	9440795921
వన్‌టౌన్ ఎస్ఐ-2	9885860461
టూటౌన్ ఎస్ఐ-1	9440795916
టూటౌన్ ఎస్ఐ-2	9989869420
రూరల్ ఎస్ఐ	9440795917
ట్రాఫిక్ ఎస్ఐ	9440904737
ట్రాఫిక్ ఎస్ఐ	9491404508
ట్రాఫిక్ ఎస్ఐ	7386988155
ఉమెన్ పీఎస్ ఎస్ఐ	9642998834

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	: జయజానకి నాయక
న్యూపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
రంజని	: ఫిదా
శివరంజని	: ఆనందో బ్రహ్మ
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: లై
లీలామహల్	: జయజానకి నాయక
ఎన్‌సీఎస్	: నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

ఆనందో బ్రహ్మ, నేనే రాజు నేనే మంత్రి, జయజానకి నాయక, లై, అనబెల్

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	44-00
టమోటా(హైబ్రిడ్)	42-00
వంకాయలు	27-00
బీరకాయలు	22-00
బెండకాయలు	24-00
కాకర కాయలు	22-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	30-00
క్యారెట్	34-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	23-00
బంగాళదుంపలు	10-00
అల్లం	58-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	50-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	30,150-00
22 క్యారెట్లు	27,740-00
వెండి కిలో	40,500-00

ఎస్సీలకు 9వ వార్డు కేటాయించండి

నెల్లిమర్ల: నెల్లిమర్ల నగర పంచాయతీలో 9వ వార్డును ఎస్సీలకు కేటాయించాలని టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ బయిరెడ్డి నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు నగర పంచాయతీ కమిషనర్ జయరామ్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. గతంలో అధికారులు జనాభా సర్వేచేసి 9వ వార్డును ఎస్సీలకు కేటాయించారని, తాజాగా విడుదల చేసిన వార్డుల రిజర్వేషన్లలో ఎస్సీలకు పదో వార్డుకు మార్పు చేశారన్నారు. ఈ మార్పు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. పదో వార్డు కన్నా 9వ వార్డులోనే ఎస్సీ జనాభా అధికంగా ఉన్నారన్నారు. గతంలో ప్రకటించిన విధంగానే ఎస్సీలకు తొమ్మిదో వార్డును కేటాయిస్తూ సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు.


జానకీదేవిని సన్మానిస్తున్న ఆదిభట్ల కుటుంబీకులు

హరికథా కళాకారిణి జానకీదేవికి సన్మానం

విజయనగరం టౌన్: హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు జయంత్యుత్సవాల్లో భాగంగా సీనియర్ హరికథా కళాకారిణి పతివాడ జానకీదేవిని సోమవారం ఘనంగా సన్మానించారు. ఆదిభట్ల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ హరికథా కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆదిభట్ల నారాయణదాసు మునిమనవడు ఆనంద నారాయణదాసు, రామేశ్వరమ్మ, రాజ్యలక్ష్మి మంజూష, డాక్టరు ఎన్వీ సూర్యనారాయణ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

● శాస్త్రవేత్త రవి కుమార్



శాస్త్రవేత్త రవికుమార్‌ను సన్మానిస్తున్న క్లబ్, పాఠశాల ప్రతినిధులు

దాసన్నపేట: యువత చేతుల్లోనే దేశభవిష్యత్ ఉందని శాస్త్రవేత్త వంగిపురపు రవికుమార్ అన్నారు. భారతదేశంలో పుట్టడమే గొప్ప అదృష్టంగా భావించాలని తెలిపారు. సోమవారం ఎలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో గురజాడ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపే శక్తి యువతపై ఉందని చెప్పారు. ప్రపంచంలో 36.8శాతం మంది టాపర్స్ మన భారతీయులేనని తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవన్నారు. తల్లిదండ్రులు, గురువులను గౌరవించే సంస్కృతిని నేటి యువత అలవర్చుకోవాలని సూచించారు. ఒక ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని చెప్పారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోకూడదని తెలిపారు. అనంతరం క్లబ్ వైస్ గవర్నర్ గురుప్రసాద్, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.వి.ఆర్. కృష్ణాజీలు రవికుమార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు పిన్నింటి సూర్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూడి శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై... ఉక్కుపాదం!

● గణేష్ కోవెల నుంచి గజపతినగరం రహదారిలో నిర్మాణాల తొలగింపు ● త్వరలో మరో ఆరు జంక్షన్లలోనూ


ప్రభుత్వ స్థలాల్లో ఉన్న ఇళ్లను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

విజయనగరం టౌన్: టౌన్ ప్లానింగ్ అధికారులు ఎట్టకేలకు ఆక్రమణలపై దృష్టి సారించారు. రోడ్ల విస్తరణలో బిజీగా వున్న అధికారులు గత కొంతకాలంగా ఆక్రమణల తొలగింపుపై దృష్టి కేంద్రీకరించలేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం గణేష్ ఆలయం నుంచి గజపతినగరం వెళ్లే రోడ్డును ఆక్రమించి కట్టిన షాపులు, కమ్మల ఇళ్లను తొలగించారు. పోలీసుల సహాయం కూడా తీసుకున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు శోభన్‌బాబు, హరిదాసుల ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం ఉదయం ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఆయా ప్రాంతాల్లోకి వెళ్లి క్షణాల్లో ఆక్రమణలు తొలగించారు. ఈ సందర్భంగా స్థానికులకు, టౌన్ ప్లానింగ్ అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితి చక్కదిద్దారు.


ఇంటిపై కమ్మలు తొలగిస్తున్న దృశ్యం

పక్కా ప్రణాళికతోనే...

విజయనగరం పట్టణంలోని ఏడు ప్రధాన జంక్షన్లను అభివృద్ధి చేసే క్రమంలో ఆయా జంక్షన్లలోవున్న ఆక్రమణలు తొలగించేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే ఏడు ప్రధాన జంక్షన్‌లకు సంబంధించి తొలి జంక్షన్‌గా వున్న గణేష్ ఆలయం నుంచి గజపతినగరం వెళ్లే రహదారిలో ఈ ఆక్రమణలు తొలగిస్తున్నారు. ఈ నెలాఖరులోగా విజయనగరం పట్టణంలోని మిగతా ఆరు ప్రధాన జంక్షన్లలో ఆక్రమణలు తొలగించేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు పక్కా ప్రణాళిక సిద్ధం చేశారు.

ఆక్రమణలు తొలగిస్తాం: టీపీవో అధికారులు

విజయనగరం పట్టణంలో నిబంధనలకు వ్యతిరేకంగా వున్న ఆక్రమణలను తొలగించేందుకు వెనుకాడబోమని టౌన్ ప్లానింగ్ అధికారులు శోభన్‌బాబు, హరిదాసులు చెప్పారు. గణేష్ కోవెల జంక్షన్‌లో వారు విలేఖరులతో మాట్లాడారు. రోడ్ల విస్తరణలో భాగంగా ప్రధాన రోడ్లలో ఆక్రమణలు తొలగిస్తున్నామని చెప్పారు. తాజాగా పట్టణంలోని ఏడు ప్రధాన జంక్షన్ల అభివృద్ధి చేసే నిమిత్తం ఈ ఆక్రమణలపై దృష్టిసారించామని, ప్రజలు సహకరించాలని కోరారు. త్వరలో కాలువలపై ఉన్న ఆక్రమణలు కూడా తొలగిస్తామన్నారు.

పక్కాగా ప్రగతి సర్వే

నెల్లిమర్ల: జాతీయ ప్రగతి సర్వే పటిష్టంగా నిర్వహించాలని డైట్ ప్రిన్సిపాల్ కె. అప్పారావు అన్నారు. సోమవారం మండలంలోని కొండవెలగాడ ఉన్నత పాఠశాలలో ఎస్టీటీ ఉపాధ్యాయుల జాతీయ ప్రగతి సర్వేపై టెలీ కాన్ఫరెన్స్‌ను డైట్ ప్రిన్సిపాల్ అప్పారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసర్వే సక్రమంగా నిర్వహించాలన్నారు. విద్యారంగంలో సాధించిన ప్రగతిని పక్కాగా నమోదు చేయాలని తెలిపారు. అక్షరాస్యత, నిరక్షరాస్యత నమోదు ప్రకారం విద్యార్థులు, తల్లిదండ్రులు సాధించిన విద్యా ప్రగతిని పొందుపర్చాలని అన్నారు. 3,5 తరగతి విద్యార్థులకు జాతీయ ప్రగతి సర్వేపై పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ అంబళ్ల కృష్ణారావు, స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ పి.విక్టోరియారాణి, కార్యదర్శి ఆనందమూర్తి, ఉపాధ్యాయులు త్రినాధ్, పాల్గొన్నారు.

ఆక్రమణల్లో చెరువులు

● మండల సమావేశంలో నిలదీసిన సభ్యులు
● ఆరా తీస్తున్న తహసీల్దార్

పూసపాటిరేగ:మండలంలోని చింతపల్లి, పతివాడ బర్రిపేట గ్రామాల పరిధిలోగల చెరువుల ఆక్రమణలపై స్థానిక తహసీల్దారు ఎర్నాయుడు ఆరాతీశారు. చింతపల్లి గ్రామంలోగల పెద్దగెడ్డలో కొందరు చేపల చెరువుల ఏర్పాటుకు గాను గెడ్డను ఆక్రమించుకొని చెరువులు తవ్వారని స్థానికులు తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై మండల సర్వసభ్య సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు మైలపల్లి తాత అధికారులను నిలదీశారు. దీంతో ఏ మేరకు ఆక్రమణలు జరిగాయన్న విషయమై తహసీల్దారు సంబంధిత అధికారులను విచారణ నిమిత్తం పంపించారు. పతివాడ బర్రిపేటలో కూడా ఈవిధమైన ఆక్రమణలు జరిగినట్లు తహసీల్దారు దృష్టికి వచ్చాయి. వీటిపై తగు విచారణ నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. ఆక్రమణల్లో ఉన్న చెరువుల్లో చేపల పెంపకానికి సంబంధిత వ్యక్తులు మత్స్యశాఖకు దరఖాస్తులు కూడా చేసుకున్నారు. దీంతో తహసీల్దార్ ఎర్నాయుడు ఈ చెరువులపై ఆరా తీశారు. సంబంధిత సర్వే నెంబర్లు ప్రభుత్వ భూములా కాదా అన్న విషయమై సిబ్బందితో చర్చించారు. సమగ్ర విచారణ చేపట్టి ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రింగురోడ్డు:పట్టణంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు కారణంగా మంగళవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ ప్రసాద్ తెలిపారు. కలెక్టరేట్, కంటోన్మెంట్, బాలాజీ మార్కెట్ పావనీనగర్, కేఎల్‌పురం, రెవెన్యూ కాలనీ, ఆర్టీఏ కార్యాలయం, అయోధ్య నగర్, ద్వారపూడి రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఆంగ్లంపై పట్టు సాధిస్తే ఉన్నత శిఖరాలు

దాసన్నపేట:ఆంగ్లంపై పట్టుసాధిస్తే ఉన్నతశిఖరాలు అధిరోహించవచ్చని నారాయణ స్కూల్ విజయనగరం డివిజన్ డీన్ శేషు అన్నారు. రింగురోడ్డులో గల నారాయణ స్కూల్‌లో ఇంగ్లీషు క్లబ్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. చంద్రమౌళి, సాఫ్ట్‌స్కిల్ శిక్షకురాలు నవ్య, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. గిరిజాప్రసన్న, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీన్ శేషు

లీకేజీలకు చెక్!

● ఎట్టకేలకు స్పందించిన మున్సిపల్ యంత్రాంగం
● శివారు కాలనీలకు నీరందించేలా చర్యలు

విజయనగరం టౌన్:పైపులైన్లు లీకేజీ, వృథా నీటిని అరికట్టడంపై మున్సిపాలిటీ దృష్టి కేంద్రీకరించింది. వార్డుల్లో ఎక్కడెక్కడ ఈ సమస్య ఉన్నది గుర్తించే పనిలో పడింది. మున్సిపల్ ఫిట్టర్లు, వర్కర్లు వాటిని మరమ్మతులు చేస్తున్నారు. విజయనగరం పట్టణానికి నెల్లిమర్ల, రామతీర్థాలు, ముషిడిపల్లి వాటర్‌వర్క్స్ నుంచి పైపులైన్ల నుంచి నీరు సరఫరా అవుతోంది. ఎప్పటికప్పుడు పైపులైన్లు లీకేజీల వల్ల నీరు వృథా కావడంతో పాటు శివారు కాలనీలకు అందని పరిస్థితి. నెల్లిమర్ల, రామతీర్థాల నుంచి నెల్లిమర్ల వాటర్ ట్యాంకునకు వచ్చే సందర్భంలో ఊటగెడ్డతో పాటు, ఫూల్‌బాగ్ ప్రాంతంలో ఎక్కువగా పైపులైన్లకు లీకేజీ అవుతోంది. ఇటీవల ఫూల్‌బాగ్ రోడ్డులో పైపులైన్లు లీకేజీ కావడంతో సోమవారం ఫిట్టర్లు కొళాయిలకు సంబంధించి 12మంది సిబ్బంది మరమ్మతుల పనుల్లో పాల్గొన్నారు. అదే రోడ్డులో పైపులైన్లకు ఎక్కడెక్కడ లీకులున్నాయో గ్రహించి సరిచేశారు.

వృథా నీటిపై కూడా...

విజయనగరం పట్టణంలో 456 పబ్లిక్, 18,457 వ్యక్తిగత కొళాయిలు ఉన్నాయి. సగానికిపై కొళాయిలకు ట్యాపులు లేకపోవడంతో నీరు వృథా అవుతోంది. ట్యాపులు బిగించినట్టయితే సగం సమస్య తీరినట్టే. స్థానికంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ద్వారా, ట్యాపులు బిగించడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని మున్సిపాలిటీ భావిస్తోంది.


ఫూల్‌బాగ్ రోడ్డులో పైపులైన్లు సరి చేస్తున్న సిబ్బంది